ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 29, పేజీలు : 12 వెల : 6.50

**అమెరికా అధ్యక్ష బరిలోకి మళ్లీ జోబైడెన్** 9లో

**అక్కడ స్కూలు ఫీజు యేడాదికి రూ.1.34 కోట్లు**

# రైతులకు గట్టి 'భరోసా'



మంగళవారం తెనాలిలో 'వైఎస్సార్ రైతుభరోసా-పిఎం కిసాన్' నగదు చెక్కును అందిస్తున్న సిఎం జగన్

**రూ.1.45 లక్షల కోట్లతో రైతు సంక్షేమం**

**నాలుగో యేడాది మూడో విడతగా రైతు ఖాతాల్లో రూ.1,090 కోట్లు జమ**

**మాండూస్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.77 కోట్ల జమ**

**తెనాలి బహిరంగసభలో సిఎం జగన్**

**తెనాలి (గుంటూరు), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరుసగా నాలుగో ఏడాది మూడవ విడత వైఎస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ కింద మంగళవారం అందించిన రూ.1,090 కోట్లతో కలిపి ఈ ఒక్క పథకం ద్వారా నాలుగేళ్లు కూడ గడవకముందే రైతుకుటుంబాలకు ప్రభుత్వం అందించిన సాయం రూ.27,06 కోట్లు అని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతన్నలకు ఇచ్చిన మాటనిలబెట్టుకోవటం అంటే ఇదే అన్నారు. రైతన్నలపై మమకారం అంటే ఇదే అన్నారు. అంతేకాదు వ్యవసాయంపై ప్రేమ అంటే ఇట్లా ఉంటుందని సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నానని సిఎం పేర్కొన్నారు. మంగళవారం తెనాలిమార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటైన బహిరంగ సభ వేదికగా వరుసగా నాలుగో ఏడాది, మూడో విడత వైఎస్సార్ రైతు భరోసా సాయంను సిఎం జగన్ విడుదల చేశారు. ఈసందర్భంగా 51.12 లక్షలమంది రైతులకు రూ.2 వేల చొప్పున రూ.1090.76 కోట్లను లాప్‌టాప్‌లో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమచేశారు.. అంతేకాకుండా మాండూస్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని కూడ సిఎం విడుదల చేశారు. తెనాలి మార్కెట్ యార్డులో జరిగిన బహిరంగ సభలో రైతులను, రైతు కుటుంబాలను ఉద్దేశించి సిఎం సుదీర్ఘ ప్రసంగం చేశారు. రైతులు, ప్రజలు, అభిమానుల హర్షధ్వానాల మధ్య సిఎం ప్రసంగిస్తూ దేవుడి దయతో రైతులకు సంబంధించి రెండు మంచి కార్యక్రమాలను తెనాలి నుంచి అమలు చేస్తున్నామని, అరకోటికి పైగా రైతుకుటుంబాలకు ఈ కార్యక్రమంవల్ల ఇవాళ మంచి జరుగుతోందన్నారు. మొదటిది వరుసగా నాలుగో ఏడాదికి సంబంధించి వైఎస్సార్ రైతు భరోసా-సిఎం కిసాన్ మూడోవిడతకు సంబందించి నిధులను బటన్ నొక్కివిడుదల చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడుసంవత్సరాల 9 నెలల కాలంలో నాలుగో ఏడాదికి సంబందించి చివరి విడతగా రైతుభరోసానిధులను విడుదల చేయటం జరిగిందన్నారు. అంతేకాకుండా పంటనష్టపోయిన రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీ పరిహారం అందించినట్టు తెలిపారు. రైతుభరోసా కార్యక్రమంద్వారా ఏటా రూ. 12,500చొప్పున నాలుగు సంవత్సరాల్లో ≫2



## 175 సీట్లలో పోటీచేసి గెలిచే సత్తా ఉందా?

**చంద్రబాబు, పవన్‌కు సిఎం జగన్ సవాల్**

**తెనాలి (గుంటూరు), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాలకు 175 నియోజకవర్గాల్లో పోటీల్లో చేసి గెలిచే ధైర్యం మీకుందా?అంటూ మంగళవారం తెనాలి బహిరంగసభ నుంచి టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంలో పేదల ≫2



**మంత్రి పదవులకు సిసోడియా, సత్యేంద్రజైన్**

# రాజీనామా

**వెంటనే ఆమోదించిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌సిసోడియాకు సుప్రీంలో చుక్కెదురు**

**సిబిఐ అరెస్టుపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం**

**ఢిల్లీ హైకోర్టుకు అప్పీలు చేయొచ్చని సూచన**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మంగళవారంనాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాంలో ఎనిమిది నెలల క్రితం అరెస్టయిన సత్యేంద్ర జైన్‌తో పాటు ఆదివారం నాడు అరెస్టయిన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు తమ పదవులకు రాజీనామా చేశారు. వీటిని ఢిల్లీ సిఎం కే జ్రీవాల్ వెంటనే ఆమోదించారు. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీష్ సిసోడియాకు సుప్రీం కోర్టు లో చుక్కెదురయ్యింది.తన అరెస్టు విషయంలో జోక్యం చేసుకోవాలని, అరెస్టును ≫11

**ఐదుగురికి బెయిలు** 2లో



## ఏదీ పోలవరం జరిమానా?

**రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై సుప్రీం కోర్టు అసంతృప్తి**

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పర్యావరణ ఉల్లంఘనలపై విధించిన జరిమానా చెల్లించకపోవడంపై సీరియస్ అయింది. మీ ఇష్టం వచ్చినప్పుడు చెల్లించడానికి జరిమానా ఏమీ దానం కాదని వ్యాఖ్యానించింది.ఆదేశాలు అమలు చేయకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. పర్యావరణ ఉల్లంఘనలను ధృవీకరిస్తూ రూ.24 కోట్లు జరిమానా విధించాలని గతంలో నిపుణుల కమిటీ సూచించింది.ప్రాజెక్టు వ్యయం ఆధారంగా గతంలో రూ.242కోట్లు ఎన్జీటీ పెనాల్టీ విధించింది.ఎన్టీజీ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది.నిపుణుల కమిటీ ధృవీకరించిన జరిమానా రూ.24కోట్లను చెల్లించాల్సిందేనని 17 అక్టోబరు2022న ఏపీ ప్రభుత్వానికి ధర్మాశనం ఆదేశాలను జారీ చేసింది.ఇక రూ.242 కోట్లు జరిమానా?లేదా?అన్నదానిపై విచారణ కొనసాగిస్తామని కోర్టు తెలిపింది. జరిమానా చెల్లింపుపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని న్యాయస్ధానం ఆదేశించింది. జరిమానా చెల్లించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.



## మాజీ మంత్రి నారాయణకు సిఐడి నోటీసులు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని భూముల కేసులో తెలుగుదేశం నాయకుడు,మాజీ మంత్రి పొంగూరు నారాయణకు ఆంధ్రప్రదేశ్ సీఐడీ నోటీసులు జారీ చేసింది.41ఏ సీఆర్పీసీ కింద సీఐడీ ఈ నోటీసులను ఇచ్చింది. మార్చి6న సీఐడీ విచారణకు రావాలి సీఐడీ తన నోటీసుల్లో స్పష్టం చేసింది. నారాయణతో పాటు ఉద్యోగి ప్రమీల, రామకృష్ణ హౌసింగ్ ఎండీ అంజనీకుమార్, నారాయణ కుమార్తెలు సింధూర, శరణి,అల్లుళ్ళు పునీత్, వరుణ్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది.నారాయణ కుమార్తెలు మార్చి7న విచారణకు రావాలని సీఐడీ నోటీసుల్లో తెలిపింది.అమరావతిలో రాజధాని ఏర్పాటవుతుందన్న నేపథ్యంలో తెలుగుదేశం నేతలు రూ. 1000కోట్లుపెగా నల్లధనాన్ని మళ్ళించి 169.7ఎకరాలఅసైన్డ్ భూములును ≫2

**రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా**

# విశాఖలో గ్లోబల్ సమ్మిట్

**పంగిడిలో వెయ్యి కోట్లతో గ్లాస్ తయారీ పరిశ్రమ**

**విస్తృత ప్రచారం ఇవ్వాలని అధికారులకు సిఎం జగన్ సూచన**

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని విస్తృత స్దాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు చర్యలకు విస్తృత ప్రచారం ఇవ్వాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ దిశలో మనం చేసే ప్రచారం పెట్టుబడులను ఆకర్షించడానికి సహకరించేవిగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్రంలో పరిశ్రమల స్దాపన తద్వారా ఉపాధి కల్పన మన లక్ష్యం, ఇందుకోసం రూ.2లక్షలకోట్లు పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి మనం చేస్తున్న కృషి, అందిస్తున్న సహకారానికి ఉత్తేజితులై అనేక మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పంగిడిలో రూ.1000 కోట్లు పెట్టుబడితో సోలార్ గ్యాస్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి త్రివేణి గా ్లస్ లిమిటెడ్ వరుణ్‌దాస్‌గుప్తా ముందుకు వచ్చారు.ఆయన సీఎం జగన్‌ను కలుసుకుని ఇందుకు అవసరమైన ప్రాథమిక,మౌలిక సదుపాయాల గురించి అభ్యర్ధించారు.గ్లాస్ ప్లాంటు ఏర్పాటు ద్వారా 2వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని ఆయన సీఎం జగన్‌కు వివరించారు.ఇందుకు అవసరమైన సహకారాన్ని అందించడానికి సీఎం జగన్ అంగీకరించారు. పారిశ్రామీకరణ దిశలో మనం ప్రతిఅడుగు అత్యంత క్రియాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో ఏ రకమైన పరిశ్రమలు అత్యధికంగా రావడానికి అవకాశం ఉందో అన్వేషిస్తున్నాం,ఆ దిశలో ముందుకు వస్తున్న వారికి సహకారం అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఖనిజ సంపద పుష్కలరీతిలో ఉందన్నారు.48 రకాల ఖనిజాలు ఇక్కడ వున్నాయన్నారు.దేశంలో ప్రధాన నరేంద్రమోడీ 11 ఇండస్ట్రీయల్ కారిడార్‌ల ఏర్పాటుకు అనుమతిని ఇచ్చారన్నారు.వాటిలో మూడు రాష్ట్రానికి రావడం సాధారణ విషయం కాదన్నారు. పరిశ్రమలకు మనం అందిస్తున్న ప్రోత్సహానికి అనుగుణంగా ప్రధాని ఈ అవకాశం కల్పించారన్నారు. పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ సిస్టమ్ ద్వారా 21 రోజుల్లోనే ఇండస్ట్రీయల్ ఫర్మిట్స్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు విమానాశ్రయాలున్నాయన్నారు.మూడు అంతరా ్జతీయ స్దాయిలో ఉన్నాయన్నారు.త్వరలోనే కొన్ని అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఆరు పోర్టులు ఉన్నా యన్నారు.అదనంగా మరి కొన్ని పోర్టులు అందు బాటులోకి వస్తాయన్నారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు.ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సిఎంకు అధికారులు వివరించారు. ఫిషింగ్ హార్బర్లు రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్ధిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. విజయవాడ- బెంగుళూరు, విశాఖ షీలానగర్- సబ్బవరం,అనకాపల్లి నుంచి ఆనందపురం రోడ్డులో ప్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని ≫11

## ఉద్యోగులపై నమ్మకం లేదా! వలంటీర్లెందుకు?

**సర్కార్‌ను ప్రశ్నించిన హైకోర్టు**

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులపై నమ్మకం లేక వాలంటీర్లను పెట్టారా?అని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో తమను లబ్ధిదారుల జాబితా నుంచి తొలిగించారని గారపాడ గ్రామానికి చెందిన 26 మంది గారపాడు గ్రామానికి చెందిన వారు ఏపీ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు.ఈ అంశంపై విచారణకు హాజరైన సెర్ప్ సీఈవో ఇంతియాజ్‌ను హైకోర్టు ప్రశ్నించింది. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను వాలంటీర్లుకు ఎలా అప్పగిస్తారు?గతంలో లబ్ధిదారులను గుర్తించింది.ప్రభుత్వ ఉద్యోగులే కదా? వాలంటీర్లుకు జవాబుదారీతనం ఏముంటుందని ధర్మాసనం ప్రశ్నించింది.సంక్షేమ పథకాల అమలుకు తాము వ్యతిరేకం కాదన్న హైకోర్టు.వాటి అమలుకు ఎంచుకున్న విధానమే చట్టవిరుద్ధమైందని పేర్కొంది.వాలంటీర్లు పేరుతో విద్యావంతులను దోపిడి చేస్తున్నారని,చట్టం అనుమతిస్తే వాలంటీర్లు సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని సూచించింది.శాశ్వత ఉద్యోగులుగా నియమించి సర్వీసు రూల్స్ పాటించాలని పేర్కొంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు

**పూర్తిస్థాయిలో సహజ వనరుల వినియోగం**

**రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వివరిస్తాం: మంత్రి అమర్నాథ్**



**విశాఖపట్నం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** వచ్చేనెల మూడు నాలుగు తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు రాష్ట్ర ప్రగతికి మరింత ముందుకు తీసుకువెళ్లబోతుందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఆ సదస్సుకు సంబంధించి మంగళవారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పారిశ్రామిక అవకాశాలు సహజ వనరులు మౌలిక సదుపాయాలు రాష్ట్రంలోని పరిశ్రమల ప్రగతిని సదుస్సులో పారిశ్రామిక వేత్తలకు విస్తారంగా చాటి చెప్పనున్నామని తెలిపారు. దేశంలోనే ఎనిమిదివ అతిపెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో 974 కిలోమీటర్లు సుదీర్ఘ సముద్ర తీరం ఉందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నామని ఆయన తెలియజేశారు. మారిటైం బోర్డు ద్వారా 15వేల కోట్ల రూపాయలతో పోర్టులు ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ఇప్పుడున్న పోర్టులకు అదనంగా నాలుగు కొత్త పోర్టులు ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేయనున్నామని అని తెలిసే తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టుకు తొలి వెసెల్ రాబోతుందని అమర్నాథ్ చెప్పారు. శంకుస్థాపన చేస్తామని భావనపాడు పోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ప్రతి పోర్టుకు ఆనుకుని ఐదు నుంచి పదివేల ఎకరాల భూమిని పరిశ్రమల కోసం కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఫుడ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి డిమాండ్ ఉందని వెల్లడించారు హ్యాండ్లూమ్స్ అండ టెక్స్టైల్స్ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయని అని చెప్పారు. ఇదిలా ఉండగా రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడును రాబట్టేందుకు అవకాశాలు ఉన్నాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. దీనికోసం రాష్ట్రంలో 29 ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. అదేవిధంగా 646 చదరపు కిలోమీటర్ల పరిధిలో పిసిపిఐఆర్ అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించామని అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న హెచ్పీసీఎల్ ఐటీసీ ఎన్‌టిపిసి తదితర కర్మాగారాలను ప్రపంచ స్థాయిలో ఫోకస్ చేయనున్నామని ఆయన చెప్పారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం నుంచి 1,44,000 కోట్ల రూపాయల ఎగుమతులు చేశామని చెప్పారు. మూడు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అలాగే రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 2వేల ఎకరాలలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నమని ఇందులో సుమారు 40వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు.70శాతం వర్కింగ్ ఏజ్ గ్రూప్ కలిగిన ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డిపిలో ప్రధమ స్థానంలో నిలిచిందని అని చెప్పారు హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ రంగంలో ≫11

## జగనన్న విద్యా దీవెన వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగనన్న విద్యాదీవెన నిధుల జమ కార్యక్రమం వాయిదా పడింది.రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల నిర్ణయించిన తేది ప్రకారం ఈ నెల 28న అంటే ఈ రోజు ఈ కార్యక్రమం కింద 10.50లక్షల మంది విద్యార్ధులకు సుమారు రూ.700కోట్లు వారి,వారి తల్లుల ఖాతాలకు జమ కావాల్సి వుంది. అయితే ప్రభుత్వం ఈ చెల్లింపుల కార్యక్రమాన్ని వాయిదా వేసింది.ఆ మేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ/ వార్డు సచివాలయాలకు సమాచారాన్ని పంపించింది.ఈ కార ్యక్రమం అమలు తేదిన త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది.ఈ కార్యక్రమం కింద ఆయా కోర్సులను అభ్యసించే విద్యార్ధులకు ప్రభుత్వం ఫీజు రీఎంబర్సుమెంట్‌ను చేస్తుంది. ఈ రోజునే ప్రభుత్వం రైతన్నలకు వైఎస్సార్ రైతు భరోసా,ఇన్‌పుట్ సబ్సీడీకార్యక్రమాలను చేపట్టింది. రైతన్నలకు రైతు భరోసా కింద రూ.1,090,76 కోట్లు,ఇన్‌పుట్ సబ్సీడీ కింద రూ.76.99 కోట్లు జమచేసింది.ఈ కార్యక్రమం దృష్ట్యా జగనన్న విద్యా దీవెన వాయిదా పడింది.మార్చి మొదటి వారంతంలోగాని,రెండో వారంలోగాని విద్యా దీవెన నిధులు విడుదలవుతాయని అధికారులు తెలిపారు.

## మార్కెట్‌లోకి కొత్త లేబుళ్లతో కాలం చెల్లిన చాక్లెట్లు

**హైదరాబాద్‌లో నయవంచన**



**హైదరాబాద్ (బోడుప్పల్), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కాలం చెల్లిన వస్తువులను రీ స్టైక్లింగ్ చేస్తూ ప్రజల ప్రాణా లతో చెలగాటమాడుతున్న ముఠా ఎస్‌ఒటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడిపల్లి పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోడుప్పల్‌లో బొమ్మకు శాంతమ్మ గార్డెన్ ఎదురుగా ఉన్న రెడ్డి కాలనీలోని బిల్డింగ్‌లోని రెండవ అంతస్తులో రెండు రూములలో రీ స్టైక్లింగ్ చేస్తున్న విషయాన్నితెలుసుకున్న పోలీసులు దాడి చేశారు. కాలం చెల్లిన చాక్లెట్లు, బిస్కెట్లు, లాలీపాప్స్, చిప్స్, సబ్బులు, డిటర్జెంట్లు, మహిళలు వాడుకునే శానిటరీ ప్యాడ్స్‌కు కొత్త లేబుళ్లు వేసి మార్కెట్లలోకి విడుదల చేస్తున్నారని పోలీసులు తెలిపారు. 2020, 2021లలో కాలం చెల్లిన వస్తువులకు 2023, 2024 వరకు తేదీలు మారుస్తూ కొత్త లేబుళ్లు ప్రింట్ చేసి అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. నకిలీవస్తువులు రీ స్టైక్లింగ్ చేస్తున్న ప్రాంతం నుండి సుమారు 6.50లక్షల ≫2



## నేటి నుంచి విజయ పాల ధర పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారుల్లో మంచి బ్రాండెడ్ ఇమేజ్ కలిగిన విజయపాల ధరలను పెంచేసారు.మార్చి1 నుంచి అంటే బుధవారం నుంచి విని యోగదారులకు విక్రయించే విజయపాల ధరలు లీటరుకు రూ.రెండు పెంచుతున్నారు. ఈ ధరలు వెంటనే అమలులోకి వస్తాయి.రైతులపాల సేకరణ ధరలు,నిర్వహణ, రవాణా ఖర్చులు పెరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు కృష్ణా పాల ఉత్పత్తిదారుల పరస్పరసహకార సంఘం(మిల్క్ ≫2



మంగళవారం కేంద్రమంత్రి గడ్కరీని సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి

# విశాఖ పోర్టు, భోగాపురం 6 లైన్ల కోస్టల్ హైవే వేగవంతం చేయాలి

## కేంద్రమంత్రి గడ్కరీని కోరిన ఏపీ ప్రతినిధుల బృందం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** విశాఖపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ నుంచి రుషికొండ, భీమిలి మీదుగా భోగాపురం వద్ద జాతీయ రహదారి-16ని కలుపుతూ ప్రతిపాదిత 6 లైన్ల కోస్టల్ హైవే నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఈమేరకు ఏపీ ప్రతినిధుల బృందం మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని కలిపి ఈ విషయంపై చర్చించినట్టు తెలిపారు అనంతరం ట్విట్టర్ వేదికగా ఈ అంశంతో పాటు మరికొన్ని విషయాలను వెల్లడించారు.

**నిరుపేద విద్యా ర్థులకు ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం రిజర్వేషన్:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి అడ్మిషన్లలో 25 శాతం రిజర్వేషన్ కల్పించడం అత్యంత ప్రశంసనీయమని విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి తన బ్యాక్ గ్రౌండుతో సంబంధం లేకుండా ఉచితంగా, నిర్బంధంగా విద్య నేర్చుకునే హక్కు ఉందని అన్నారు.

**విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు అందరూ ఆహ్వానితులే :** విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ప్రతి ఒక్కరూ హాజరై రాష్ట్ర ప్రగతి, అందాలను ఆస్వాదించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను ఆహ్వానించిన విషయాన్ని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందరినీ విశాఖ సదస్సులో కలుస్తానని సీఎం పేర్కొన్నట్లు తెలిపారు.

**యేడాది బిడ్డకు గుండె మార్పిడితో పునర్జన్మ:** ఏడాది వయసు గల బిడ్డకు గుండె మార్పిడి విజయవంతంగా నిర్వహించి తిరుపతి శ్రీ పద్మావతి చిన్న పిల్లాల హృదయాలయ వైద్యులు ఊపిరి పోశారని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. కేవలం నెల రోరజుల వ్యవదిలో రెండు గుండె మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన వైద్యులకు అభినందిస్తున్నానని ఆయన తెలిపారు.

# ఐదుగురికి బెయిలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ గత ఏడాది నవంబర్ నెలలో దాఖలు చేసిన ఛార్జి షీట్‌లో నిందితులుగా వున్న ఐదుగురికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం బెయిలు మంజూరు చేసింది. ఈ ఛార్జిషీట్‌కు సంబంధించి సిబిఐ ఇప్పటికే అరెస్టు చేసిన అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిలు మంజూరు చేసిన ఈడీ కేసులో వారిద్దరు వాంటెడ్‌గా వుండడంతో ఇంకా తీహార్ జై ల్లో వున్నారు. కాగా ఇదే కేసులో అరెస్టు కాకుండా వున్న హైదరాబాద్ వాస్తవ్యులు ముత్తాగౌతం, అరుణ్ రామచంద్ర పిళ్లై, ఢిల్లీకి చెందిన కుల్‌దీప్ సింగ్, నరేంద్ర సింగ్ లకు తాజాగా బెయిలు లభించింది. ఇదే కేసులో సమీర్ మహేంద్రుకు కూడా బెయిలు లభించింది. కాగా ఈ కేసులో సిబిఐ, ఈడీలు ఇప్పటి వరకు 13 మందిని అరెస్టు చేయడం తెలిసిందే.

# రైతులకు గట్టి 'భరోసా'

≫ రూ.50వేలు ఇస్తామని ఎన్నికల వేళ మాట ఇవ్వటం జరిగిందని, మేనిఫెస్టోలో పెట్టామని,అయితే మేం చెప్పినదానికంటే మిన్నగా ఏటా రూ.13,500 నాలుగు కాస్తా అయిదు సంవత్సరాలకు పెంచి ప్రతి రైతుకు రూ.50వేలకాదు.. అక్షరాల రూ.67,500 ప్రతి రైతు చేతిలో పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నాలుగో ఏడాదికి సంబంధించి రైతు భరోసా కార్యక్రమంలో ఇప్పటికే రెండు విడతలకు సంబంధించి రూ.12,500 ప్రతి రైతుకుటుంబానికి ఇప్పటికే ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. తొలుత మే మాసంలో రూ.7,600 , రెండో విడత అక్టోబర్ మాసంలో మరో రూ.4వేలు ఇవ్వటం జరిగిందని గుర్తుచేశారు. మూడో విడతగా రూ.2వేల చొప్పున అక్షరాలా 51.12 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,090 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం జరిగిందని సగర్వంగా, మీ బిడ్డగా తెలియజేస్తున్నానని రైతుల, ప్రజలనుద్దేశించి అన్నారు. ఇవాళ ఇచ్చిన సాయంతో కలుపుకుంటే ఇప్పటి వరకు కేవలం వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ ద్వారానే రాష్ట్రంలో రైతు కుటుంబాలకు నాలుగేళ్ల కాలంలోనే ఒక్కోకుటుంబానికి అందిసాయం అక్షరాలా రూ.54వేలు అందినట్టు అవుతుందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా సాయం అందుకున్న ప్రతిరైతుకుటుంబానికికూడ వచ్చేఏడాది కూడా ఇవ్వనున్న రైతుభరోసా రూ.13,500 కలుపుకుంటే మొత్తంగా ఈ ఐదేళ్ల కాలంలో రైతు కుటుంబాలకు రూ.67,500 ఇచ్చినట్టు అవుతుందన్నారు. అదేవిధంగా నేడు అందిస్తున్న రూ.1,090 కోట్లను కూడ కలుపుకుంటే . రైతుభరోసా అనే ఒకే ఒక్క పథకంతో నాలుగేళ్ల కూడ గడవకుముందే మన రైతు కుటుంబాలకు తాను అందిస్తున్న సాయం రూ.27,062 కోట్లు అని సగర్వంగా సవినయంగా తెలియజేస్తున్నానని సిఎం ప్రకటించారు. ఇదీ రైతులకిచ్చిన మాట నిలబెట్టుకోవటం అంటే ఇదీ అని తెలియజేస్తున్నానని అన్నారు.

**పంటనష్ట పరిహారం సంబంధించి నిధులు:** ఆయా సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోగా పంటనష్ట పరిహారం అందిస్తున్నామని సిఎం జగన్ పేర్కొన్నారు. మరోసారి ఆ మాట నిలబెట్టుకుంటూ , 2022 డిసెంబర్‌లో మాండూస్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన 91,237 మంది రైతులకు ఇవాళ్ల రూ.77 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రబీ 2022 ముగియక ముందే ఇవాళ వారి ఖాతాల్లో జమ చేయనున్నామని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. నేడు జమచేసిన రూ.77 కోట్లు కలుపుకుంటే 22.22 లక్షలమంది రైతులకు కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ రూపేణా రూ.1,911 కోట్లు ఇచ్చినట్టు అయ్యిందని అన్నారు.

**పంట దిగుబడిలో మెరుగుదల:** రాష్ట్రంలో ఇపుడు పంట దిగుబడి ఏటా 12 లక్షల టన్నుల మేకు ఆహార ధాన్యాల దిగుబడి పెరిఇన పరిస్థితులుకన్పిస్తున్నాయన్నారు. గత పాలనలో ఆహారా ధాన్యాల దిగుబడి సగటున 154 లక్షల టన్నులుగా ఉండగా, నేడు ఆహార ధాన్యాల దిగుబడి 166 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. అంతేకాకుండా నాలుగేళ్ల కాలంలో ధాన్యం సేకరణ రికార్డుస్థాయిలో పెరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో అయిదేళ్లు కలిపి వారు సేకరించిన ధాన్యం 2.65 కోట్ల టన్నులు అయితే, ప్రస్తుతం వైకాపా పాలన మూడు సంవత్సరాల 8 నెలల కాలంలోనే ధాన్యం సేకరణ 2.94 కోట్ల టన్నులను ఇప్పటికే సేకరించటం జరిగిందన్నారు. ఐదేళ్ల లో2.65 కోట్ల టన్నులు కేవలం మూడు సంవత్సరాల 8 నెలల కాలంలోనే ఇప్పటికే ఆ సంఖ్యదాటి 2.94 కోట్ల టన్నులు సేకరించినట్టు తెలిపారు. ధాన్యం సేకరణపై గత ప్రభుత్వం ఐదేళ్లలోచంద్రబాబు చేసిన వ్యయం కేవలం రూ.40,237 కోట్లు అయితే వైకాపా పాలనలోని మూడేళ్ల 8 నెలలకాలంలోనే ఖర్చుచేసింది రూ.55,444 కోట్లు అని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. ఉద్యాన పంటల పరిస్థితి గమనిస్తే ప్రస్తుతం కేవలం మూడు సంవత్సరాల 8 నెలలల



మంగళవారం తెనాలిలో జరిగిన సభకు హాజరైన రైతులు, ప్రజానీకం

కాలంలోనే మొత్తంగా1,43,901 హెక్టార్లు అదనంగా ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగిందన్నారు. దిగుబడి విషయంలో గత ప్రభుత్వ హయాంలో సగటున 28 లక్షల టన్నులు మాత్రమే ఉంటే. వైకాపా పాలన వచ్చిన తర్వాత ఏటా 332 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. ఏకంగా 104 లక్షల టన్నులు ఎక్కువగా నమోదవుతోందన్నారు.

**అన్యాయస్తుడు ముఖ్యమంత్రి పాలనలో ఏటా కరువే..**

ఒకసారి మనం గతం గుర్తుచేసుకోవాలని, 2014 నుంచి 2019 వరకు గత ప్రభుత్వ హయాంలో ఒక అన్యాయస్తుడు సిఎంగా ఉండేవాడని, ఆ కాలంలో ఏటా కరువే అన్నారు. కనీసం ఏటా 300 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించే పరిస్థితి ఉందన్నారు.. కరువుకు కేరాఫ్ అడ్రస్ 1995 నుంచి 2004 వరకు అప్పట్లో అదే అన్యాయస్తుడే సిఎం అని, మళ్లీ 2014 -19 వరకు అప్పట్లో ఇదే అన్యాయస్తుడే సిఎం అన్నారు. ఈ అన్యాయస్తుడు సిఎం అయినా ఎపుడు ఈ పెద్దమనిషి అధికారంలో ఉన్నా, ఆయన వచ్చినపుడల్లా కరువు కూడ కచ్చితంగా వచ్చే పరిస్థితి రాష్ట్రంలో ఎపుడూ కన్పించేదనానరు. గతాన్ని చూస్తే కన్పించే నగ్నసత్యం అని అన్నారు. అలాంటి పరిస్థితి ఈ నాలుగేళ్లుగా ఎక్కడా లేదన్నారు. వైకాపా పాలనలో ఒక్క మండలం కూడ కరువు మండలంగా ప్రకటించాల్సి అవసరం లేకుండా దేవుడి దయతో పరిపాలన సాగుతోందన్నారు. ఇంత నిబద్ధతతో చేశాం కాబట్టి ఏమీ చేయని చంద్రబాబుకు, వ్యవసాయం దండగ అన్న ఆయనకు, రైతుకు ఇచ్చిన మాట తప్పిన చంద్రబాబుకు, ఆయన భజన బృందానికి, దుష్టచతుష్టయానికి, వైకాపా ప్రభుత్వ పాలనపై కడుపు మండిపోతోందన్నారు. కడుపు మంటకు మందులేదని, అసూయకు అసలే మందులేదని అన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, రైతుల ప్రభుత్వమని చెబుతూ, చంద్రబాబుది పెత్తందార్లపార్టీ అని వ్యాఖ్యానించారు.

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వినతి మేరకు తెనాలికి సిఎం వరాలు**

తొలుత స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ, తెనాలి నియోజకవర్గానికి సంబంధించి ఎస్సీ కాలనీల్లో శ్మశానవాటిక స్థలం కావాలని దాని కోసం రూ.9 కోట్లు ఖర్చవుతుందని తెలపగా, వెంటనే ఆ నిధులు మంజూరు చేస్తున్నానని సిఎం జగన్ ప్రకటించారు. షాదీ ఖానా కోసం ముస్లిం సోదరులంతా అడుగుతున్నారని తెనాలిలో షాదీఖానా కోసం రూ.4కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. అదేవిధంగా కొల్లిపరలో అగ్రికల్చర్ మినీ మార్కెట్ యార్డు కోసం భూములు కొనుగోలుకు మరో రూ.5కోట్లు, దుగ్గిరాల-కొల్లిపర రోడ్డును విస్తరణకు రూ.10కోట్లు, తెనాలిలో మునిసిపాలిటీ నూతన భవన నిర్మాణం కోసం రూ.5కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటిస్తూ, తెనాలి ప్రజలకు మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సిఎం జగన్ పేర్కొన్నారు.

# 175 సీట్లలో పోటీచేసి గెలిచే సత్తా ఉందా?

≫ ప్రభుత్వానికి, పెత్తందార్లపార్టీకి మధ్యయుద్ధం జరుగుతోందన్నారు. ప్రజలంతా ఆలోచన చేయాలని అన్నారు. మంగళవారం తెనాలిమార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటైన బహిరంగ సభలో సిఎం ఉద్వేగంగా ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వ పాలనలో మీకుటుంబంలో మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు తోడుగా ఉండండి అని ప్రజలనుద్దేశించి కోఆరు.. ఇచ్చిన మేనిఫెస్టోలో 98.5 శాతం హామీలను నెరవేర్చగలిగామని గర్వంగా చెప్పగలుతున్నానని అన్నారు. మీ బిడ్డ మిమ్మల్ని ఓటు అడగటానికి ముందుకొస్తున్నాడని అన్నారు. రైతులకు ఒకే ఒక మాట చెబుతున్నానని, రాష్ట్రంలో ఇవాళ యుద్ధం జరుగుతోందన్నారు. రైతులను వంచించిన చంద్రబాబు ఒకవైపు ఉంటే.. రైతన్నకు అండగా ఉంటున్న వైకాపా ప్రభుత్వం మరోవైపు ఉండి యుద్ధం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో యుద్ధం కరువుతో ఫ్రెండ్‌షిప్ ఉన్నచంద్రబాబు, వరుణదేవుడి ఆశీస్సులున్న వైకాపా ప్రభుత్వానికి మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యుద్ధం గజదొంగల ముఠా చేసేది దోచుకో, పంచుకో. తినుకో.. డిపిటి ఈ స్కీమ్‌ను సృష్టించిన చంద్రబాబుకు, గ్రామరూపురేఖలను మారుస్తూ గ్రామ సచివాలయాలు, గ్రామవాలంటీర్లు, ఆర్బీకేలు, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషుమీడియం చదువులు, విలేజ్ క్లినిక్‌లు, రాబోతున్న డిజిటల్ లైబ్రరీలు, ఇలాంటి వాటి ద్వారా గ్రామ స్వరూపాన్ని మారుస్తూ ఎక్కడా లంచాలు లేకుండా, ఎక్కడా వివక్ష లేకుండా ఏ ఒక్క అర్హుడు కూడ మిస్ కాకూడదనే ఉద్దేశ్యంతో సోషల్‌ఆడిట్ కోసం అర్హుల జాబితాను ప్రదర్శించి, వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా పేదలకు అక్షరాలా రూ.1.93లక్షల కోట్లు డిబిటీగా కేవలం ఒక్క బటన్ నొక్కటం, నేరుగా నా అక్కచెల్లెమ్మల బ్యాంక అకౌంట్లలోకి డబ్బులు జమచేశామని, లక్షా 93 వేల కోట్లు డిబీటీగా ప్రతి అక్కచెల్లెమ్మల కుటుంబానికి అందించిన వైకాపా ప్రభుత్వానికి మధ్య ఇవాళ యుద్ధం జరుగుతోందన్నారు. అప్పట్లో చంద్రబాబు హయాంలో బటన్ నొక్కే స్కీమ్‌లు ఎందుకులేవో ఆలోచన చేయండని అన్నారు. అప్పట్లో ఆడబ్బులన్నీ ఎవడి జేబుల్లోకి వెళ్లాయో గట్టిగా ఆలోచన చేయండి అని అన్నారు. మీ బిడ్డ ఏరోజూ ఎవరిపైన ఆధారపడలేదని, మీ బిడ్డ అధారపడింది.. ఒక్కటే ఒకటి అని మంచి చేశాం.. ఆ మంచి జరిగిందని మీకు అన్పిస్తే మీ బిడ్డకు తోడుగా ఉండండి అనిమాత్రమే కోరుకుంటాడని అన్నారు. మీ బిడ్డ ఆధారపడేది దేవుడి దయమీద, ప్రజల చల్లని ఆశీస్సుల మీద మాత్రమే ఆధారపడతాడని అన్నారు. అందుకే మీ బిడ్డకు భయం లేదని, 175కు 175 నియోజకవర్గాలు టార్గెట్ అని అడుగులు వేస్తున్నాడని అన్నారు. తాను సవాల్ విసురుతున్నానని, చంద్రబాబుకు, దత్తపుత్రుడుకు సవాల్ విసురుతున్నానని. 175 నియోజకవర్గాలకు 175 నియోజకవర్గాలు పోటీచేసి గెలిచే ధైర్యం మీకుందా? అని సవాల్ విసురుతున్నానని అన్నారు. ఆ ధైర్యం వాళ్లకు లేదని, కారణం ఏమంటే ఏ రోజూ వారి జీవితాల్లో వారు ప్రజలకు చేసిన మంచి పనిచేయలేదు కాబట్టే వారికా ధైర్యం లేదన్నారు. రాబోయే రోజుల్లో కుట్రలు ఇంకా ఎక్కువ కన్పిస్తాయని, రాజకీయాల్లో అన్యాయాలు ఇంకా ఎక్కువుగా కన్పిస్తాయన్నారు. అన్నీ గమనించాలని అన్నారు. మీ ఇంట్లో మంచి జరిగిందా? లేదా? అన్నదే ప్రామాణికంగా తీసుకోవాలన ఇకోరారు. మంచి జరిగి ఉంటే, మీ బిడ్డకు మీరే సైనికులుగా తోడుగా నిలబడండి.. అని అడుతున్నానని సిఎం పేర్కొన్నారు.

# నేటి నుంచి విజయ పాల ధర పెంపు

≫యూనియన్) మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు రకాల ప్యాకెట్లుకు మాత్రమే పెరిగిన ధర వర్తిస్తుందన్నారు. ఇకపై ఇప్పటి వరకు అరలీటరు విజయలోఫ్యాట్(డీటీఎం) ఫ్యాకెట్టు ధర రూ.26 ఉండగా ఇకపై రూ.27కి విక్రయిస్తారు.ఎకానమీ(టీఎం) పాల ధర రూ.28కి బదులు రూ.29కి, ప్రీమియం(స్టాండర్డ్) రూ.30కి బదులు రూ.31కి, స్పెషల్(ఫుల్‌క్రీమ్) రూ.35కి బదులు రూ.36కి, గోల్డ్ ప్యాకెట్ రూ.36కి బదులుగా రూ.37కు.టీ-మేట్ రూ.33కి బదులు రూ.34కి పెరిగినట్లు తెలిపారు.పెరుగు,చిన్నపాల ప్యాకెట్లు,ఇతర పాలపదార్థాల విక్రయ ధరల్లో ఎటువంటి మార్పులేదని తెలిపారు. నెలవారీ పాలకార్డుదారులకు మార్చి 9 వరకు పాత ధరలే వర్తిస్తాయని వెల్లడించారు.

# ప్రిన్సెస్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయ్‌కి సనాతన ధర్మభారతీ స్ఫూర్తి పురస్కారం

## రేపు తిరుపతిలో ప్రదానం

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** సేవ్ టెంపుల్ భారత్,వేద విజ్ఞాన సమితి సంయుక్తంగా ప్రఖ్యాత రచయిత్రి,సనాతన ధర్మానికి నిరంతర సేవ చేస్తున్న ప్రిన్సెస్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయ్ సనాతన ధర్మభారతీ స్ఫూర్తి పురస్కారం అందిస్తుంది.ప్రిన్సెస్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయ్ కేరళలోని ట్రావన్‌కోర్ రాజసంస్థానంకు చెందిన వారు. తిరువనంతపురం శ్రీపద్మనాభస్వామి దేవాలయానికి వంశపారంపర్య సభ్యులుగా ఉన్నారు. తిరుపతిలో మార్చి 2న విశాఖ శారదాపీఠం శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి,శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి చేతుల మీదుగా పురస్కారాన్ని,అనుసరణగా మహా సత్కారాన్ని అందుకుంటారు.సేవ్ టెంపుల్ భారత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్,అకాడమీ ఆఫ్‌ఫైనార్ట్స్‌కు చెంది ప్రొఫెసర్ కృష్ణమాచార్యులు,కెఆర్‌హరిహరన్(బీమాస్ అశోక్),ఎస్. కొదండ రాముడులు ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు.సనాతన ధర్మభారతీ స్ఫూర్తి పురస్కార ప్రధాన కార్యక్రమానికి స్పీకరు తమ్మినేని సీతారామ్, ఏపీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఆర్కె రోజా, వైవి సుబ్బారెడ్డి,టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, శాసన సభ్యులు బి.కరుణాకర్‌రెడ్డి,ప్రభుత్వ చీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పి,బాబు,కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం చైర్మన్ మెహన్‌రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ శ్రీనివాసులు, బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాశ్ తదితరులు పాల్గొంటారు.

# సిఐడి నోటీసులు

≫ కొనుగోలు చేసినట్లు అభియోగాలు వెలుగు చేసాయి.వీటిని వారి,వారి సిబ్బంది,పనిమనుషుల పేరుతో కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి, అయితే వీటిని టీడీపీ నేతలు ఖండించిన సీఐడీ విచారణలో ఆరోపణలను బలపర్చే పలు ఆధారాలు లభించినట్లు సమాచారం. ఎన్‌స్పైర అనే షెల్ కంపెనీ పేరుతో అక్రమాలకు పాల్పడినట్లు అభియోగాలు.భూముల స్కామ్‌లో మాజీ మంత్రి నారాయణపైన,ఆయన కుటుంబ సభ్యులపైన సీఐడీ పలు అభియోగాలు మోపింది.ఈ క్రమంలో ఆయనకు సీఐడీ నోటీసులు జారీ చేసింది.

# కాలం చెల్లిన చాక్లెట్లు

≫విలువ చేసే వస్తువులను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వస్తువుల సేకరణ కోటీ ప్రాంతం నుండి జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. ఇందులో జైన్ కుటుంబానికి చెందిన వ్యక్తి ఉన్నట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు తెలిపారన్నారు. ముగ్గురు కార్మికులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ప్రధాన నిందితుడు జైన్‌తోపాటు మరో ఇద్దరు కార్మికులు పరారీలో ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**1-3-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం

దశమి పూర్తి; మృగశిర ఉ.11-48

వర్జ్యం రా.08-55 ల 10-39

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమస్యలుంటాయి.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. శుభ వార్తలు వింటారు.

**సింహం:** శత్రువుల వల్ల సమస్యలు వచ్చే అవకాశం. ప్రయాణ సూచన.

**కన్య:** శుభ కార్యాల గురించి చర్చిస్తారు. రుణాలు చేస్తారు.

**తుల:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది, ప్రశంసలు లభిస్తాయి.

**ధనస్సు:** వృత్తి వ్యాపారస్తులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు. సంతానం వల్ల సమస్యలు.

**మీనం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాలకు అనుకూలమైన సమయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/02/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
| 1st Prize Rs.100000/- 572973 | 1st Prize Rs.100000/- 173652 |
| 2nd Prize Rs.7000/- 27541 | 2nd Prize Rs.7000/- 85041 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08382 13175 15159 29102 32817 | 17603 17712 18680 21053 50768 |
| 61158 65076 74923 88205 91726 | 53863 64238 73967 93081 97345 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0569 1079 2218 2781 2882 6202 7787 | 0132 0634 0959 1363 2784 4791 5902 |
| 8578 9187 9567 | 8459 9054 9236 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0420 0510 1781 1804 2375 4536 6016 | 1011 1469 2494 4204 4775 6006 6464 |
| 6217 7139 9418 | 8054 9548 9573 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1289 2411 4632 5945 6886 9193 | 0118 1735 3365 5187 6413 7917 9181 |
| 0109 1292 2467 4650 5958 6956 9291 | 0134 1811 3394 5192 6467 8019 9283 |
| 0155 1425 2630 4887 6084 7041 9327 | 0178 1836 4003 5349 6506 8221 9403 |
| 0243 1620 2708 4925 6086 7672 9428 | 0243 1855 4205 5371 6601 8290 9440 |
| 0260 1648 2936 4968 6128 7695 9626 | 0270 1985 4341 5376 6681 8324 9497 |
| 0341 1654 3193 4975 6136 7995 9647 | 0665 2223 4380 5740 6714 8353 9651 |
| 0465 1867 3374 5209 6225 8183 9813 | 0692 2278 4524 5756 6826 8457 9670 |
| 0527 1885 3399 5361 6398 8265 9875 | 0741 2646 4545 5858 7004 8584 9685 |
| 0566 1942 3444 5368 6465 8268 9923 | 1193 2675 4559 5969 7320 8747 9869 |
| 0651 1949 3634 5398 6499 8279 9933 | 1357 2777 4727 6021 7321 8771 9913 |
| 0711 2166 3969 5486 6542 8496 | 1477 3059 4746 6118 7348 8796 |
| 0797 2308 4018 5712 6550 8764 | 1521 3222 4773 6188 7471 8846 |
| 0960 2341 4140 5714 6637 8997 | 1528 3241 4802 6208 7491 8880 |
| 1113 2368 4152 5831 6695 9041 | 1594 3252 4865 6299 7540 8888 |
| 1212 2385 4186 5865 6706 9123 | 1627 3347 4909 6363 7828 8916 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/02/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
| 1st Prize Rs.100000/- 432941 | 1st Prize Rs.100000/- 342168 |
| 2nd Prize Rs.7000/- 27158 | 2nd Prize Rs.7000/- 92063 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05356 36730 42409 56817 60875 | 02292 18505 20851 23488 45617 |
| 82726 84531 88614 91143 97088 | 51983 56307 68264 80190 87606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0934 1044 2451 2905 5311 5891 7770 | 1211 1695 3330 5279 5434 5877 6729 |
| 7843 8351 8364 | 7956 8134 9880 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1030 3648 4602 5015 5059 6265 6383 | 0177 1201 2050 2348 2371 4196 6485 |
| 6592 8115 8434 | 8065 8352 9093 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1925 2924 4388 6257 7892 9268 | 0146 1117 2927 4495 6041 7366 8749 |
| 0194 2022 2939 4475 6424 7930 9308 | 0218 1380 3107 4599 6050 7435 8895 |
| 0361 2048 3013 4616 6581 7947 9341 | 0323 1637 3163 4834 6160 7579 8956 |
| 0413 2049 3014 4753 6670 7958 9364 | 0522 1816 3201 4914 6172 7676 9054 |
| 0421 2126 3069 4816 6743 8167 9513 | 0542 1914 3315 5022 6256 7694 9454 |
| 0528 2127 3242 5064 6774 8171 9525 | 0546 1920 3374 5162 6275 7699 9479 |
| 0736 2152 3583 5071 6844 8194 9593 | 0550 2073 3415 5185 6665 7765 9833 |
| 0748 2153 3680 5139 6897 8555 9635 | 0655 2140 3722 5203 6710 7843 9877 |
| 0765 2185 3742 5650 6925 8602 9972 | 0693 2225 3909 5272 6725 7932 9890 |
| 1107 2225 3776 5662 6928 8920 9982 | 0776 2353 3945 5439 6866 7940 9961 |
| 1128 2244 4067 5924 6932 8981 | 0778 2570 3965 5753 6901 7974 |
| 1265 2309 4144 5964 7134 9087 | 0790 2706 4378 5777 6933 8227 |
| 1352 2494 4260 6127 7576 9123 | 0916 2753 4418 5825 7113 8543 |
| 1589 2793 4336 6177 7739 9224 | 0947 2822 4435 5869 7281 8692 |
| 1800 2806 4384 6231 7785 9249 | 0949 2826 4473 5961 7322 8721 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/02/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
| 1st Prize Rs.100000/- 638794 | 1st Prize Rs.50000/- 256115 |
| 2nd Prize Rs.7000/- 10045 | 2nd Prize Rs.7000/- 24682 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03330 10170 27936 44859 48366 | 04361 12792 21995 35749 38340 |
| 54298 55532 57089 62653 73699 | 40916 41250 43465 77885 87924 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0478 2424 3277 3422 3658 5300 6808 | 0956 3851 3995 4551 6123 6201 6674 |
| 9087 9121 9126 | 6756 6792 9909 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0154 0261 2421 3638 4500 4547 4699 | 1623 2783 2865 3245 3247 5524 5551 |
| 5503 7304 9841 | 6754 6884 9523 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0284 1669 2975 4325 5862 7698 9119 | 0065 1280 2536 4096 5702 7552 9163 |
| 0290 1715 3018 4378 5950 8029 9148 | 0116 1301 2551 4206 5716 7587 9210 |
| 0305 1812 3093 4768 6143 8044 9475 | 0181 1425 2557 4242 6150 7641 9237 |
| 0414 1888 3275 4875 6233 8166 9521 | 0310 1473 2721 4339 6269 7776 9293 |
| 0844 1911 3324 4936 6246 8181 9642 | 0486 1591 2771 4469 6290 7905 9419 |
| 0863 2264 3381 5228 6269 8389 9731 | 0539 1783 2786 4502 6516 8044 9553 |
| 0930 2307 3426 5272 6365 8420 9805 | 0548 1835 2866 4623 6528 8194 9610 |
| 1065 2362 3476 5287 6478 8478 9956 | 0594 1911 2992 4806 6600 8524 9656 |
| 1143 2410 3511 5288 6748 8497 9957 | 0771 2106 3063 5029 6757 8566 9684 |
| 1189 2429 3590 5448 6896 8582 9971 | 0822 2182 3069 5205 7050 8571 9800 |
| 1324 2503 3608 5618 6982 8615 | 0862 2226 3706 5257 7078 8672 |
| 1355 2597 3726 5655 7050 8827 | 0952 2266 3733 5273 7183 8819 |
| 1366 2671 3886 5702 7075 8932 | 0968 2379 3787 5444 7365 8900 |
| 1448 2745 3929 5732 7250 9009 | 1145 2426 3936 5604 7457 8970 |
| 1543 2776 3995 5820 7683 9024 | 1172 2491 4062 5696 7551 8996 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/02/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
| 1st Prize Rs.50000/- 227931 | 1st Prize Rs.50000/- 791794 |
| 2nd Prize Rs.7000/- 94129 | 2nd Prize Rs.7000/- 90657 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06318 08798 11782 12693 56956 | 09996 10287 17132 33834 74901 |
| 63380 70880 80010 81121 90690 | 75636 76637 80678 92016 99245 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0347 0660 0822 4104 5546 5727 6080 | 0715 3984 4200 4780 5088 6769 6776 |
| 7480 7874 9532 | 7345 8285 8765 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0180 0541 0751 1091 1219 6851 7052 | 0549 0581 0823 0959 1468 6188 6464 |
| 8000 8081 9666 | 7131 7925 7992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1603 3295 5003 6846 8256 9209 | 0037 1387 2682 4313 5645 6588 8668 |
| 0116 1751 3314 5037 6959 8272 9236 | 0169 1486 2786 4335 5658 7060 8682 |
| 0428 1779 3325 5076 7011 8279 9295 | 0216 1760 2850 4526 5686 7085 8758 |
| 0554 1840 3432 5081 7086 8327 9433 | 0322 1804 3094 4591 5689 7232 8787 |
| 0557 2139 3533 5348 7141 8380 9505 | 0351 1826 3188 4628 5728 7295 8926 |
| 0731 2387 3695 5411 7290 8385 9633 | 0355 1828 3320 4747 5738 7307 9070 |
| 0784 2523 3706 5514 7440 8472 9831 | 0466 1893 3321 4772 5793 7371 9271 |
| 0902 2680 3825 5529 7451 8484 9922 | 0514 1896 3396 4867 5794 7395 9586 |
| 0943 2714 3980 5537 7499 8667 9939 | 0902 2195 3440 4908 5823 7761 9758 |
| 0966 2795 4111 6094 7591 8690 9973 | 1003 2256 4045 4982 5835 8117 9901 |
| 1160 2847 4112 6125 7613 8878 | 1004 2263 4046 5064 5931 8131 |
| 1161 2849 4386 6180 7656 9033 | 1017 2392 4068 5065 6013 8237 |
| 1278 3056 4575 6597 7665 9035 | 1064 2508 4115 5215 6028 8242 |
| 1284 3109 4673 6610 7997 9130 | 1089 2550 4265 5486 6171 8517 |
| 1558 3141 4785 6620 8170 9205 | 1298 2658 4286 5548 6307 8531 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/02/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
| 1st Prize Rs.50000/- 524953 | 1st Prize Rs.50000/- 635747 |
| 2nd Prize Rs.7000/- 48530 | 2nd Prize Rs.7000/- 73426 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04057 04478 11103 12556 18035 | 03526 11219 14925 22090 27291 |
| 18188 44481 68804 89813 90041 | 57725 60600 70299 90367 99019 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 0976 3507 3809 6330 6813 7134 | 0243 0610 2091 3056 3797 3942 4483 |
| 7759 7836 8344 | 7400 7814 7968 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0994 1060 3601 4173 5463 6435 6754 | 0370 0385 0422 0858 1355 2559 4962 |
| 6860 8649 9186 | 6534 7017 8561 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0167 1305 2378 4480 6306 7852 8947 | 0067 2197 3876 5419 6901 7852 8976 |
| 0196 1316 2405 4503 6558 7867 8966 | 0109 2410 4055 5499 7073 7856 9162 |
| 0204 1341 2422 4531 6589 7987 8985 | 0254 2530 4150 5637 7081 7868 9267 |
| 0486 1358 2914 4557 6705 8008 9071 | 0328 2650 4180 5709 7180 7886 9499 |
| 0589 1481 3054 4677 6732 8063 9379 | 0345 2689 4238 5777 7192 7973 9540 |
| 0636 1723 3186 5025 6823 8145 9614 | 0374 2691 4268 5818 7205 8088 9573 |
| 0699 1750 3588 5312 6919 8362 9806 | 0551 2694 4314 6231 7257 8159 9611 |
| 0729 1864 3754 5354 7101 8370 9839 | 0723 2728 4750 6233 7600 8166 9708 |
| 0783 1904 3782 5400 7110 8588 9899 | 0908 2942 4901 6237 7639 8298 9941 |
| 0787 1926 4215 5586 7177 8627 9974 | 0947 3103 5058 6249 7641 8573 9944 |
| 0841 1967 4242 5820 7235 8631 | 0990 3141 5113 6264 7672 8611 |
| 1153 2009 4243 6074 7490 8680 | 1449 3434 5229 6332 7697 8627 |
| 1218 2183 4396 6086 7508 8755 | 1924 3449 5378 6711 7702 8653 |
| 1237 2212 4415 6114 7697 8761 | 1996 3542 5399 6874 7767 8790 |
| 1265 2257 4460 6136 7741 8847 | 2150 3844 5401 6894 7804 8837 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/02/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
| 1st Prize Rs.50000/- 454605 | 1st Prize Rs.50000/- 831946 |
| 2nd Prize Rs.7000/- 98345 | 2nd Prize Rs.7000/- 75112 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19505 21617 32236 32787 43951 | 18750 29215 31244 42481 53422 |
| 54895 65536 76335 87102 87816 | 64333 75331 75860 86873 97366 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0954 2622 4436 5503 6927 6981 7279 | 1397 2097 3271 3496 4920 6077 7510 |
| 7696 8210 9291 | 7644 9156 9484 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0512 2094 2368 3718 4387 5028 5197 | 0018 0521 0872 1742 4767 4955 5412 |
| 6006 8679 9741 | 5730 6796 8035 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1198 2676 4594 5996 7461 8986 | 0146 1174 3029 4120 5827 7647 9270 |
| 0045 1504 2793 4649 6088 7672 9264 | 0275 1272 3329 4246 5954 8026 9314 |
| 0084 1553 2873 4698 6537 7695 9447 | 0290 1353 3380 4320 6039 8119 9673 |
| 0110 1676 2917 4752 6538 7852 9476 | 0305 1473 3411 4379 6086 8165 9735 |
| 0129 1882 3040 4823 6554 7935 9501 | 0336 1689 3435 4612 6087 8216 9813 |
| 0227 2048 3173 4850 6565 7941 9685 | 0379 2195 3534 4655 6266 8464 9818 |
| 0425 2161 3351 5123 6760 8079 9736 | 0477 2541 3709 4844 6417 8567 9848 |
| 0517 2178 3541 5191 6797 8133 9828 | 0483 2676 3775 4896 6890 8720 9851 |
| 0703 2320 3592 5203 6893 8174 9846 | 0490 2697 3806 5219 6900 8786 9881 |
| 0712 2369 3832 5502 6966 8204 9952 | 0514 2714 3850 5426 7162 8790 9904 |
| 0829 2477 3923 5600 7113 8240 | 0541 2746 3859 5500 7203 8813 |
| 0931 2534 3987 5735 7234 8243 | 0560 2775 3894 5588 7325 8893 |
| 0948 2550 4035 5745 7268 8316 | 0966 2858 3942 5683 7497 8897 |
| 1021 2652 4094 5876 7316 8386 | 0983 2908 3995 5699 7508 9212 |
| 1138 2654 4428 5954 7402 8941 | 1004 2942 4045 5741 7576 9235 |


## FORM - IV
**(See Rule 8)**

1. Place of Publication : AGA Publications Limited Autonagar, vijayawada -520 007.
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : Dr.Gireesh Sanghi
   Nationality : Indian
   Address : 396, Lower Tank Bund Hyderabad - 500 080.
4. Publisher's Name : Dr.Gireesh Sanghi
   Nationality : Indian
   Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080.
5. Editor's Name : Sai Baba Damerla
   Nationality : Indian
   Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080.
6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. : AGA PUBLICATIONS LIMITED 396,Lower Tank Bund Hyderabad - 500 080.
   i) Dr. Giresh Kumar Sanghi 1-144, Omar Khan Diara, Sanghinagar, Hayathnagar(M) R.R.Dist - 501 511, Telangana.
   ii) Smt. Alka Sanghi, 1-143, Sanghinagar, R.R.Dist-501 511, Telangana
   iii) Gaurav Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana
   iv) Aashish Sanghi, Omar Khan Diara, Sanghinagar, Koheda, R.R.Dist, Hyd-501 511, Telangana

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

Date: 01.03.2023



మంగళవారం టైలర్స్ డే సందర్భంగా మాట్లాడుతున్న ఎంఎల్‌సి మధుసూదన రెడ్డి

## అభివృద్ధి నా అజెండా, సంక్షేమం జగనన్న లక్ష్యం

### శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** అభివృద్ధి నాఅజెండా. ప్రజాసంక్షేమం, పథకాల అమలు, నిరుపేదలనుఆదుకోవటం జగనన్న లక్ష్యం. నాపై ఎంతో నమ్మకంతో సుమారు 40వేల మెజారిటీతో గెలిపించి ప్రజల బాగోగులు, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవటం తన బాధ్యత అని శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టైలర్స్ అసోసియేషన్ సారధ్యంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో సభనిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని టైలర్స్‌కు ప్రత్యేకంగా కాలనీ మంజూరుచేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగనన్న నిరుపే దల పాలిటి పెన్నిధి అన్నారు.అలాగే శ్రీకాళహస్తినియోజకవర్గానికి దేవుడిచ్చిన వరం శాసనసభ్యులు అన్నారు. ఇలాంటి నిస్వార్థ నా యకుడు దొరకటం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు.ఈ సభలో షేక్ చాన్‌బాషా,శ్రీనివాసులు, అమర్‌నాథ్ తదితరులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిఎం జగన్ కుట్ర రాజకీయం

### అప్రజాస్వామిక సిఎంకు గుణపాఠం చెప్పాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన వారిని గెలిపించు కునేందుకు అధికారులను అడ్డుపెట్టుకుని కుట్రలు కుతంత్రాలతో వ్యవహరిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలతోపాటు ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని తన పార్టీ సత్తాలేక ఎమ్మెల్సీ ఉన్నా సీఎం జగన్ వాళ్లను నమ్మే పరిస్థితి కనపడటం లేదని ఎన్నికలపై విశ్వాసం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎన్నికలన్నీ ఏకగ్రీవం చేసుకోవాలనే దుర్మార్గమైన ఆలోచనతో అధికారులను అడ్డుపెట్టుకుని దిగజారి పోయాడని ఏకరువు పెట్టారు. ఏపి అసెంబ్లీలో వైసీపీకి 155 మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని తూర్పారబట్టారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి సీఎం జగన్ ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం జగన్ అక్రమాలు, అన్యాయానికి పాల్పడి ఎలాగైనా గెలవాలనే కుట్రరాజకీయాలు చేస్తున్నాడని దేశంలో ఏ ముఖ్యమంత్రికూడా ఇలాఅప్రజా స్వామిక, అవినీతి అక్రమాలకు పాల్పడలేదనిఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గమైన ముఖ్యమంత్రి జగన్‌కు గుణపాఠం చెప్పేందుకు విద్యావంతులైన ఉపాధ్యాయులు,ఉద్యోగులు, అధ్యాపకులు, మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లకు అవకాశం వచ్చిందని దాన్ని సద్వినియోగంచేసుకో వాలన్నారు. రెండుఉపాధ్యాయస్థానాలు, 3 పట్టభద్రుల స్థానాలకు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయకార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రాజేష్‌గౌడ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది: సిఎం జగన్ ట్వీట్



**అమరావతి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందని సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. రైతు సంక్షేమంపై సిఎం పలు వ్యాఖ్యలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వరుసగా నాలుగో ఏడాది కూడా వైఎస్సార్ రైతుభరోసా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏటా రూ. 12,500చొప్పున పెట్టుబడిసాయం అందిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వగా, అంతకంటే ఎక్కువగా ఏటా రూ.13,500 చొప్పున అందిస్తున్నామని, వరుసగా నాలుగోఏడాదిలో కూడా ఇప్పటికే రెండు విడతల్లో రూ.11,500 సాయం అందించినట్లు పేర్కొన్నారు. కాగా మూడోవిడత ఒక్కొక్కరికి మరో రూ.2వేలచొప్పున 51.12లక్షలమంది రైతుల ఖాతాల్లో రూ. 1,090.76 కోట్లను తెనాలిలో జరిగిన కార్యక్రమంలో సిఎం వారి ఖాతాల్లో జమచేశారు.

# ఎస్ఐ రాత పరీక్షా ఫలితాలు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐ ఉద్యోగాలకు ఇటీవల నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదల య్యాయి.ఈ ఫలితాలను పోలీస్ రిక్రూట్‌బోర్డు విడుదల చేసింది. ఈ నెల 19వ తేదీన 411 ఎస్ఐ పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించారు.ఉదయం,మధ్యాహ్నం రెండు సెట్లుగా ఈ రాత పరీక్షలను నిర్వహించారు.అత్యంత క్రమశిక్షణతో ఈ పరీక్షలు నిర్వహించారు.నిర్దేశిత గడువుకు నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతి నివ్వలేదు. మొత్తం1,51,288 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 57,923మంది అర్హత సాధించారు.ఈ పరీక్షలో ఉత్తీర్ణత కనీస మార్కుల శాతాన్ని ఎస్సీ.ఎస్టీ,ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 30శాతంగా నిర్ణయించారు.బీసీలకు 35 శాతం, ఓసీలకు 40శాతంగా నిర్ణయించారు.అభ్యర్థులనుంచి ఇప్పటి వరకు 1553 అభ్యంతరాలను స్వీకరించినట్లు రిక్రూట్‌మెంట్‌బోర్డు తెలిపింది. అర్హత సాధించిన అభ్యర్థులు మార్చి 4 ఉదయం 11గంటల వరకు ఓఎంఆర్ షీట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం పోలీస్ రిక్రూట్‌బోర్డు కల్పించింది. రాత పరీక్షకు సంబంధించి రెండు సెట్లుగా ఉదయం, మధ్యాహ్నం రాసిన రెండు పేపర్లల్లో అర్హత సాధించిన వారికే దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించనున్నట్లు పోలీస్ రిక్రూట్‌బోర్డు తెలిపింది. ఎస్ఐ రాత పరీక్షా ఫలితాలను పోలీస్ రిక్రూట్‌బోర్డు ఎగ్జామ్స్ నిర్వహించిన తొమ్మిది రోజుల్లోనే ప్రకటించింది.

# దేశానికి వెన్నెముక యువత

### జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 28 ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్ భారత్ శ్రేష్టభారత్ ఒక బృహత్తర పథకమని, భిన్న త్వంలో ఏకత్వం మనదేశ ప్రత్యేకత అని, ఆంధ్రప్రదేశ్ విభిన్న భాషల సంస్కృతి సం ప్రదాయాల సమ్మేళమని, యువత దేశానికి వెన్నుముక అని మనం చేపట్టే ప్రతతి పని లోనూ, మానవీయ కోణం ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటిలో మంగళవారం ఏర్పాటు చేసిన 'ఏక్ భారత్, శ్రేష్ట భారత్' కార్యక్రమాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో 1953లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు. ప్రస్తుతం 26జిల్లాలతోఏర్పాటు చేసిన రాష్ట్రంలో తిరుపతిజిల్లా కలెక్టర్‌గా వెంకటరమణారెడ్డి విశిష్టమైన సేవలందిస్తున్నారన్నారు.

**ఆలయాల నిలయం తిరుపతి జిల్లా: ఐఐటి డైరెక్టర్:** తిరుపతి జిల్లా ఓ విశిష్ట ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. తిరుపతి జిల్లాలో తిరుమలేశుని సన్నిధితో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయం, గుడిమల్లాం, సురుటుపల్లి, నారా యణవనం ,సూళ్లూరుపేట, ప్రాంతాల్లో పేరెన్నిక గన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారని డైరెక్టర్ సత్యనారాయణ పేర్కొంటూ అనేక మంది వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు అతిథుల సందర్శనం ఉందన్నారు.ఈ కార్యక్రమం ఉత్తర భారత దేశం నుంచి దక్షిణ ప్రాంతాల పర్యటనతో ఏకత్వం సమైక్యత సాధన దిశగా ఏర్పడిందని వివరించారు. తిరుపతి ప్రాంత ప్రత్యేకతలు చరిత్ర,సంప్రదాయాలు అన్నిం టిని ఇతర ప్రాంతాల వారు తెలుసుకునేలా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. నూతన ఆవిష్కరణలకు ఇలాంటి యాత్రలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఇందులో అరుణాచల్ ప్రదేశ్ నుంచి వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను సత్కరించారు.

**విభిన్న రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించాలి: కలెక్టర్:** ఈసభలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ యువసంఘం ఈ చక్కటి కార్యక్ర మాల్ని నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు.ఈ యాత్రలో భాగంగా దేశంలోని విభిన్న ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు,పర్యటక ప్రాంతాలు ఆచార వ్యవహారాలు,ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అన్ని ప్రాంతాల వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఐఐటి కళాశాల సిబ్బంది, యువ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్



**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నుంచి జారీ చేస్తున్నామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల 13వ తేదీన నిర్వహిం చనున్న కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పట్ట భద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నండుచి జారీ చేస్తున్నామని తెలిపారు. ఆ స్లిప్పులను సంబంధిత విఆర్ఓ లేదా బూట్ స్థాయి అధికారుల నుంచి ఓటర్ స్లిప్పులు పొందాలని ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అక్కయ్యపాలెం జిఎల్ (13-03-23): PI90GOL3677738, 3671857, 3795046, 3721478 అమలాపురం (13-03-23): P5T2GOL3764883, 3664683, 3725094, 3765154, 3764974, 3797258, 3781036, 3797176, 3673194, 3678409, 3664775 అనకపల్లి (13-03-23): P570GOL3772499, 3688044, 3690597, 3782011, 3702178, 3782067, 3781929, 3705451 అనంతపూర్ (13-03-23): P567GOL3750230 చీరాల (13-03-23): P6R9GOL3687168, 3780528, 3780614, 3713938, 3743200, 3743665 కడప (13-03-23): P583GOL3779560, 3787138, 3667799, 3718703 ద్వారకానగర్ జిఎల్ (13-03-23): PI52GOL3707626, 3820048, 3770656, 3688100, 3805565, 3802463, 3797262, 3821466, 3772241, 3771878, 3712236 ఏలూరు (14-03-23): P566GOL3742995, 3698868, 3757807, 3672299, 3672332, 3757034, 3738330 గిద్దలూరు (14-03-23): PU35GOL3686618, 3701335, 3819400, 3670422, 3701484, 3681403, 3700087 గుడివాడ (14-03-23): P563GOL3718393, 3670544, 3809425, 3682691, 3665198 గూడూర్ (14-03-23): P5N7GOL3736769, 3795694 గుంతకల్ (14-03-23): P6Q1GOL3746141 గుంటూర్ (14-03 23): P443GOL3721238, 3809715, 3749534 హెచ్‌బి కాలోని జిఎల్ (14-03-23): PI58GOL3802376 హిందూపూర్ (14-03-23): P4J6GOL3750331, 3750427, 3758025 జగ్గయ్యపేట (14-03-23): P6I2GOL3769593 జంగారెడ్డిగూడెం (15-03-23): PU29GOL3712634, 3682362, 3779551, 3779035, 3745888, 3745991, 3759010 కాకినాడ (15-03-23): P469GOL3681876, 3743829 కంచర పాలెం జిఎల్ (15-03-23): PI54GOL3799048, 3694028, 3812219 కాశీబుగ్గ (15-03-23): P6X9GOL3694673, 3694567, 3694610, 3694633, 3672479 కావలి (15-03-23): P6L6GOL3805393, 3770355 కొత్తపేట గుంటూర్ (15-03-23): P73FGOL3820318, 3664332, 3689198, 3738179, 3820532, 3809249, 3815583 కూర్మన్నపాలెం జిఎల్ (15-03-23): PI57GOL3798055, 3787087, 3719013, 3692270, 3712055, 3707298, 3714338, 3726730, 3708658, 3769387, 3698374, 3667137, 3681229, 3759648 కర్నూల్ (16-03-23): P482GOL3803196, 3785425, 3699009, 3749645, 3758559, 3758486, 3699148, 3699097, 3688546, 3758425, 3758552 మచిలీపట్నం (16-03-23): P5L7GOL3737063, 3737111 మదనపల్లె (16-03-23): P6Q8GOL3796505, 3795168 మధురవాడ జిఎల్ (16-03-23): PI93GOL3682149, 3665194, 3764705, 3720110, 3714446, 3739505, 3820546 మార్కాపూర్ (16-03-23): PW03GOL3720695, 3737286 ముర్రిపాలెం జిఎల్ (16-03-23): PI94GOL3680993 నంద్యాల్ (16-03-23): P4J5GOL3713342, 3778210, 3787194, 3778539, 3719046, 3745152, 3713227 నరసారావుపేట (17-03-23): P6W7GOL3675427 నెల్లూర్ (17-03-23): P468GOL3683865, 3798297, 3759506, 3722004, 3698436, 3746838, 3749776, 3823552, 3683935, 3683782, 3765378, 3811451, 3782282, 3746905, 3683592, 3683458 నెల్లూరు జిఎల్ (17-03-23): P19IGOL3714825, 3687496, 3821338, 3759612, 3821605, 3795542, 3824334, 3823384, 3682027, 3714805, 3824647, 3824610, 3714713, 3714541, 3714279, 3714610, 3823543 కొత్త గాజువాక జిఎల్ (17-03-23): PI53GOL3713622, 3665318 పాత గాజువాక జిఎల్ (17-03-23): PB47GOL3719653, 3665558, 3706305, 3744954, 3720366, 3797942, 3725274, 3781172, 3822687 ఒంగోలె (17-03-23): P564GOL3678135, 3688655, 3664517, 3699092 పెద్దవాల్తైర్ జిఎల్ (17-03-23): PI56GOL3686861 పెందుర్తి జిఎల్ (17-03-23): PI92GOL3719334, 3669865, 3810026, 3749838, 3699561, 3694533, 3712724, 3693757, 3749314, 3742692, 3766129, 3795215, 3788774, 3805623, 3714126, 3805439, 3737526, 3779809, 3757874, 3758957, 3797075, 3671642, 3788479, 3809236, 3771667, 3809127, 3738950, 3718207, 3689906 పిడుగురాళ్ళ (17-03-23): PT59GOL3700129, 3809464, 3809414, 3678012, 3701843 పిలేరు (17-03-23): P6U9GOL3762975, 3762934 రల్వే కోడూరు (18-03-23): PW04GOL3707820 రాజంపేట్ (18-03-23): PT66GOL3693941, 3688653, 3757048 రవీంద్ర నగర్ జిఎల్ (18-03-23): PI95GOL3665346, 3683349 రాయచోటి (18-03-23): P6Y3GOL3700115, 3708450, 3719417, 3803460 శ్రీకాకుళం (18-03-23): P525GOL3680870, 3680835, 3822394, 3752475, 3752412 శ్రీకాళహస్తి (18-03-23): PX96GOL3706951, 3705855, 3736310, 3756976, 3757154, 3811331, 3680701, 3749723, 3787888 సూళ్లూరుపేట (18-03-23): PT47GOL3802237, 3725568 తాడేపల్లిగూడెం (20-03-23): P6I5GOL3778420 తాడిపత్రి (20-03-23): P6F5GOL3763282, 3739556, 3766033, 3762920, 3779012, 3763174, 3821807, 3744591, 3739478, 3762840, 3762883, 3763212, 3765716, 3765793, 3766280, 3763329, 3766221, 3762763 తణుకు (20-03-23): P6I4GOL3821458, 3725850, 3699099, 3725738, 3757647, 3699046, 3757599, 3821678, 3745029, 3816555, 3763110, 3725761, 3725650, 3744604 తెనాలి (20-03-23): P5L0GOL3778546, 3763327, 3720912 తిరుపతి (20-03-23): P442GOL3706507 తుని (20 03-23): P6I3GOL3720988, 3667819, 3666325 విజయవాడ (20-03-23): P409GOL3758558, 3737241, 3749581 విజయవాడ అడిషనల్ (20-03-23): PA76GOL3751568, 3743017, 3751434, 3751581, 3751487, 3742946, 3751510, 3751528 వైజాగ్ (20-03-23): P408GOL3713260, 3707308, 3664443, 3718283, 3749996, 3769629, 3757883, 3682451, 3684261, 3715131, 3750647, 3707415, 3718338, 3718353, 3707462, 3698805, 3707244, 3712561, 3744442, 3787029, 3713789, 3682599, 3796955, 3759350, 3770004, 3766083, 3786719, 3749646, 3780126, 3779345, 3699188, 3820735, 3692616, 3670407, 3682508, 3707307, 3707364, 3720507, 3744999, 3802838, 3750255, 3670462, 3707419, 3714981, 3724915, 3707189, 3707162, 3707203, 3769624, 3698876, 3688155, 3702278, 3749283, 3719550 వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (20-03-23): PB91GOL3819335, 3682813, 3788778, 3815383, 3802086, 3804733, 3742847, 3778861, 3677462 విజయనగరం (20-03-23): P470GOL3673081, 3798257, 3799671, 3798018, 3705484, 3693072, 3797861, 3701425, 3823239, 3671463, 3673016, 3797745, 3824558, 3681405, 3804351, 3804460, 3797136, 3816529, 3802498, 3752768, 3752988, 3672945, 3752737, 3799885, 3788572

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## రాష్ట్రంలో ఆలయంలేని ఊరు ఉండకూడదు

### మంత్రి కొట్టు సత్యనారాయణ



**సచివాలయం, ఫిబ్రవరి28, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ఆలయంలేని ఊరు ఉండకూడదన్న లక్ష్యంతో పెద్దఎత్తున దేవాలయాల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిజిఎఫ్ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి దేవా లయ నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా అందజేసే రూ.10 లక్షల ఆర్థిక సహా యాన్ని ఈ నిర్మాణాలకు వినియోగించుకుం టున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 1,465దేవాలయాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్ర తినిధుల అభ్యర్థన మేరకు నియోజకవర్గాల వారీగా మరో 200 దేవాలయాలు నిర్మా ణం చేపట్టేందుకు ఆమోదం తెలపడం జరి గిందన్నారు. శ్రీశైలంలో కొత్తగా సత్రాలు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారి విష యంలో నూతన విధానాన్ని అమలు పరిచేందుకు పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కొత్తగా నిర్మించే రూములు విష యంలో దాదాపు 40శాతం మేర ఆదాయం దేవాలయాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

## సిసిఎల్ఎకు ఎపి విఆర్ఎల వినతి

**విజయవాడ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జెఎసి రాష్ట్ర చైర్మన్ వివిఎస్ దివాకర్, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ధైర్యం, ప్రధాన కార్యదర్శి కె.సత్య రాజు, ఎ.వెంకటరమణ, పి.ఎల్లయ్య తదితరులు మంగ ళవారం అడిషనల్ సిసిఎల్ఏ ఇంతియాజ్‌ను కలిసి వినతి పత్రాలు అందచేశారు. విఆర్ఏలు అను నిత్యం రీసర్వే, ఇతర పనుల విషయమై ఫీల్డ్‌లో ఉంటున్నందున ఫేస్‌యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని, డిఏ మంజూరు, గ్రామ రెవెన్యూ అధి కారుల ఖాళీ పోస్టులలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా గ్రామ రెవెన్యూ సహాయకులను పదోన్నతి ద్వారా, ఖాళీలలను భర్తీ చేయవలసిందిగా వినతిపత్రంలో పేర్కొన్నారు.


15th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom". Bhagvad Gita



D.O.B : 03 - 07 - 1921

D.O.D : 01 - 03 - 2008

SHRI RAM SHARANJI SANGHI

Founder Chairman

Sanghi Group of Industries

IN LOVING MEMORY

His Guiding Spirit has Been and will always be the Source of Inspiration for all of us.

ANJANA ANAND SANGHI

SUDHIR - USHA SANGHI

RAVI - ANITA SANGHI

GIREESH - ALKA SANGHI

SHOBHA - RAMESH JAIN

JAISHREE - SHASHI MITTAL

ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN AND ENTIRE FAMILY

వార్త

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.

-చాణక్యుడు

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేరా?

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగిఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా ముగిసిపోతున్నాయి. విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను, లోపాలను సరిదిద్దే పర్యవేక్షక యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ఎల్‌కెజి ముందు నుంచే ఈవ్యాపారం విస్తృతరూపం దాలుస్తున్నది. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూళ్లు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్‌పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు తదితర ఆకర్షణ చూపి ఒకటోతరగతి చదువులకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రధానంగా కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సం తర్వాత ఆ నష్టాలను పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. ఇక ఏ గుర్తింపులేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో చెప్పలేని పరిస్థితి. హైదరాబాద్ లాంటి రాజధాని నగరంలోనే వందలసంఖ్యలో అనుమతి లేకుండా గుర్తింపులేని పాఠశాలలు ఏళ్లతరబడి నడుస్తున్నాయంటే పర్యవేక్షణ, తనిఖీలు ఏస్థాయిలో ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. ఇకప్రాథమిక విద్య పరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని అందుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఆ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన విధానం ఉండాలి. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు, ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పు డు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యా ర్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దాన్ని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో దాదాపు రెండువేల కేంద్రాల్లో పైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్‌ను మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశాలు లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ అందులో కూడా నాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీన్ని సొమ్ము చేసుకు నేందుకు ప్రైవేట్‌కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. గత రెండు దశాబ్దాలుగా ఎంసెట్ పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల లీక్, కాపీయింగ్ పరాకాష్ఠకు చేరిందనే చెప్పొచ్చు. కొన్నిసార్లు పేపర్లు రూపొందించే అధ్యాపకులు ప్రశ్నాపత్రాలు లీక్ చేస్తే మరికొన్నిసార్లు అవి ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ యజమానులే లీక్ చేశారు. పోలీసులు అరెస్టులు, కేసులు ఏమీ చేయలేకపోయాయి. ఇక ఎంసెట్ పరీక్షల నిర్వహణలో ఒక్కసారి కూడా ప్రశ్నాపత్రాలు తప్పులులేకుండా ఇవ్వలేకపోయారంటే నిర్వహణ సామర్థ్యం ఏమాత్రం ఉందో అర్థమవుతుంది. ఇలా మార్పులు, చేర్పులు చేసుకుంటూ ఇంటర్ మార్కులు కలిపే (వేయిటేజ్) విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ వేయిటేజ్ ఇవ్వడంవల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని పెద్దఎత్తున అభ్యంతరాలు వచ్చినా పట్టించుకోలేదు. ఒక దశలోఎంసెట్ పూర్తిగా ఎత్తివేయాలనే విషయం కూడా చర్చకు వచ్చింది. ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని కూడా అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ మొత్తం అన్నిజిల్లాల్లో పర్యటించి విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇంటర్ సిలబస్ బోధన, పరీక్షా విధానాలను పటిష్టపరిచి పేపర్ లీకేజీని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలన్నీ అమలుపరిచి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరించాలని స్పష్టంగా పేర్కొంది. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను కూడా రూపుదిద్దాలని, అందుకు అవసరమైన వనరులను కల్పించాలని ఇంటర్ బోర్డుపై రాజకీయ జోక్యం లేకుండా సంస్కరణలు చేపట్టాలని సూచించింది. వేయిటేజ్ విషయంలో కూడా ఆలోచించాలని సలహా ఇచ్చింది. అవన్నీ పక్కకుపెట్టి దశలవారీగా ఇంటర్ వెయిటేజ్ అమలుకు శ్రీకారం చుట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వపరంగా నడుస్తున్న జూనియర్ కాలేజీలలో తీవ్రమైన సిబ్బంది కొరత, వేలాదిమంది కాంట్రాక్టు గెస్ట్ లెక్చరర్లతో కాలం గడుపుతున్నారు. ఇంటర్ వెయిటేజ్ మార్కులు కలపడంతో జూనియర్ కాలేజీలకు ఎక్కడలేని ప్రాధాన్యత పెరిగింది. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు సొమ్ము చేసుకోవడం ఆరంభించాయి. ఇప్పుడు తాజాగా వెయిటేజ్‌ను తీసివేయాలని ప్రతిపాదనలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఏ నిర్ణయాలు తీసుకున్నా దాని ప్రభావం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుందనే విషయాన్ని పాలకులు విస్మరించకూడదు.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

# ప్రజావాక్కు



## యువతలో పెరుగుతున్న నేరచరిత

దేశానికి యువత వెన్నెముకలాంటివాళ్లు. దేశ ప్రగతిలో వారిది కీలకపాత్ర. మరి అలాంటి యువత రానురాను నేరచరిత్రను మూటకట్టుకోంటోంది. చిన్నగొడవలు, క్షణికావేశంలో దారుణాలు, హత్యలకు పాల్పడి వారి చేతులకు నెత్తురు మరకలు అంటించుకుంటున్నారు. ఇష్టపడిన అమ్మాయి దక్కలేదనో, తాను ప్రేమించిన యువతిని మరొకరు, ఆమె ఇంకొకరితో చనువుగా ఉంటుందని కోపంతో మట్టుపెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ పరిధిలో అత్యంత దారుణంగా తన స్నేహితుడిని హత్య చేసిన ఘటనే దీనికి ప్రత్యేక నిదర్శనం. అయితే ఇలాంటి హత్యలు,దారుణాల్లోడ్రగ్స్,గంజాయి,మద్యం సింహభాగంకారణమవుతున్నాయి. వీటిమత్తులో ఎంతటి ఘాతుకానికైనా తెగిడిస్తున్నారు. పాత కక్షలతో సైతం అత్యంత పాశవికంగా చంపుతున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాలంటే యువతకు పోలీసులు, ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు నేరాల అనర్థాలు, జీవితం పట్ల అవగాహన కల్పించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## అమ్మాయిలు తెగువ చూపాలి

**అమ్మాయిలు** అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగాఉన్నా,నిత్యం వాళ్లపైఅఘాయిత్యాలు దాడులు పెరుగుతూనే ఉన్నాయి. వేధింపులు, హేళనలు, అవమానాలకుభయపడుతూ ప్రాణాలుతీసుకోవడంబాధాకరం. అమ్మాయిలు తెగువ చూపించడమే వీటన్నింటికి పరిష్కారం. ఎవరి కోసమో చూడకుండా ఎవరిపైనా ఆధారపడకుండా తనను తాను రక్షించుకునే శక్తిని పొందాలి. ఇప్పటికే ప్రగతిపథంలో దూసుకుపోతున్న అమ్మాయిల జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. ప్రతిఒక్కరూ స్త్రీలను కన్నతల్లిగా గౌరవించినప్పుడే దేశంప్రగతిపదంలో పయనిస్తుంది.అమ్మాయిలు ప్రతిరంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ అవరోధాలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసం పెంచుకుంటూ ముందడుగు వేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైతులను ఆదుకోండి

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి రైతుకు కేంద్రం విడుదల చేసిన డబ్బు ఆయా రైతుల ఖాతాల్లోకి జమకావడానికి మీరుఎంతో ఉదారంగా మరోసారి బటన్ నొక్కడం రైతులందరికీ చాలా సంతోషదాయకం. పంచాయతీ నిధుల్లా రైతుల అప్పులనో, కరెంట్ బిల్లు కట్టలేదనో దారి మళ్లించకుండా రైతులకు దక్కడం మీకు రైతుల పట్ల ఉన్న ప్రేమకు అద్దంపడుతున్నది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పాలకులకు వాస్తవాలు తెలియవా?

వేసవిలో విద్యుత్ కోతలు ఉండకూడదని ముఖ్యమంత్రి యధావిధిగా ఆదేశాలు జారీచేశారు.వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా అనధికారికంగా గత నెలరోజుల నుంచి విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ పంప్‌సెట్లకు కనీసం నాలుగు గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలులేక దాదాపుసగం భూములు పంటలు వేయకుండా వదిలేశారు.అయినా వేసినపైర్లు విద్యుత్ లేక ఎండిపోతున్నాయి. రానున్న మూడు, నాలుగు నెలలు గడ్డు పరిస్థితి అనిచెప్పక తప్పదు. విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి నిర్మాణాత్మక చర్యలు లేకపోవడమే ఈ దురవస్థకు కారణం. బయట నుంచి అత్యధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులపై మోయలేని భారం మోపడం సరైన విధానం కాదు. తిరోగమన విధానాలతో రాష్ట్రం సర్వనాశనం అయిపోతున్నది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

## ప్రజలు బుద్ధిచెబుతారు

డబ్బులున్న ధనవంతులే రాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతి పనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు.అధికారంలోకి వచ్చి మంత్రులయి సీట్లకు అతుక్కుపోతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండటంలేదు. ఎంతోమంది ఏకమయినా వీరినేమీ చేయలేకపోతున్నారు. ఎన్నికలలో ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమేలేదని విర్రవీగుతున్నారు.అన్నివర్గాల వారిని ఇబ్బంది పెడుతూ పాలన చేస్తున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికే అలాంటి పరిస్థితే రాకమానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించకమానరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

వరంగల్ వైద్యకళాశాలలో పిజివిద్యార్థి ప్రీతి ఆత్మహత్య అత్యంత విషాదకరం.ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు తరచుగా బలవన్మరణాలకు పాల్పడడంఅసాధారణం. ఆత్మహత్యలకు పురిగొల్పిన పరిస్థితుల్ని, అధిగమించలేని బలహీన స్థితిని,వాటికి ఊతమిస్తున్న వాతావరణాన్ని లోతుగా పరిశీలించాల్సినఅవసరంఉంది.దశాబ్దకాలంలో ఉన్నత విద్యాలయాల్లో 122మంది ఇలా బలవన్మరణాలకు పాల్పడగా అందులో సగానికి పైగా బలహీనవర్గాల నుండి వచ్చిన వారే.పక్షపాతం లేని విధంగా పాలనా విధానాలు యూనివర్సిటీల్లో అమలు కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన అవసరం

*ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసిడిఒ) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్న మెంటల్ ఆర్గనైజేషన్. పౌరహక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. 59 దేశాలు ఐసిడిఒలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌరరక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించి, ప్రపంచ మంతటా పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది.*

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం మార్చి మొదటి తేదీన, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రపంచ పౌరరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1990లో ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసిడిఒ) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్. పౌరహక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. 59 దేశాలు ఐసిడిఒలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌరరక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించి, ప్రపంచమంతటా పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది.ఆర్టికల్ ఒకటి ప్రకారం మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, సమానత్వం లభిస్తాయి.గౌరవం, హక్కుల విషయంలో అందరూ సమానులే. ఒకరితో మరొకరు సోదరభావంతో మెలగాలి.ఆర్టికల్ రెండు ప్రకారం ఈ పత్రంలోని అన్ని హక్కులూ,స్వేచ్ఛలూ ప్రతిఒక్కరికీ ఉంటాయి. జాతి, రంగు, లింగం, భాష, మతంలాంటి అంశాల ప్రాతిపదికగాగాని,రాజకీయ నేపథ్యం వల్లగాని, భిన్నాభిప్రాయం వల్లగాని, జాతీయ లేదా సామాజిక మూలాలవల్లగాని, సంపదలో వ్యత్యాసాల వల్లగాని, పుట్టుక లేదా ఇతర ప్రాతిపదికల వల్లగాని వివక్ష చూపడానికి వీల్లేదు. వ్యక్తులను వారి దేశం, లేదా భూభాగం రాజకీయ లేదా అంతర్జాతీయ హోదా ఏమిటనేదాని ప్రాతిపదికగా ఎలాంటి విక్షా చూపరాదు. ఆర్టికల్ మూడు ప్రకారం జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, స్వీయ భద్రతా హక్కు ప్రతి మనిషికీ ఉంటాయి. ఆర్టికల్ నాలుగు ప్రకారం ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వా న్ని, బానిసవ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలి. ఆర్టికల్ ఐదు ఎవ్వరినీ చిత్రహింసలకు గురిచేయరాదు.ఎవ్వరినీ క్రూరమైన అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదు.ఆర్టికల్ ఆరు ప్రకారం ప్రతిచోట చట్టం ముందు వ్యక్తిగా గుర్తింపు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.ఆర్టికల్ ఏడు ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. ఎలాంటి వివక్ష లేకుండా చట్టపరమైన రక్షణ పొందే హక్కు అందరికీ ఉంది. ఆర్టికల్ ఎనిమిది ప్రకారం రాజ్యాంగం, లేదా చట్టం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే చర్యల విషయంలో సంబంధిత జాతీయ ట్రిబ్యునల్ నుంచి పరిష్కారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆర్టికల్ తొమ్మిది ప్రకారం ఎవ్వరినీ ఏకపక్షంగా అరెస్టు చేయడానికిగాని, నిర్బంధించడానికి కాని ప్రవాసానికి పంపించడానికిగాని వీల్లేదు. ఆర్టికల్ పది ప్రకారం క్రిమినల్ నేరాభియోగాలపైగాని, తన హక్కు లను, బాధ్యతలను నిర్ణయించే విషయంలోగాని స్వతంత్రనిష్పాక్షిక ట్రిబ్యునల్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక,బహిరంగ విచారణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉంది. ఆర్టికల్ 11 (1) ప్రకారం శిక్షార్హమైన నేరాభియోగాన్ని ఎదుర్కొంటున్న ప్రతిఒక్కరూ, బహిరంగ విచారణలో చట్టప్రకారం దోషిగా తేలేవరకు నిర్దోషిగానే భావించాలి. ఈమేరకు ఆ వ్యక్తికి హక్కుఉంది. ఈ విచారణలో తనను తాను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని హామీలూ వ్యక్తికి ఉంటాయి. (2) ఎవరైనా వ్యక్తి చేసిన తప్పిదం లేదా పని అది జరిగిన సమయానికి జాతీయ, లేదా, అంతర్జాతీయ చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం కాకపోతే, ఆ వ్యక్తిని శిక్షార్హమైన నేరంలో దోషిగా ప్రకటించడానికి వీల్లేదు. శిక్షార్హమైన నేరం జరిగినప్పుడు వర్తించే శిక్షకన్నా తీవ్రమైన శిక్షను విధించడానికి కూడావీల్లేదు. ఆర్టికల్ 12 ప్రకారం ఏ ఒక్కరి వ్యక్తిగత గోప్యత, కుటుంబం, ఇల్లు,ఉత్తరప్రత్యుత్తరాల విషయాల్లో ఏకపక్షంగా జోక్యం చేసుకో




వడానికిగాని, గౌరవ ప్రతిష్టలపై దాడి చేయడానికి కాని వీల్లేదు. అలాంటి జోక్యం, దాడుల నుంచి చట్టపరమైన రక్షణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆర్టికల్ 13(1) దేశంలో స్వేచ్ఛగా తిరిగే నివసించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. (2) సొంత దేశం నుంచి లేదా ఏ దేశం నుంచి అయినా వెళ్లిపోయే హక్కు, తన దేశానికి తిరిగి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి. ఆర్టికల్ 14 (1) పీడన నుంచి తప్పించుకొనేందుకు ఇతర దేశాలను ఆశ్రయం అడిగే, పొందే హక్కు ప్రతిఒక్కరికీ ఉన్నాయి. (2)ఐక్యరాజ్యసమితి సూత్రాలకు, ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలు లేదా రాజకీయేతర నేరాలపై నిజమైన ప్రాసిక్యూషన్ జరిగే సందర్భంలో ఈ హక్కు ఉండకపోవచ్చు. ఆర్టికల్ 15 (1) ఏదైనా జాతీయతను కలిగి ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. (2) ఎవరికీ ఏకపక్షంగా జాతీయతను తొలగించకూడదు. అలాగే జాతీయతను మార్చుకొనే హక్కును నిరాకరించకూడదు. ఆర్టికల్ 16(1) జాతి, జాతీయత లేదా మతం పరిమితులు లేకుండా పెళ్లి చేసుకొనేందుకు, కుటుంబాన్ని కలిగి ఉండేందుకు వయోజనులైన మహిళలకు,పురుషులకు హక్కు ఉంది. వివాహం చేసుకొనేటప్పుడు, వివాహబంధంలో ఉన్న కాలంలో దీనిని రద్దు చేసుకొనేటప్పుడు వారికి సమానమైన హక్కులుంటాయి. (2) పెళ్లికి ఇద్దరు వ్యక్తుల్లో స్వేచ్ఛాయుత, సంపూర్ణ అంగీకారం ఉంటేనే పెళ్లి చేసుకోవాలి.(3) సమాజంలో కుటుంబమనేది ఒక సహజమైన, ప్రాథమికమైన భాగం. కుటుంబానికి సమాజం,రాజ్యం రక్షణ కల్పించాలి.ఆర్టికల్ 17(1) సొంతంగాగాని, ఇతరులతో కలిసి గాని ఆస్తులు కలిగి ఉండేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఎవరికీ ఏకపక్షంగా ఆస్తిని దూరం చేయడానికి వీల్లేదు. ఆర్టికల్ 18 ప్రకారం స్వేచ్ఛాయుత అంతః చేతనత్వానికి, స్వేచ్ఛగా ఆలోచించడానికి మతాన్ని పాటించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. మతాన్ని లేదా విశ్వాసాన్ని మార్చుకొనే హక్కు ఇందులో భాగం. ఒంటరిగాగాని, ఇతరులతో కలిసిగాని ప్రైవేట్‌గాగాని తన మతవిశ్వాసాలను పాటించే బోధించే స్వేచ్ఛ, పూజించే స్వేచ్ఛ అందరికీ ఉన్నాయి. ఆర్టికల్ 19 ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా హక్కు ఉంది. ఇతరుల జోక్యం లేకుండా సొంత అభిప్రాయాలు కలిగి ఉండేహక్కు. సరిహద్దులతో సంబంధం లేకుండా ఏ మార్గం నుంచైనా సమాచారం, ఆలోచనలు కోరే, స్వీకరించే హక్కు ఇందులో భాగం.ఆర్టికల్ 20(1)స్వేచ్ఛగా, శాంతియుతంగా సమావేశమయ్యేందుకు, సంఘంగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఏదైనా సంఘంలో భాగస్వామి కావాలని ఎవరినీ బలవంతపెట్టడానికి వీల్లేదు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ తమ దేశ ప్రభుత్వంలో ప్రత్యక్షంగా లేదా ఎంచుకునే ప్రతినిధి ద్వారా భాగస్వామ్యమయ్యే హక్కు ఉంది. ఆర్టికల్ 22 ప్రకారం సమాజంలో సభ్యులుగా ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత హక్కు ఉంది. ఆర్టికల్ 23 (1)ప్రకారం ప్రతిఒక్కరికీ పని చేయడానికి హక్కుంది. (2) ప్రతి ఒక్కరికీ ఎలాంటి వివక్షా లేకుండా సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉంది.(3) పనిచేసే ప్రతి ఒక్కరికీ తాను తన కుటుంబ మానవ గౌరవంతో మనుగడ సాగించడానికి హామీ ఇచ్చేలా న్యాయమైన, అనుకూలమైన వేతనం పొందే హక్కు ఉంది. (4) ప్రతి ఒక్కరికీ తన ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడానికి, వాటిలో చేరడానికి హక్కు ఉంది. ఆర్టికల్ 24ప్రకారం ప్రతి ఒక్కరికీ పనిగంటలకు హేతుబద్ధమైన పరిమితిని, నిర్దేశిత కాలానికి వేతనంతో కూడిన సెలవులను పొందే హక్కు, విశ్రాంతి, విరామం తీసుకునే హక్కు ఉన్నాయి. ఆర్టికల్ 25(1)ప్రతి వ్యక్తికీ ఆహారం, దుస్తులు, నివాసం, వైద్యసేవలు, ఇతర సామాజిక సేవలతోసహా తగిన జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉంది. (2)మాతృత్వం సమయంలో మహిళలకు, బాల్యదశలో చిన్నారులకు ప్రత్యేక సేవ, సహాయాలు పొందే హక్కు ఉంది. ఆర్టికల్ 26 (1) ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు ఉంది. (2) మానవ వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించేలా, మానవ హక్కులను, మౌలిక స్వాతంత్ర్యాలను గౌరవించేదిగా విద్య ఉండాలి. (3)తమ పిల్లలకు ఏతరహా విద్య అందించాలో ఎంచుకునే హక్కు తల్లిదండ్రులకు ఉంది. ఆర్టికల్ 27 ప్రకారం ప్రతి ఒక్కరికీ సమాజ సాంస్కృతిక జీవనంలో స్వేచ్ఛగా పాలు పంచుకోవడానికి, కళలను ఆస్వాదించడానికి, శాస్త్రీయ పురోగతిలో, వాటి ప్రయోజనాల్లో భాగం పంచుకోవడానికి హక్కు ఉంది. ఆర్టికల్ 28 ప్రకారం ఈ ప్రకటనలో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా సాకారమయ్యే సామాజిక, అంతర్జాతీయ పరిస్థితులు పొందే హక్కు ఉంది. ఆర్టికల్ 29 ప్రకారం తన వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడం సాధ్యమయ్యే సమాజం పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యతలు కూడా ఉన్నాయి. ఆర్టికల్ 30 ప్రకారం ఈ ప్రకటనల్లోని ఏ అంశమైనా, ఇందులో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాల్లో దేనినైనా ధ్వంసం చేసేందుకు లేదా ఏమైనా చేసేందుకు ఏ రాజ్యానికీ, సంఘానికి, వ్యక్తికీ వీలు కల్పిస్తున్నట్లు భావించరాదు. ●

# ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం!

జి.అశోక్ కుమార్

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు. కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! ఉంటే అది ఎవరికోసం! భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వాతంత్ర్యం సిద్ధించింది ఎవరికీ ప్రజలకా లేక పాలకులకా! దేశం మొత్తం ఆదాయంలో 40.5శాతం కేవలం ఒకశాతం వ్యాపారం చేసే వారి దగ్గరేఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. స్వాతంత్ర్యనంతరం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశం స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైనా మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడటం చాలా కష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి.భారత రాజ్యాంగం ప్రకారం విద్య అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది. అందువల్ల నాణ్యమైన విద్య సామాన్య ప్రజలకు అందుబాటులోలేదు. ప్రభుత్వం ప్రజలను ఎప్పుడు విజ్ఞానవంతులను చేయదు. చేసినట్లు నటిస్తుంది. ప్రజలు విజ్ఞానవంతులు అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు గనుక. ప్రజాస్వామ్యంలో ప్రజలదే పై చేయి ఉండాలి కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానం కరవై అజ్ఞానంతో ఒక పార్టీపైన ఒక నాయకుడుపైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్లు ఏది చేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు. ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్ వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒక చట్టం ప్రవేశ పెట్టినా, ఒక పథకం ప్రవేశ పెట్టినా చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం కొనసాగదని ఆనాడే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలా అంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు. ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులలో ఎవరినైనా నిలబెట్టినా ప్రజలు పార్టీ గుర్తును చేసి మాత్రమే ఓటువేస్తారు కానీ సమర్థవంతుడా కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారు మాత్రమే సరైన అభ్యర్థి అని ఓటువేస్తారు. అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తి కాదు. అలాంటప్పుడు అతను పార్టీ చెప్పిన పనులు మాత్రమే చేస్తారు. ప్రజలు చెప్పినవి కావు. అభ్యర్థి కన్నా పార్టీ ముఖ్యం ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యంలో బలోపేతం అవుతుంది. లేకపోతే ప్రజాస్వామ్యం కులం, మతం అనే కోరలో పడి పూర్తిగా నాశనమైపోతుంది. ●


# ఉచిత విద్య, వైద్యంపై ఏదీ స్పష్టత?

ఫిరోజ్ ఖాన్

అధికారంలోకి రాగానే ఉచిత విద్య,వైద్యం అందిస్తాం అని ప్రతి సమావేశంలో బిజెపి ఇస్తున్న ప్రధాన హామీ ఇది. ప్రజాసంగ్రామ యాత్ర సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన హామీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఇప్పటికే అధిష్టానం కిందిస్థాయి క్యాడర్‌ను ఆదేశించింది. విద్య,వైద్యం ఉచితంగా అందితే ఒక కుటుంబానికి నెలకు ఏస్థాయిలో డబ్బులు మిగులుతాయో కూడా వివరించాలని చెప్పింది. హామీ సరే. మరి దీనిని ఎలా అమలు చేస్తారో విడమరిచి చెప్పేందుకు పార్టీ సిద్ధం కావడం లేదు. ఎందుకంటే దానిపై ఆ పార్టీ దగ్గరే సరైన ప్రణాళిక లేనట్టు అర్థమవుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలున్నాయి. వాటిన్నింటిలో విద్య ఉచితంగానే అందుతున్నది. ఆలస్యమవుతున్నా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లాంటి స్కీమ్స్ కొనసాగుతూ ఉన్నాయి. ప్రస్తుతం తల్లిదండ్రులు ఛాయిస్ ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను ఎంపిక చేసుకుంటున్నారు. టీచర్ల కొరత, సౌకర్యాల్లేమి అంశాలను పరిగణనలోకి తీసుకోకుంటే ఉచిత విద్య కావాలనుకున్న వాళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించుకునే వీలుంది. అయితే ఇప్పుడు బిజెపి ఇస్తున్న ఉచిత విద్య హామీ అమలు ఎలా చేస్తారోననే సందేహం అందరిలో ఉన్నది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలో తీసుకుంటారా? ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సంఖ్యను పెంచేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తారా? లేకుంటే తల్లిదండ్రులకే ఛాయిస్‌ను విడిచిపెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించిన వారికి ఫీజును పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కడుతుందా? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే. కేంద్రం సమాధానమివ్వని ప్రశ్నలే. ఉచిత వైద్యాన్ని ఎలా అందిస్తారనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, పిహెచ్‌సిలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగానే అందుతున్నది. కొన్ని సమస్యలున్నా ఆరోగ్యశ్రీ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు, సెమీ గవర్నమెంట్ హాస్పిటల్స్‌లోనూ ఉచిత వైద్య సదుపాయం ఉన్నది. అంతే కాకుండా అత్యవసర సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే 50 నుంచి 70 శాతం బిల్లును ప్రభుత్వం సంబంధిత వ్యక్తులకు చెల్లిస్తున్నది. అయితే కేంద్రం ఇస్తామన్న ఉచిత వైద్యం ఎలాంటిదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నీతమ ఆధీనంలోకి తీసుకొని, వాటిని ప్రభుత్వ ఆస్పత్రులుగా మార్చేస్తారా? లేకపోతే ఏదైనా ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఉపయోగించి అందరికీ ఆరోగ్యబీమా చేయించి, రోగాలు వచ్చి ట్రీట్మెంట్ చేయించుకుంటే వాటికి బిల్లులు చెల్లిస్తారా? లేకపోతే సర్వరోగాలకు సవాలక్ష నిబంధనలున్నా ఆయుష్మాన్ భారత్‌ను నివారిణిగా చూపిస్తారా? ఇవి కూడా కేంద్రం చెప్పడానికి ఇష్టపడని ప్రశ్నలు.



జిహెచ్ఎంసి ఎలక్షన్ కంటే ముందు హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి. వేలాది వాహనాలు ఆ వరదల్లో కొట్టుకుపోయాయి. అయితే జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో బండి సంజయ్ ఒక హామీఇచ్చారు. బిజెపి గెలిస్తే వరదల్లో కొట్టుకుపోయిన, దెబ్బతిన్న వాహనాలకు బదులు ఆ యజమానులకు ఒకకొత్త వాహనాలను కొనిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికారం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కేంద్రం నోటికొచ్చిన హామీలు ఇస్తున్నా, వాటిని ఎలా అమలు చేస్తామని మాత్రం ప్రజలకు వివరించలేకపోతున్నది. అంతేకాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలవుతున్న హామీలను సైతం కొనసాగిస్తామని చెబుతున్నా వాటికి బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తుందో చెప్పలేకపోతున్నది. ఇప్పటికే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వంఒత్తిడి తెస్తున్నది. అయితే ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయానికి అందుతున్న ఉచితవిద్యుత్‌ను కొనసాగిస్తుందా లేదాఅన్నది రాష్ట్ర యూనిట్ చెప్పలేకపోతున్నది. రుణమాఫీ గురించి అసలు మాట్లాడడానికే ఆ పార్టీ ఇష్టపడదు. ఎస్సీ వర్గీకరణపై బిజెపికేంద్ర నాయకులు హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నరేళ్లు గడుస్తున్నా ఆ హామీ జోలికే వెళ్లడంలేదు. అంతేకాకుండా పలు హామీల అమలులో బిఆర్ఎస్ విఫలమైందని కేంద్రం చెబుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, బిసి లోన్లు వంటి హామీలను తాము ఎలా నెరవేరుస్తామనే భరోసాను సైతం బిజెపి ప్రజలకు ఇవ్వలేకపోతోంది. ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు, బిజెపి జాతీయ నాయకులు కెసిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడడమే తప్పా తెలంగాణకు వారు ఏం చేద్దామనుకుంటున్నారో ఎప్పుడూ చెప్పడం లేదు. ఇప్పటివరకు తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులు? ఏయే రంగంలో ఎంత ఖర్చుచేశారు? భవిష్యత్తులో వేటికిఎంత ఖర్చు పెట్టబోతున్నారు? వంటివాటిని కూడా చెప్పలేకపోతున్నారు. కేంద్రప్రభుత్వం ప్రారంభిస్తున్న పలు పథకాలు దక్షిణాది రాష్ట్రాలనుంచి కాపీ కొట్టినవే.ఆయుష్మాన్ భారత్‌కు ఆధారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ అని అందరికి తెలిసిందే. కెసిఆర్ ప్రారంభించిన రైతుబంధును కాపీ కొట్టి కిసాన్ సమ్మాన్ అటూ సాయం చేయడం మొదలు పెట్టారు. చిన్నారులు, విద్యార్థులు, ఆడపిల్లల కోసం అమలు చేస్తున్నామని కేంద్రం చెప్పే చాలా పథకాలు దక్షిణాది రాష్ట్రాల్లో ఎప్పటి నుంచో అమలవుతున్నాయి. అధికారంలోకి వస్తామని మభ్యపెడుతున్న కేంద్రంలోని పార్టీ రాష్ట్రనాయకత్వం కార్యకర్తలతో పని చేయించుకుంటుంది. రాష్ట్రంలో అధికారంలోకి రావడంసాధ్యంకాదని కేంద్ర నాయకత్వానికి తెలిసినా ఇప్పటికి ఉన్న నాలుగు ఎంపి సీట్ల సంఖ్య ఆరుకు పెరగొచ్చనే అంచనాతోనే రాష్ట్రంపై కాన్సెంట్రేషన్ పెంచింది. రాష్ట్రంలోని 119నియోజకవర్గాల్లో దాదాపుసగానికి పైగా సెగ్మెంట్లలో బిజెపికి అభ్యర్థులే లేరనే విషయం బహిరంగ రహస్యమే. బిజెపికి ఎంపిలున్న నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 28 అసెంబ్లీ స్థానాలున్నాయి. వీటిలో పార్టీ ఎన్ని గెలవచ్చో ఖచ్చితంగా చెప్పేవారు కూడా లేరు. సరైన ప్రణాళిక లేకుండా ఎంతసేపూ తెలంగాణలో అధికార పక్షంపై దూషణలతో కాలం గడుపుతున్న బిజెపి వద్ద, బిఆర్ఎస్‌ను ఢీకొట్టేలా ఒక్క కొత్త హామీ కూడా లేదనడం కాదనలేని వాస్తవం. ●




విజయవాడ వార్త

# వ్యవసాయంపై ప్రేమంటే ఇదీ..

## -'రైతుభరోసా' ద్వారా రూ.27,062 కోట్లు ఖర్చుచేశాం: తెనాలి సభలో సిఎం జగన్

తెనాలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని, మనసావాచా నమ్మి రైతన్నకు పెట్టుబడి సాయం రూపంలో ఆర్ధిక సాధికారత అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ ప్రారంభ సభలో పాల్గొన్న వైఎస్ జగన్మోహనరెడ్డి సభ నుద్దేశించి మాట్లాడుతూ రైతన్న విత్తనం నాటిప్పటి నుంచి పంటను పొందే వరకు రైతుకు అండగా ఉంటూ పండిన పంటకు మద్దతు ధరకు అమ్మే విధంగా తోడుగా ఉండి రైతు సుభిక్షం కోరుకునే ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా నాల్గొవ ఏడాది 3వ విడత ఆర్ధిక సహాయం 51.12లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 3వ విడత సహాయం రూ.2వేల మొత్తాన్ని బటన్‌నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. నాల్గొవ ఏడాదికి సంబంధించి గత రెండు విడతల్లో రూ.7,500, రూ.4వేలు ఇప్పటికే రైతు ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. మూడో విడత సహాయం క్రింద రూ.1090.76కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు సిఎం జగన్ పేర్కొన్నారు. అదే విధంగా డిసెంబర్‌లో సంభవించిన మాండస్ తుఫాన్ కారణంగా నష్టపోయిన 91వేల237మంది వ్యవసాయ, ఉద్యానవన రైతులకు రూ.76.99కోట్ల మొత్తాన్ని సిఎం జగన్ ఆయా రైతుల ఖాతాల్లో జమ చేశారు. మూడున్నర ఏళ్ళలో 22లక్షల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ సాయం అందించినట్లు సిఎం వివరించారు. అనంతరం సభనుద్దేశించి మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమం ద్వారా కోటిన్నర మంది కుటుంబాలకు మంచి జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా ఒక్కొక్క రైతన్నకు రూ.13,500 రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల హామీలో పేర్కొన్నారు. రూ.12,500లు కంటే అదనంగా మరో వెయ్యి కలిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఖచ్చితంగా అందిస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. ఈ పథకం క్రింద మే నెలలో రూ.7,500కోట్లు, అక్టోబరులో రూ.4వేల కోట్లు, ఫిబ్రవరిలో 2వేల కోట్లు అందిస్తున్నట్లు సిఎం జగన్ బహిరంగ సభలో పేర్కొన్నారు.







మంగళవారం వైఎస్సార్ రైతుభరోసా-పిఎం కిసాన్ చెక్కును అందజేస్తున్న సిఎం జగన్. పక్కన రైతులతో సిఎం జగన్.చిత్రంలో తెనాలి ఎమ్మెల్యేఅన్నాబత్తుని శివకుమార్ తదితరులు







## తెనాలిలో సిఎం జగన్‌కు అపూర్వ స్వాగతం

తెనాలి, ఫిబవరి 28, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెనాలి పర్యటనకు విచ్చేసిన నేపద్యంలో స్ధానిక కవిరాజా నగర్‌లో ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ఘన స్వాగతం పలికారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ వరుసగా నాల్గొవ ఏడాది మూడో విడత ఆర్ధిక సహాయం, మాండస్ తుఫాన్ వల్ల నష్టపోయిన



రైతులకు పెట్టుబడి రాయితీ నిధులు విడుదల బహిరంగ సభ వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి హెలిఫ్యాడ్ వద్ద వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని, సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, శాసన మండలి ప్రభుత్వ విఫల్ జంగా కృష్ణమూర్తి, డొక్కా మాణిక్యవరప్రసాదరావు, శాసన సభ ప్రభుత్వ విఫ్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.శామ్యూల్‌జోనాదన్, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ సభ్యులు జి.శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ ఆయోధ్యరామిరెడ్డి, మోపిదేవి వెంకట రమణ, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రైతు భరోసా కేంద్రాల ముఖ్య కమీషనర్ గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి త్రివిక్రమవర్మ, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం, లేళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, పోతుల సునీత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా, స్ధానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య, మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పలువురు జిల్లా అధికారులు, జిల్లా స్ధాయి ప్రజాప్రతినిధులు సిఎం జగన్‌కు పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

## పనుల్లో నాణ్యతా ప్రమాణాలుంటేనే బిల్లుల చెల్లింపు

### :విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: అధికారుల నిరంతర పర్యవేక్షణలోనే ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు జరగాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఉంటేనే గుత్తేదార్లకు బిల్లు చెల్లిస్తామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగర పర్యటనలో



భాగంగా ఆయన మంగళవారం వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పలు ఆధునీకరణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్కిల్-1 పరిధిలోని 41వ డివిజన్ లోని శ్మశానవాటికలో నిర్మించిన ప్రహరీగోడను,39వ డివిజన్ లోని రైతుబజార్‌లో నిర్మించిన బిల్డింగు ప్లస్టింగ్‌ను,46వ డివిజన్ కెఎల్‌రావు నగర్‌లో ఉన్న దోబీఖానాను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయో పూర్తి స్థాయిలో పరిశీలించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు,ఇతర అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'గిరిజన వైద్య విద్యార్థిని ప్రీతి హంతకులను వెంటనే అరెస్ట్ చేయాలి'

ఎ కొండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : తెలంగాణ స్టేట్‌లో దారుణ హత్యకు గురైన ఎస్టీ గిరిజన వైద్య విద్యార్థిని 'ప్రీతి' హంతకులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు టి.అరుణ విస్సన్నపేటలో మంగళవారం టిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలని, ముందుగా వేధింపుల గురించి విద్యార్థిని ప్రీతి హెచ్ఓడికి ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్‌వోడిని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని, ప్రీతి విద్యార్థిని కుటుంబానికి



న్యాయం చేసి ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని అరుణ డిమాండ్ చేశారు. విస్సన్నపేట స్థానిక వికాస్ కళాశాల బిఈడి విద్యార్థులు ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి హంతకులను వెంటనే శిక్షించాలని నిరసన ఆందోళన చేశారు. ప్రిన్సిపాల్ లాజరస్ సత్యనారాయణరెడ్డి, రమాదేవి, సత్యవతి గౌతమి, రమ్య, శైలజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి డి.హరినాధ్ సంఘీభావం తెలిపారు.

## 'భూమికి పోషకాలు అవసరం'

ఆరుగొలనుపేట(చాట్రాయి)ఫిబ్రవరి28,ప్రభాతవార్త: భూమిలో సారవంతాన్ని పెంపొందించేందుకు పోషక విలువలు ఉన్న విత్తనాలను చల్లాలని అప్పుడే భూమిలో పంట బాగా పండుతుందని జనార్ధనవరం పకృతి వ్యవసాయాధికారి బి.శ్రీనివాసరావు చెప్పారు. మండలంలో మంగళవారం ఆరుగొలనుపేట,చిత్తపూరు గ్రామాలలో నవధాన్యాల పేరుతో ర్యాలీ నిర్వహించగా ఆరుగొలనుపేట సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులు జీవించేందుకు పోషకాహారం ఏ విధంగా ఉపయోగ పడుతుందో అదే విధంగా భూమిలో సారవంతం పెరిగి అధిక దిగుబడి పొందేందుకు నవధాన్యాలను ఉపయోగించాలని చెప్పారు.30 రకాల ధాన్యాలను భూమిలో చల్లితే భూమి సారవంతం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర జలశక్తి ఆధ్వర్యంలో మంచినీటి బోరు

పర్వతాపురం(చాట్రాయి)ఫిబ్రవరి28,ప్రభాతవార్త: కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో చాట్రాయి మండలంలోని పర్వతాపురం గ్రామంలో తాగునీటి కోసం బోరు వేశారు. అయితే ఈ బోరు 650 అడుగుల లోతు వేసేందుకు కేంద్రజలశక్తి శాఖ నిర్ణయించిందని దీనివల్ల భవిష్యత్తులో మంచినీటి ఇబ్బందులు తలవెత్తవని పర్వతాపురం సర్పంచ్ మిద్దె శివాజీ అన్నారు. బోరులో పడిన నీటిని, మట్టిని పరిక్షలకు పంపుతామని ఆ తర్వాతే ప్రజలకు వినియోగంలోకి తీసుకువస్తామని



ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం దీనికి సంబందించిన నిధులు విడుదల చేస్తుందని ఆయన తెలియచేశారు. ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకే కేంద్ర జలశక్తి శాఖ అద్వర్యంలో బోర్లు వేయటం జరుగుతోందని ఆయన తెలిపారు.కేంద్రప్రభుత్వం ముందు చూపుతో బోర్లు వేసి మంచినీటి కష్టాలు లేకుండా చేయటం హర్షనీయమని చెప్పారు. అయితే తమ గ్రామంలో నీరు 250 అడుగుల లోపే పడతాయని 650 అడుగులు వేయటం వల్ల బోరులో నీరు తగ్గే ప్రశక్తే ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దె బాలకృష్ణ. ఇ.ఓ.ఆర్.డి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి జమలాపురం మేజర్ కాల్వకు సాగర్ నీటిని విడుదల చేయాలి

### -గిరిజన సంఘం రాష్ట్ర నేత గోపిరాజు డిమాండ్

ఎ కొండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : నాగార్జునసాగర్ జమలాపురం మేజర్ కాల్వకు వెంటనే నీటిని విడుదల చేసి సన్నచిన్నకారు ఆయకట్టు రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న, మిర్చి, పంటలతో పాటు మామిడి తోటల రైతుల పంటలను కాపాడాలని గిరిజన సంగం రాష్ట్ర నాయకుడు బి.గోపిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఎ కొండూరు మండలం రేపూడి, రేపూడి తండా, కుమ్మరికుంట్ల, ఎ కొండూరు తండా, మత్రియా తండా అలాగే రెడ్డిగూడెం



మండలం శ్రీరాంపురం, ముచ్చనపల్లి, గంపలగూడెం మండలం కనుమూరు, అనుముల్లంక, వినగడప గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులకు ఈ మేజర్ కాల్వ ద్వారా సాగర్ నీటి సరఫరా అధికారులు చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, అలాగే మామిడి తోటలకు ప్రస్తుతం నీటితడి అవసరం ఉందని వెంటనే ఈ జమలాపురం మేజర్ కాల్వకు నీటిని విడుదల చేసి సన్నచిన్నకారు దళిత గిరిజన బిసి మైనార్టీ వర్గాలకు చెందిన ఆయకట్టు రైతుల పంటలను కాపాడి రైతుల పంటలపై వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలపై పెట్టుబడులు పెట్టారని, మొక్కజొన్న మిర్చి మామిడి తోటల్లో పంట దిగుబడులు రానిపక్షంలో ఈ సన్నచిన్నకారు రైతులు పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయి, ఆత్మహత్యలే శరణ్యమని, గోపిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఈ వేసవిని దృష్టిలో పెట్టుకొని భూగర్భజలాలు అడుగంటిపోకుండా చెరువులకు సాగర్ జలాలు సరఫరా చేసి ప్రజలకు, పశువులకు తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని గోపిరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అధికలోడు వాహనాలపై జరిమానా

చాట్రాయి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: ధిక లోడుతో వాహనాలు తిరిగితే జరీమానా విధిస్తామని నూజివీడు మోటార్ వెహికల్ ఇనస్పెక్టరు ప్రసాద్ అన్నారు. మంగళవారం సాయంత్రం నర్సాపురం నుండి చాట్రాయి రహదారిలో భారీ లోడుతో వస్తున్న వాహనాలు ఆపి జరీమానా విధించారు. జరీవమానాల ద్వారా 52వేలు వసూలు చేసామని ఇకముందు ఈ రొడ్డులో భారీ వాహనాలు తిరగరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా చాట్రాయి ఎస్.ఐ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ట్యాక్స్‌లు కట్టకుండా తిరుగుతున్న



వాహనాలను కూడా తనిఖీలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్యాక్స్‌లు చెల్లించాలని అందరికీ డ్రైవింగ్ లైసెన్స్‌లు విధిగా ఉండాలని అన్ని కాగితాలను పరిశీలిస్తామని చెప్పారు. కొంతమంది ఇన్స్యూరెన్స్‌లు కట్టకుండా తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్ని వాహనాలను తనిఖీ చేస్తామని ఆయన హెచ్చరించారు.

-------

# ప్రజలు మెచ్చిన సిఎం అయితే ఇంత భయమెందుకు?

-తెదేపా నేతల వ్యాఖ్య

**తెనాలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తానిచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రిగా పాలన కొనసాగిస్తుంటే ప్రజల పక్షాన నిలిచే ప్రతిపక్షాలంటే అంత భయమెందుకని సిఎం జగన్ తెనాలి పర్యటనలో చెప్పినవన్ని పచ్చి అబద్దాలేనని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు ముఖ్యమంత్రి జగన్ పర్యటన తీరుపై తీవ్రస్థాయిలో స్పందించారు. టిడిపి నేతల ఇళ్ళ వద్ద ఒక్కొక్కరికి ముగ్గురు కానిస్టేబుల్స్ చొప్పన హౌస్ అరెస్టులు, స్టేషన్ అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడం కాదా అన్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో అర్ధరాత్రి నుండే ప్రతిపక్షాల ఇళ్ళ వద్ద పోలీసులు ఆక్షేపనీయంగా ఉందని దుయ్యబట్టారు. తెనాలి నియోజవకవర్గ



వ్యాప్తంగా టిడిపి నేతలకు ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా హౌస్ అరెస్టులు, స్టేషన్ అరెస్టులు చేయడం ఇక్కడి ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రి జగన్‌కు ఉన్న భయాన్నే వ్యక్తం చేస్తుందన్నారు. సిఎం జగన్ సభలో మాట్లాడినవన్ని అబద్దాలేనని, రైతుల సభకు ఎంత మంది రైతులు వచ్చారో చెప్పాలన్నారు. రైతులకు జగన్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, కేంద్రం ఇచ్చే సొమ్మును ఈయన సోకుగా చెప్పుకోవడం విడ్డూరమని, అసలు విషయం ప్రజలకు తెలుసన్నారు. జనాలను బలవంతంగా సభకు తరలించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సభకు రాకపోతే పథకాలను నిలిపివేస్తామని బెదిరించి జనాన్ని తీసుకువెళ్ళడం సిఎం మాట్లాడే సమయంలోనే సభకు వచ్చిన వారు పారిపోవడం జగన్ నిర్వహించే ప్రతి సభలో జరుగుతుందేనన్నారు. గత ప్రభుత్వాలు తెనాలి నియోజకవర్గంలో శాంక్షన్ చేసిన అంశాలనే మరలా జగన్ కొత్తగా ఇస్తున్నట్లుగా చెప్పుకోవడం విడ్డూరమన్నారు. తెనాలిపైన ప్రేమే ఉంటే రూ.240కోట్లతో తెనాలి నుండి మంగళగిరి వరకు వేయిస్తామన్న నాలుగ లైన్ల రోడ్ల గురించి ప్రస్తావించేవారని, జగన్ సభ కోసం బారీ జనరేటర్ తీసుకువస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో దుర్మణం చెందిన నలుగురు కుటుంబాలకు ఏం సాయం చేస్తారో చెప్పలేదన్నారు. మృతి చెందిన కుటుంబాల వారికి సంతాపం తెలపాలన్నా కనీస సానుభూతి లేని నీచ సంస్కృతికి కలిగిన జగన్, ఆయన అనుచరులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును దుష్టచతుష్టయం అనడం విచిత్రమన్నారు. జగన్ సభకు వచ్చిన వారు పక్క జిల్లా నుంచి రప్పించవారేనని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు రావిసూర్యకిరణ్‌తేజ, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహ్మద్ ఖుద్దూస్, రాష్ట్రఐటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్, మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ఏరియాలో బ్రాంది షాపు వద్దు ఎమ్మెల్యే సారూ!

**తెనాలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** బడుగు, బలహీనలు నివశించే ప్రాంతంలో బ్రాందీషాపుకు పర్మిషన్ ఇవ్వదంటూ ఎస్సీ, ఎస్టీ కాలనీకి చెందిన మహిళలు ఎమ్మెల్యే శివకుమార్‌కు తమ గోడును వివరిస్తూ బ్రాందిషాపు ఏర్పాటుకు నిరసనగా మంగళవారం సాయంత్రం రోడెక్కారు. వివరాల్లోకి వెళితే చినరావూరు డొంక రోడ్డు 12వ వార్డు పరిధిలో బ్రాందిషాపు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్న క్రమంలో ఆ ప్రాంత మహిళలు కాలనీ వాసులు బ్రాంది



షాపుకు అనుమతులు ఇవ్వవదంటూ నినాదాలు చేస్తూ బ్రాందీషాపు ఏర్పాటు చేసే ప్రాంతంలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రధానంగా రోజు కూలీ పనులకు వెళుతూ జీవనాన్ని సాగించే తమ ప్రాంతంలో సచివాలయానికి సమీపంలోనే బ్రాందీషాపు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తమ నిరసను తెలుపుతూ ఎమ్మెల్యే శివకుమార్ ఈ విషయంలో తమకు మద్దతుగా బ్రాందీషాపు ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ బ్రాందీషాపు వద్దు అంటూ నినాదాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వడానికి తాము అంగీకరించబోమన్నారు. ఈ నిరసనలో కేతావత్ రజనీ, కేతావత్ అంజలిబాయ్, లక్ష్మీబాయ్, శాంతిబాయ్, 12వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

# తెలుగు యువత అధ్యక్షుడు సూర్యకిరణ్‌తేజ అరెస్టు..విడుదల

**కొల్లిపర,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** తెనాలి నియోజకవర్గ తెఉలుగు యువత అధ్యక్షుడు రావి సూర్యకిరణ్‌తేజను ఆయన స్వగృహం తెనాలిలో సోమవారం అర్ధరాత్రి అరెస్టు చేసి తెనాలి పోలీస్‌స్టేషనుకు తరలించి మంగళవారం తెనాలి నుండి కొల్లిపర పోలీస్‌స్టేషనుకు తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కొల్లిపర మండలం టీడీపీ శ్రేణులు కొల్లిపర



పోలీస్‌స్టేషనుకు చేరుకుని మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బహిరంగ సభ పూర్తయిన తరువాత అతనిని విడుదల చేసారు. మద్దతు తెలిపిన వారిలో మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు ఆరె శేఖర్, షేక్ రఫీ, కోటా మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డాక్టర్ సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**పొన్నూరు,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సివి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల డైరెక్టర్ మాలేపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ సివి



రామన్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలన్నారు. దేశ ప్రతిష్టను పెంచేందుకు విద్యార్థులు నూతన పరిశోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మమే సమస్త సృష్టికి ఆధారం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై సుందర సత్సంగ్, ఆలయ పాలకమండలి సంయుక్తంగా శ్రీసుందర చైతన్యానంద స్వామి శిష్యులు కె.వి.కోటేశ్వరరావు చే మహాభారతంలోని అనుశాసన పర్వం ధర్మరాజు అడిగిన 6ప్రశ్నలకు భీష్మాచార్యులు తెలియజేసిన సమాధానం విష్ణుసహస్రనామం పై ప్రవచనం కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ పరమాత్మ సర్వజగత్తును సృష్టించి ధర్మం నందు ప్రతిష్టచేశారు. లోకంలోని జనులు ధర్మాత్ములనే ఆశ్రయిస్తునా న్నరు. మానవ శరీరంలో కూడా



అనేక అంగాలు వాటి ధర్మాలను అనుసరిస్తూనే ఉంటాయి. ధర్మమే సమస్త సృష్టికి ఆధారం అన్నారు. ఆలయ పాలకమండలి కె.వి.కోటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, సాంబశివరావు, శివారెడ్డి, ఆర్.వి.బసవేశ్వర రావు లు పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాలను ఆలయ ఉపాధ్యక్షులు విజయబాబు, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# ఐఐఎఫ్ఎల్ క్యాంపెయిన్ ప్రారంభం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** రిటైల్ కేంద్రీకృత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ తన పాన్ ఇండియా మార్కెటింగ్ ఔట్రీచ్‌లో భాగంగా అగ్రనటి తమన్నా భాటియాతో కలిసి సప్నో ఆప్కో లోన్ హమారా క్యాంపెయిన్‌ని ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ క్యాంపెయిన్ ద్వారా రాబోయే ఆరు నెలల్లో 35కోట్ల వినియోగదారులకు చేరువ కావాలనే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గోల్డ్‌లోన్, హోమ్‌లోన్, బిజినెస్‌లోన్, మైక్రోఫైనాన్స్ లోన్ విభాగాల్లో తన నాయకత్వ స్థితిని మెరుగుపరుస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# 6న భజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

**బాపట్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

భజరంగ్ ఫౌండేషన్ అధ్వర్యంలో మార్చి 6వ తేదిన భజరంగ్‌నేత్రజ్యోతి ఉచిత కంటి వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సీఈవో అంబటి మురళీకృష్ణ తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోనా రఘుపతి స్వగృహంలో మంగళవారం భజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరం ఫోస్టర్‌ను శాసన సభ్యులు కోనా రఘుపతి చేతులమీదుగా అవిష్కరించారు.



ఈసందర్భంగా పౌండేషన్ సీఈవో మురళీకృష్ణ మాట్లాడుతూ బాపట్ల మండలంలోని ముత్తాయపాలెం సచివాలయ పరిదిలోని తీరప్రాంతాల గ్రామాల ప్రజానికానికి, మత్స్యకారులకు ఉచిత నేత్ర వైద్య పరిక్షలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. పరిక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందించటం జరుగుతుందన్నారు. మార్చి 6వ తేదిన ప్రారంభమైయ్యే ఈ ఉచిత నేత్ర వైద్య శిభిరానికి శాసనసభ్యులు కోనా రఘుపతి చేతులు మీదుగా ప్రారంబించటం జరుగుతుదందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, వైసిపి నాయకులు కళ్ళం హరినాద్‌రెడ్డి, దృతికన్వీనర్ పిన్నిబోయన శ్రీనివాసరావు, ఇక్కుర్తి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ప్లవర్‌పాఠశాల్లో ఘనంగా నేషనల్ సైన్స్‌డే

**బాపట్లరూరల్,,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

లిటిల్‌ప్లవర్ పాఠశాల్లో సైన్సుడే కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ మిర్యాల సుబ్బారావు తెలిపారు. స్థానిక ఇస్లాంపేటలోని లిటిల్‌ప్లవర్‌పాఠశాల్లో మంగళవారం నేషనల్ సైన్సుడే సందర్భంగా సివిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ ప్రచురించిన వ్యాసాలను చూసి యావత్‌ప్రపంచం అచ్చర్యపడిందన్నారు. 1930 డిసెం



బర్ లో ఆయనకు భారత ప్రభుత్వం నోబుల్ బహుమతి ప్రకటించిందన్నారు. 1954లో భారత రత్నతో సత్కరించిందన్నారు. భౌతిక శాస్త్రంలో భారత కీర్తికిరీటి సీవిరామన్ ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భాతర దేశపు కీర్తి బావుటాను ఎగురవేశారన్నారు. నేషనల్ సైన్సుడే సందర్భంగా లిటిల్‌ప్లవర్ చిన్నారులు పలురకాల సైన్సు ప్రాజెక్టులు తయారు చేశారు. చిన్నారులు తయారు చేసిన సైన్సు నమూనాలు విద్యార్థులను ఎంతగానో చైతన్య పరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అంబటి గిరధర్‌కుమార్, సాయిరామ్, అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు సురేష్, బషీర్, శ్రీకాంత్, జాన్‌భాషా, బాజీ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవుని సౌందర్య రూపానికి దర్జీ కీలకం

**బాపట్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ రూపుదిద్దుకోవడానికి దర్జీల శ్రమ ప్రదానమైనదని బీసిసంక్షేమం సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి బాపట్ల రవికుమార్ తెలిపారు. టైలర్స్‌డే సందర్భంగా మంగళవారం బీసి సంక్షేమ సంఘం అద ్వర్యంలో దర్జీల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లును దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ళ వయస్సు కల్గిన దర్జీలకు ప్రభుత్వం ఫెంక్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుత కాలానుగుణంగా రెడిమెడ్ వ్యవస్థరావడంతో దర్జీల జీవనం దుర్భరమైందన్నారు. అందువలన ప్రభుత్వం వారికి ఫించన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. దర్జీల అభ్యున్నతికి విషేషంగా కృషి చేస్తున్న వెంకటేశ్వర్లును సన్మానించటం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దిబోయినతాతయ్య, న్యాయసలహాదారులు అంగల కుదురు నటరాజన్, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు చ ంద్రమౌళి, అబ్జల్, గిద్దే శ్రీను, పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసీలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. సమావేశానికి కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు అధ్యక్షత వహించి డాక్టర్ సి.వి.రామన్ విద్యాభ్యాసం, రామన్ ఎఫెక్ట్ పై పరిశోధనలకు నొబుల్



బహుమతి వచ్చినట్లు తెలిపారు. విద్యారు ్థలకు గ్లోబల్ సైన్సు ఫర్ గ్లోబల్ వెల్‌నెస్ అనే అంశంపై డి.ఫార్మసీ, బి.ఫార మ్రసీ, ఫార్మా డి, ఎం.ఫార మ్రసీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ జూపుడి రంగరాజు బహుమతి ప్రధానం చేశారు. సమావేశంలో కళాశాల రీసెర్చ్ డెవలఫ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.గోవిందరాజన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ వి.సీతారామయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టెమ్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :**

స్థానిక విద్యానగర్‌లోని స్టెమ్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ వైస్ ప్రెసిడెంట్ కె.రవీంద్రకుమార్, డాక్టర్ మన్యం కృష్ణమూర్తి సెక్రటరీ అసోసియేషన్ ఆఫ్ కెమిస్ట్రీ టీచర్ స్, లక్ష్మణ్‌సూరి, ఈసీ మెంబర్ ఐ పిటి వారి సహకారంతో విద్యార్థులందరికీ ప్రయోగాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ పట్ల అవగాహన ఆసక్తిని పెంపొందించే విధంగా విద్యార్థులకు రోజు మొత్తం శిక్షణ తరగతులు నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు సుమారుగా 60 నుంచి 70రకాల సైన్స్ ప్రాజెక్టులు తయారుచేసి వాటిని ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ భరత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్ స యొక్క అవశ్యకతను గొప్పదనాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ దిలిప్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.



# "నరసింహుని" వాహన సేవలో ఆళ్ళ సోదరులు

**మంగళగిరి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీవారి హనుమంత వాహన సేవలో రాజ్యసభ సభ్యులు ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమె ్మల్సీ మురుగుడు హనుమంతరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు



జరిపారు. అనం తరం వారు దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని, శ్రీరాజ్యలక్ష్మీ అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో ప్రసాదాలు పంపిణీలో పాల్గొని భక్తులకు ప్రసాదాలు పంపిణీచేశారు.

# పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

--ఎస్ఆర్ఎంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** శాస్త్ర, సాంకేతిక రంగాలు, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడం విద్యాసంస్థల ప్రధమ కర్తవ్యమని, ఆ దిశగా ఉన్నత విద్యాసంస్థలు కృషిచేయాలని మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి సూచించారు. ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో మంగళవారం సాయంత్రం జ్యోతిప్రజ్వలన చేసి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన డాక్టర్ ముఖేష్ త్రిపాఠి విద్యార్థులు, ప్రొఫెసర్లను ఉద్దేశించి ప్రసంగించారు.



భారత్‌లో పరిశోధనల పురోగతితో వైజ్ఞానిక ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. సునిశిత పరిశీలన పరిశోధలనకు ఎంతో దోహదపడుతుందన్నారు. సైంటిఫిక్ రీసెర్చ్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తున ్న ఎస్ఆర్ఎం యాజమాన్యాన్ని డైరెక్టర్ త్రిపాఠి ప్రశంసించారు. యూనవర్సిటీ ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ దేశీయంగా యువతరం శాస్త్ర పరిశోధనల వైపు ఆకర్షితులయ్యేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సంపద సృష్టికి శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్ సలెన్స్ ఫర్ ఏఐ ఇన్ డ్రగ్ డెవలప్‌మెంట్ ఏర్పాటుకు మంగళగిరి ఎయిమ్స్ సహకారం అందించాలని ఆచార్య నారాయణరావు ఎయిమ్స్ డైరెక్టరును వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో 'నలందా' ఫస్ట్ ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి 43స్కూళ్ళకు చెందిన 350మంది విద్యార్థులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు. విజయవాడ నలందా విద్యానికేతన్ సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. లిటిల్ ఫ్లవర్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ (నల్లపాడు), సూ ళ్ళు ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. అదేవిధంగా జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను జెమ్స్ స్కూల్ (నంబూరు) కైవశం చేసుకోగా, తృతీయ బహుమతిని విజయవాడ లిటిల్ ఫ్లవర్ స్కూల్ దక్కించుకుంది. అనంతరం యూనివర్సిటీ ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య నారాయణరావు, డీన్ డాక్టర్ రంజిత్‌థాపా, ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, సీఎఫ్ఎవో సుమ, కార్యక్రమ ఇన్‌చార్జీ డాక్టర్ సుదర ్శన్, గోవిందరాజన్‌లు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠిని ఘనంగా సత్కరించారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

-ముగ్గురికి తీవ్రగాయాలు,ఒకరి పరిస్థితి విషమం

**తాడేపల్లి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఒక్కరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. సేకరించిన వివరాల మేరకు జాతీయ రహదారిపై విజయవాడ నుండి గుంటూరు వైపు వెళుతున్న కారు అతివేగంగా వెళుతూ...మంగళగిరి వద్ద ఒగూడ్స్ ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ బాదుల్లా తీవ్రంగా గాయపడ్డారు. అతని పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తో ంది. అలాగే ద్విచక్ర వాహనంపై వెళుతున్న మరో ఇద్దరికి గాయాలు పాలైనట్లు తెలుస్తుంది. కారును అతివేగంగా నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తి కారులో ఉన్న నగదును తీసుకొని మరో ఆటోలో గుంటూరు వైపుకు వెళ్ళినట్లు



తెలుస్తుంది. ప్రమాదానికి గురైన సమయంలో అతివేగంగా వెళుతున్న కారులో భారీగా నగదు ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకొని కేసు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు.

# సైన్స్ అనేది ప్రజల కోసం ప్రగతి కోసం

**తుళ్లూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** జాతీయ సైన్సు దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం తుళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దుకూరి ఫౌండేషన్ ఛైర్మన్ మద్దుకూరి అశోక్ హాజరై సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ సర్ సివి రామన్ సైన్స్ రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకోవాలన్నారు.



సైన్స్ మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేమని సైన్ ఈ ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు. సైన్స్ అనేది ప్రజల కోసం- ప్రగతి కోసం అన్నారు. మన దేశంలో సంపూర్ణ అక్షరాస్యత లేకపోవడం వల్ల సైన్స్ పట్ల అవగాహన లేమితో మూఢనమ్మకాలు బాణామతి, చేతబడి లాంటి క్షుద్ర విద్యల వల్ల మాన, ప్రాణ, అస్తి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరింత పురోభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :**

సా ్థనిక బృందావన్ గార్డెన్స్‌లోని గుంటూరు తిరుపతిగా పేరుగాంచిన కంచి కామకోటి పీఠ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుభకృత్ నామసంవత్సరం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పాలకమండలి అధ్యక్షు చిట్టిపోతు మస్తానయ్య ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన గోపుర దివ్య కలశ ప్రతిష్టామహోత్సవం, ద్వారపాలక, గరుఢాళ్వార్, అంజనేయ శిలా విగ్రహ ప్రతిష్ట జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవ ఉపన్యాస కార్యక్రమాల్లో అనేకమంది పీఠాధిపతులు, పండితులు, వ్యాపారవేత్తలు, అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శేషవాహనసేవ, శనివారం హనుమత్ వాహనసేవ, ఆదివారం గజవాహనసేవ ఊరేగింపులు విశేషంగా జరుగుతాయన్నారు. కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం పద్మావతి కళావేదికపై పారాయణం, తాళం భజనలుచ, భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల నిర్వహణలో సోమవారం సువాసిని పూజ, చండీహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాలను అగ్నిహోత్రం శోభనాచల లక్ష్మీనరసింహాచార్యులు వారి ప్రధాన అర్చకత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం 11గంటలకు విశేష అన్నసమారాధన సుమారు 15000మంది పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఆలయ పాలకవర్గం ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, సంయుక్త కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్తపై దాడి

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్త కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్త ఉప్పుతోళ్ల వెంకటేష్ సోమవారం రాత్రి కొబ్బరిబొండాల కత్తితో వీరంగం సృష్టిస్తూ టీడీపీ కార్యకర్త బత్తుల సాయికిరణ్‌పై దాడి చేశాడు. సాయికిరణ్ ఇంటి వద్దకు వెళ్లి కత్తితో వీరంగం చేస్తుండగా సాయికిరణ్ ఇంట్లో నుంచి బయటకు రాగానే తల, మెడ, చేతిపై దాడి చేశాడు. అడ్డు వచ్చిన సాయికిరణ్ అత్త చేతిపై కూడా కత్తితో దాడి చేశాడు. గాయపడిన సాయికిరణ్‌ను పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు వైద్యశాలకు చేరుకొని అతడ్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, మంజుల వెంకటేశ్వర్లు, శ్రీను, అంజి, శివ, పుల్లారావు, బాబు, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఎస్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో వేముల నాగయ్య, పట్టణ సీఐ బాలకృష్ణ చేతుల మీదుగా సైన్స్ ఎగ్జిబిషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతోపాటు వైజ్ఞానిక శాస్త్రీయ రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలను తిలకించి అభినందించారు. ముందుగా అబ్దుల్ కలాం, సివి రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివరావు, గౌరీ, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**గురజాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో నిందిరిచి వివరాలను వెల్లడించారు. దాచేపల్లి మండల పరిధిలోని తమ్మిశెట్టి సాగర్‌బాబు, షేక్ ఆజాద్ అలీ, అనుముల ఆంజనేయులు, ఉదయ్‌కుమార్‌తోపాటు గురజాల మండలంలోని చర్లగుడిపాడుకు చెందిన అనుముల ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి వద్ద నుంచి 2 తుపాకులు, 1 ఎయిర్‌గన్, 4 కత్తులు, పెప్పర్ స్ప్రేతోపాటు 2 బంగారపు గొలుసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.



# వాగులో పడిన సిమెంట్ లారీ

**గురజాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సిమెంట్ లోడుతో వస్తున్న లారీ వాగులో పడిన సంఘటన మంగళవారం చర్లగుడిపాడు వద్ద జరిగింది. కారంపూడి నుంచి సిమెంట్ లోడుతో రెంటచింతల వైపు వెళ్తున్న లారీ నల్లవాగు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ప్రైవేటు స్కూల్‌ను తప్పించబోయి వాగులో పడిపోయింది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ వెంకట్రావుకు గాయాలు కాగా గురజాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



# వార్డుల్లో అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పట్టణంలోని వార్డుల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాభివృద్ధికి కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నామన్నారు. త్వరలోనే ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే చొరవతో పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే వార్డు వాసులు తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా టైలర్స్ డే

**మాచర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ హాలులో రోటరీ క్లబ్, పఠాన్ బుడేసాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన టైలర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్లు ఆముదాల సుబ్బారావు, తిరువీధుల శేషగిరిరావు, మస్తాన్‌వలి, బాబురావు, దుర్గా లక్ష్మీలను దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకోటయ్య, కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, నాగూర్‌వలి, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సైన్స్ దినోత్సవం

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై.ఎన్.ఎస్.చౌదరి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో ఏటిపి డాక్టర్ ఎన్.నయీమ్ భాను, సైన్స్ అధ్యాపకులు డాక్టర్ పి.సుధాకర్, జి.గంగాధర్, టి.రామాంజనేయులు, కె.వి.కొండయ్య, సి.హెచ్.మాధవీలత పాల్గొన్నారు.



# ఎస్టీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ గ్రామంలో గల ఎస్.టి. బాలుర హాస్టల్‌ను గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా లేదా అని వార్డెన్‌ను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, విద్యార్థుల రూమ్స్‌ను పరిశీలించారు. అనంతరం జెడ్పీటీసీ మల్లుస్వామి మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో ఎక్కడైనా అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కోటేశ్వరరావు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# సిఎంను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు జిల్లాలోని తెనాలికి విచ్చేసిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే గోపిరెడ్డి కలిసి స్వాగతం పలికారు. సిఎం జగన్ ఆప్యాయంగా పలకరించి కరచాలనం చేశారు. పుష్పగుచ్ఛం స్వీకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లాతో పాటు నరసరావుపేట నియోజకవర్గ విశేషాలను అడిగారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెనాలికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రావడం సంతోషమన్నారు. వైఎస్సార్ రైతు భరోసాతో పాటు పిఎం కిసాన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రైతుల కోసం హాజరుకావడం జరిగిందన్నారు. వరుసగా ఇచ్చిన మాట ప్రకారం నాల్గవ ఏడాది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని అందించడం జరిగిందన్నారు. ఒక్కొక్క రైతుకు రైతు భరోసా పథకంలో రూ.13,500లను అందించారని పేర్కొన్నారు. అదే విధంగా రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో ఇన్‌పుట్ సబ్సిడీని 91,237 మంది రైతులకు రూ.76.99 కోట్లు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా భరోసా పథకంలో 51.12 లక్షల మందికి రూ.1090.76 కోట్లు వారి ఖాతాలలో సిఎం జగన్ జమ చేశారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



# వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూ.60 వేలు ఆర్థిక సహాయం

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఏపి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో చదువు నిమిత్తం పేరూరి విద్య అనే విద్యార్థినికి రూ.60 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చేతుల మీదుగా దివ్యకు ఆ మొత్తాన్ని రాష్ట్ర అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు అందించారు. తమ మిత్రుల ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో రూ.50 వేలు అందజేశామన్నారు. గడిచిన రెండు సంవత్సరాల్లో తమ సంస్థ ద్వారా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి సహాయాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఐవిఎఫ్ సభ్యులను అభినందించారు.



# పట్టణంలో హ్యాపీ టైలర్స్ డే

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** స్థానిక కోట సెంటర్‌లోని మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ ఆవరణలో హ్యాపీ టైలర్స్ డేను మంగళవారం నిర్వహించారు. వన్‌టౌన్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గిరిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి మోహన్, అత్తులూరి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, వనమా వెంకటేశ్వర్లు, జనార్ధన్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డేను నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. జర్మనీకి చెందిన విలియమ్స్ హో అనే శాస్త్రవేత్త 1916లో కుట్టుమిషన్‌ను కనుగొన్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న ఆయన జన్మదినాన్ని టైలర్స్ డే గా అన్ని దేశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దర్జీల సమస్యలు పరిష్కరించి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు.



# శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లకు సర్టిఫికెట్లు ప్రధానం

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ డిపోలో హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందించారు. డ్రైవింగ్ స్కూల్‌లో 11వ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగిందని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు, డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలియజేశారు. ప్రమాదరహిత ఉత్తమ ఇంధన పొదుపు డ్రైవర్లుగా ఉండాలని వారు సూచించారు. హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని రవాణా అధికారి శ్రీనివాసరావు, డిఎం వీరాస్వామిలు తెలియజేశారు.



# పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ కుటుంబసభ్యులు మంగళవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూడా చైర్మన్ రమేష్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను, పసుపు కుంకుమలను రమేష్ కుటుంబసభ్యులకు అర్చకులు అందించారు. పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పల్నాడు జిల్లాలోని ఎమ్మెల్యేల సహకారంతో పూడా చైర్మన్‌గా అవకాశం లభించిందని తెలిపారు. పూడా చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరును తీసుకువస్తానని ఈ సందర్భంగా మిట్టపల్లి రమేష్ తెలియజేశారు.



# వేసవి కాలంలో ప్రతి కుళాయికి పుష్కలంగా మంచినీరు

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** వేసవి కాలంలో ప్రతి కుళాయికి పుష్కలంగా మంచినీరు అందించడమే లక్ష్యమని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ట్యాంక్ ఆపరేటర్లు, ఫిట్టర్‌లతో మాట్లాడారు. త్రాగునీటి సరఫరా జరిగే సమయాలలో పంపిణీ అవుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి మంచినీరు అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని, వృధా నీటిని అరికట్టాలన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్లు, సచివాలయ ఇంజనీర్లు నీటి సరఫరాలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మోటార్ కండీషన్‌లో ఏవైనా తేడాలు ఉంటే తక్షణమే పరిష్కరించుకోవాలని ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నాయక్, సిబ్బంది ఉన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాం

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**శావల్యాపురం, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు సచివాలయం 2 పరిధిలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన లబ్ధి వివరాలు తెలిపారు. సమస్యలు ఉంటే తనకు తెలియజేస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్, సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సైన్స్ డే వేడుకలు

**ఈపూరు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరు గ్రంథాలయం నందు జాతీయ సైన్స్ డే వేడుకలు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సైన్స్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**వినుకొండ, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా వినుకొండ నియోజకవర్గ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు ముఖ్య అతిథిగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్కెన మల్లిఖార్జునరావు టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. మక్కెన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి టైలరింగ్ వృత్తి పట్ల సమాజంలో మంచి అభిప్రాయం నెలకొందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టైలరింగ్ రంగంలో కూడా అందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవడంతో ముందుకు కొనసాగవచ్చన్నారు. టైలరింగ్ వృత్తిదారులు మరింత రాణించే విధంగా అసోసియేషన్ సభ్యులకు తన అండదండలు, సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, పలువురు నేతలు పాల్గొన్నారు.



# ఏపిఆర్‌జెసి విద్యార్థులకు రక్త పరీక్షలు

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఏపిఆర్‌జెసి జూనియర్ కళాశాల విద్యార్థులకు స్థానిక వైద్య సిబ్బంది హెచ్‌బి కన్ఫర్మేషన్ రక్త పరీక్షలను మంగళవారం నిర్వహించారు. హిమోగ్లోబిన్ శాతం రక్తంలో ఎంత ఉందో తెలుసుకునేందుకు ఈ పరీక్షలు దోహదపడతాయన్నారు. ప్రిన్సిపాల్ జి.రంగాచార్యులు, చందు ఆంజనేయులు, హేమాంబరరెడ్డి, శరత్‌బాబు, వాణి, గోపయ్య, నాగేంద్రబాబు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రంగాచార్యులు ఆరోగ్య సిబ్బందికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



# వర్తకులు క్యారీ బ్యాగుల నిషేధానికి సహకరించాలి

## : ఇన్‌ఛార్జి కమిషనర్

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మున్సిపాల్టి పరిధిలో నిషేధిత క్యారీ బ్యాగులను వినియోగించవద్దని, వ్యాపారులు తగిన సహకారం అందించాలని ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక కౌన్సిల్ హాల్లో ఛాంబర్ ఆఫ్ కామర్స్, వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 120 మైక్రాన్‌ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత తమకు, ఆచరించాల్సిన బాధ్యత ప్రజలపై, వర్తకులపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని కలుగజేసే విధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించేందుకు అందరి సహాయాన్ని కోరుతున్నట్లు ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసమే రాజకీయాలు

## : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారం కోసమే రాజకీయాలు చేస్తున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక అరండల్‌పేటలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవింద్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడారు. స్థానిక అధికారపార్టీ నాయకులు హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచినా ఓడినా ప్రజల వెంటే ఉంటానన్నారు. రాజకీయాల కోసం దౌర్జన్యాలు, కుట్రలు, కుతంత్రాలు చేయబోమన్నారు. ప్రజా సమస్యలు ఎన్ని ఉన్నా పట్టించుకోకుండా అధికారపార్టీ నాయకులు డబ్బు సంపాదనే ధ్యేయంగా దందాలు చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం మొత్తం అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల కోసమే పని చేయబోమని, ప్రజల కోసం పని చేస్తామని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# ప్రజల సౌకర్యం కొరకు తారురోడ్డు నిర్మాణం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రజల సౌకర్యం కొరకు మానవతా దృక్పథంతో ఎస్.ఐ. రఘుపతి, హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్‌లు తారు రోడ్డుకు సైడ్ మార్జిన్‌లు వేశారు. గుంటూరు బస్సులు నిలిచే ప్రాంతం విపరీతమైన రద్దీగా ఉంటుంది. రోడ్డు మార్జిన్‌లు అడుగున్నర క్రిందికి ఉండటంతో వాహన దారులు కింద పడుతున్నారు. ఎస్.ఐ. ఈ పరిస్థితిని గమనించి నేషనల్ హైవే డి.ఇ.తో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా తారురోడ్డు సరి చేయాలని కోరారు. దీనిపై స్పందించి తారురోడ్డును మార్జిన్‌లలో ఏర్పాటు చేశారు. ప్రజలు ఎస్.ఐ.రఘుపతిని, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్‌లను అభినందించారు.



## 'విరూపాక్ష' టీజర్‌కు పవర్‌స్టార్ ప్రశంస

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌ప, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది.. కార్తిక్ దండు దర్శకుడిగా బాపినీడు.బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంయుక్తా మీనన హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం ఏప్రిల్ 21న పాన్ ఇండియా మూవీగా రిలీజ్‌కు సన్నద్ధమవుతోంది.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారుఎ. ఈమూవీ టీజర్‌ను మార్చి 1న విడుదల చేస్తున్నారు. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా ఈ టీజర్‌ను వీక్షించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ఎంటైర్ యూనిట్‌కు ఆయన ప్రశంసలు అందించారు. సినిమా చాలా పెద్ద వజియం సాధించాలన్నారు. చిత్ర నిర్మాత



బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవచ్చిన బ్లాక్‌బసట్ మూవీ అత్తారింటికి దారేది హీరో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారు ఇపుడు మా మూవీ విరూపాక్ష ట్రైలర్‌నచూశారని అన్నారు. ఆయనకెంతో నచ్చిందన్నారు. ఈ టీజర్‌ను తొలిసారిగా ఆయనకు చూపించటం జరిగిందన్నారు. మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. అయననుంచి వచ్చిన ప్రశంసలు మాకెంతో ఎనర్జీని ఇచ్చాయన్నారు. ఇప్పటి వరకు తేజ్ చేసిన సినిమాలకు పూర్తిభిన్నమైన మూవీ అన్నారు. సరికొత్తగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 21న పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

## 'సూర్యాపేట్ జంక్షన్' ఐటమ్‌సాంగ్

యోగ లక్ష్మీ ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై అనిల్‌కుమార్ ఎన్.శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రానికి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈశ్వర్ హీరోగా నైనా సర్వార్ హీరోయిన్‌గా ఐటమ్‌సాంగ్ గర్ల్ పూజ అభిమన్యు సింగ్ విలన్‌గా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రం ఐటమ్ సాంగ్ సిసిసి కప్ విన్నర్స్ చేతులమీదుగా విడుదలైంది.. ఈ కార్యక్రమానికి సిసిసి టాలీవుడ్ టీం బాలీవుడ్ టీం సిసిసి అధ్యక్షుడు షకీల్,



ఈచిత్రం హీరో ఈశ్వర్, హీరోయిన్ నైన సర్వార్ ఐటమ్‌సాంగ్ గర్ల్ పూజా, హరిష్ పాల్గొన్నారు. హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, ఈచిత్రం త్వరలోరిలీజ్‌కు రెడీ అవుతోందన్నారు.. ప్రమోషన్స్ లో భాగంగా మ్యాచింగ్ సాంగ్ ఓన్ కంపోజ్‌లో రీల్ చేసి మా యోగ లక్ష్మీ ఆర్ట్స్ క్రియేషన్స్ సోషల్ మీడియా అకౌంట్‌కు టాగ్ చేయాలన్నారు. దానికంటే ముందు మా టీజర్‌ను వాళ్ల సోషల్‌మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేసి రిజిస్టర్ అవ్వాలన్నారు. అలా చేసిన టాప్ రీచ్ వచ్చిన వీడియోకి రూ.లక్ష నగదు బహుమతి , ఫస్ట్ బెస్ట్ రీల్ చేసిన 10 వీడియోస్‌కు ఒక్కొక్కరికి రూ.10 వేలు, సెకండ్ బెస్ట్ 10 రీల్స్‌కు ఒక్కొక్కరికి రూ.5వేలు ఇవ్వబడుతుందన్నారు. ఈ కాంటెస్ట్ రీల్స్‌ను 10 రోజులలోపు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో నైనా సర్వార్, పూజా తదితరులు పాల్గొన్నారు..

## 'సక్సెస్ వచ్చిన తర్వాతే అసలు లైఫ్ స్టార్ట్'


ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె.అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరుకల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు.ఈచిత్రానికి ఎస్వీకృష్ణారెడ్డి మాటలు కూడ రాశారు. మార్చి 3న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు. ఇదే వేదికపై ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ కుమారుడు పుట్టినరోజు వేడుక కేక్‌ను కట్‌చేశారు. చిత్ర దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ చూసిన ఇక్కడుననవారు వారు కొట్టిన చప్పట్లతో సినిమా విజయంపై మరింత విశ్వాసం పెరిగిందన్నారు. ఈచిత్రంలో విశేషాలు ఉన్నాయని అన్నారు. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తటానికి ప్రతి క్యారెక్టర్ రాసుకోవటం జరిగిందన్నారు. తెరపై పాత్రలు మిమ్మల్ని నవ్విస్తుంటే.. మీరు నవ్వుతూ ఉంటే చూడాలని నేను మార్చి 3వతేదీ కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగా ఆకట్టుకుందని అన్నారు. తరాలు మారొచ్చేమో కానీ, సినిమా అనేది నిరంతరం సాగే ప్రపంచమన్నారు. సినిమా అనేది ఒక పరుగు లాంటిదని పేర్కొన్నారు. భావాన్ని బట్టి యాక్షన్ సన్నివేశాన్ని బట్టి సంగీతం ఇవి ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు.. యూనిట్‌కు అల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో సోహైల్, విలక్షణ నటుడు అజయ్‌ఘోష్, సంతోషం అధినేత, నిర్మాత సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

## ముద్దుగుమ్మ కష్టం ఫలించింది

ఉర్ఫీ జావేద్.. సోషల్‌మీడియా ఫాలోవర్స్‌కు ఈమె గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. ఉచిత్ర, విచిత్ర కాస్ట్యూమ్స్, వేషధారణతో ఆమె అభిమానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుందనే సంగతి తెలిసిందే. అయితే ఈ కాస్ట్యూమ్స్ ధారణపై ప్రశంసలతోపాటు విమర్శలు వస్తుంటాయి.. అందుకేనేమో ఏకంగా అమ్మడికి ఇన్‌స్టాలో ఏకంగా 4.1 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. వెండితెర, బుల్లితెర, వెబ్‌సిరీస్‌ల్లో కన్పించకపోయినా ఆమెకు అనూహ్య ఫాలోయింగ్ ఉందంటే విశేషమే. ఇదిలా ఉంచితే , తాజాగా ఈభామ దేశంలోనే ప్రముఖ డిజైనర్ అబు జానీ సందీప్ భోస్లా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైంది.. ఇప్పటిదాకా విచిత్ర కాస్ట్యూమ్స్ ధరించి అభిమానులను



సంపాదించుకున్న ఉర్ఫీ ఇపుడు డీసెంట్ కాస్ట్యూమ్స్‌తో అందాల విందు వడ్డించనుంది. .తాజాగా బంగారు వర్ణంలో డిజైనర్‌తో ఆమె మెరుపులు చిందించిన ఫొటో ఒకటి ఇపుడు తెగవైరలవుతోంది.

## హాటీ విత్ హాట్‌డ్రెస్..

అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచిత మైన పేరు. 2014లో ఫగ్లీ సినిమాతో ఆమె బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత రెండేళ్ల గ్యాప్ తీసుకుని 2016-17లో రెండు చిత్రాల్లో నటించి మెప్పించారామె.. భరత్ అనే నేను.. సినిమాతో ఈ హాట్ బ్యూటీ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది.. తక్కువ కాలంలోనే ఎనలేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది.. తాజాగా ఆమె రెడ్‌కలర్ డ్రెస్‌మెరిస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈఫొటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు హాటీ విత్ హాట్‌డ్రెస్..అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరో వైపు ఇన్‌స్టా వేదికగానే 28.5 మిలియన్ల మంది ఫాలో వర్లు ఉన్నారు. ప్రియుడిని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.




## ప్రేమ, విధేయత కలిసినపుడు కుటుంబమే అన్నిటికంటే పెద్ద 'బలగం'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి , హన్షిత నిర్మిస్నుత్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈసినిమా సెన్సార్ కార్య క్రమాలను పూర్తిచేసుకుని, యు సర్టిఫికెట్ అందుకుంది.. ఇపుడు మేకర్స్ బలగం సినిమాను మార్చి 3న రిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశ్వారు. విజయ్ దేవరకొండ చేతుల మీదుగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ ఇపుడు సోషల్‌మీడియాలో అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈ



ట్రైలర్‌లో ముఖ్యంగా ఊరి వాతావరణం, కల్మషం లేని మనస్తత్వాలను చూపించారు. ఇక ఊరి మనుషులకు ఉండే పంతాలు, పట్టింపులను చక్కగా చూపించారు. హీరో హీరోయిననడుల ప్రేమకథ కూడ కొత్తగా కన్పిస్తోంది.. ఊరిలోని ఓ ఇంట్లో అశుభం జరిగితే, ఊరంతా ఎలా స్పందిస్తుంది.. బంధుగణం ఎలా ప్రవర్తిస్తుంది.. అంటూ ఈట్రైలర్‌లో ఎంతో చక్కగా చూపించారు.. మీరేమైనా మనుషులేనారా. ఇజ్జత్ పోతాంది కదరా.. వంటి డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.. ఈ ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడారు. ట్రైలర్ బాగుందన్నారు. యూనిట్‌కు కంగ్రాట్స్ అన్నారు. తెలంగాణ నేపథ్యాన్ని ఎంతో సహజంగా చూపించారని అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించినట్టు తెలిపారు. బలగం సినిమా అందరినీ కదిలిస్తుందని, కొత్తగా అన్పిస్తుందన్నారు. ఈచిత్రం మార్చి3న థియేటర్లలోకి రానుందని అన్నారు. ఈచిత్రంలో ప్రియదర్శి, కావ్యాకళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్నారు.

## 'భూతద్ధం భాస్కర్ నారాయణ'

విభిన్నమైన మంచి చిత్రాల్లో నటిస్తూ నటుడిగా తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శివ కందుకూరి.. ప్రసుత్తం ఒక ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకులను అలరించనున్నారు.. శివ



కందుకూరి హీరోగా రాశీ సింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాను స్నేహల్ జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. ఇదివరకే రిలీజైన మోషన్ పోస్టర్‌తో అంచనాలను పెంచింది ఈచిత్రం .. అలాగే ఈచిత్రం టీజర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈ టీజర్ మొదటి నుంచి చివరి వరకు ఆసక్తికరంగా సాగింది.. ఈసినిమాలో శివ కందుకూరి డిటెక్టివ్‌గా కన్పించనున్నారు. మంచి కథతో పాటు అద్భుతమైన విజువల్స్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ఈ టీజర్‌న ప్రెజెంట్ చేశారు. తాజాగా ఈచిత్రంన ఉంచి డప్పుకొట్టి చెప్పుకోనా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. ఈసినిమాకు విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఈచిత్రం మార్చి31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఉపేంద్ర 'కబ్జ' నుంచి మరోసాంగ్

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'కబ్జ'. పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ లెవల్‌లో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమా నుంచి రెండు పాటలు, టీజర్ విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ప్రేక్షకులు సినిమాను ఎపుడు చూద్దామా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ప్రమోషనల్ యాక్టివిటీస్ శరవేగంగా జరుగుతు న్నాయి. తాజాగా ఈ మూవీ మూడో పాటగా పల్లి పల్లి బెల్లంపల్లి.. అనే పాటను యూనిట్ విడుదల చేసింది.. తొలి పాటను హైదరాబాద్, రెండో పాటు చెన్నై,లో గ్రాండ్‌గా విడుదల చేశారు. మూడో పాటను దర్శకుడు, నిర్మాత ఆర్. చంద్రు తన హోం టౌన్ షిడ్ల గట్టలో విడుదల చేశారు. భారీ ఎత్తున ఈ వెంట్‌ను నిర్వహించి ఆడియెన్స్ సమక్షంలోనే ఈసాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్‌వుడ్



కింగ్ శివరాజ్‌కుమార్ చేతులమీదుగా పాట విడుదలైంది.. ఆరోగ్యశాఖ మంత్రి కె.సుధాకర్, మాజీ మంత్రి హెచ్ఎం. రెవన్న, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఆనంద్ పండిట్, కోప్రొడ్యూసర్ అలంకార్ పాండియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ పాట పక్కా మాస్ సాంగ్‌గా ఉంది. ఉపేంద్ర, తాన్యా హోప్ ఈపాటలో నర్తించారు. రవిబస్రూర్ సంగీతం అందించారు. ఈ పాటను తెలుగులో చంద్ర బోస్ రాశారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈసినిమాలో తాను కూడ భాగం అయినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ మూవీ కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ, ఈమూవీకి రవి బస్రూర్ రియల్ హీరో అన్నారు. మాస్, క్లాస్, మెలోడీలతో అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. అలాగే ఆర్.చంద్రు ఈసినిమాతో ఓ ఫెస్టివల్‌ను క్రియేట్ చేశారని అన్నారు. ఇప్పటి వరకు చంద్రు ఎక్కడా కథనురివీల్ చేయలేదని, అదే సినిమాకు మెయిన్ హైలెట్ అన్నారు. శ్రియశరణ్ తదితరులు మాట్లాడారు.

## 'సామజవరగమన' గ్లింప్స్ విడుదల

హీరో శ్రీవిష్ణు మొదటి నుంచి విభిన్నమైన జోనర్‌లతో అలరిస్తూ ఉన్నారు. అయితే శ్రీవిష్ణు బిగ్గెస్ట్ స్ట్రెంత్ కామెడీ.. చాలా కాలం తర్వాత వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో సామజవరగమన అనే హోల్సమ్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు శ్రీవిష్ణు.. అనిల్ సుంకర



సగర్వంగా సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈసి నిమా లో శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోం ది.. శ్రీ విష్ణుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, సామజవరగమన మేకర్స్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేశ్వారు.. వీడియో ఆహ్లాదకరమైన సంగీతంతో ప్రారంభమవుతుం ది.. తన గర్ల్ ఫ్రెండ్ వివాహం చేసుకోవాలని సిద్ధపడిన శ్రీవిష్ణు కు ఒక సమస్య ఎదురవు తోంది.. సామజవరగమన యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన పూర్తిఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని గ్లింప్స్ గ్యారెంటీ ఇస్తుంది. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్ చాలా బాగుంది.. చాలా మంది కమెడియన్స్ ఉండటం వల్ల సినిమాలో తగినంత ఎంటర్ టైన్‌మెంట్ ఉంటుందని భరోసా ఇస్తోంది.. రామ్ అబ్బరాజు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుతో ముందుకు వచ్చారు.. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈసినిమా ఈ ఏడాది వేసవిలో విడుదల కానుంది..

## నా వల్ల 10మందికి మంచి జరిగితే అదేచాలు: ఆలీ

ప్రముఖ నటుడు, ఎపి సమాచారశాఖ ముఖ్యసలహాదారు ఆలీ మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిన కార్యక్రమలో గెస్ట్‌గా వెళ్లటం జరిగిందని, అక్కడ మన తెలుగువారంతా ఒకేమాట మీద ఉంటూ ఎంతో మందికి సాయం చేయటం నా కళ్లారా చూశానని అన్నారు. అపుడు అక్కడున్న తెలుగువారు విష్ణురెడ్డి, శశి కొలికండతో మాట్లాడానని, ఇంత మంచి పనిచేస్తున్నారు కదా అదే మన తెలుగువారికి చేయొచ్చు కదా అని



అన్నానని పేర్కొన్నారు. అందుకు వారు సరే అన్నారని, అయితే దాదాపు 60 మందికి పూఐగా వచ్చి ఎలా సాయం చేయాలని అడిగారని అన్నారు. అపుడు నేను కొన్ని సలహాలు ఇచ్చానని, కట్‌చేస్తే 9 నెలల తర్వాత ఆర్వేన్సిస్ ఎండి, సిఇఒ శశిగారు కంపెనీకి సంబంధించి ఆస్ట్రేలియన్ బ్రూస్ మ్యాన్‌ఫీల్డ్ ఇండియాకు తీసుకుని వచ్చారన్నారు. బాగా చదువుకుని ప్రతిభ ఉండి డబ్బులేక ఇబ్బంది పడే ఎంతోమందికి సాయం చేయటానికి ఇక్కడకు వచ్చారన్నారు. నావల్ల ఒక పది కుటుంబాలకు మంచి జరిగినా పర్వాలేదని అన్పించిందన్నారు. అందుకే ఆర్వేన్సీస్ కంపెనీకి ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయటానికి మీ ముందుకు వచ్చానని అన్నారు. కార్యక్రమంలో ఆర్వేన్సిస్ సిఇఒ డైరెక్టర్ శశిధర్ కొలికండ మాట్లాడుతూ మా టీం అంతా మార్చి, 3,4 తేదీల్లో వైజాగ్‌లో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ బిజినెస్ సమ్మిట్‌కు హాజరవుతున్నామని తెలిపారు. బ్రూస్ మాట్లాడుతూ, ఆలీగారి వంటివారు మా కంపెనీకి అండగా నిలబడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్వేన్సిస్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సుకన్య కంభంపాటి తదితరులుపాల్గొన్నారు.

# రిమోట్ ఎవరి చేతిలో ఉందో అందరికి తెలుసు: ప్రధాని మోడీ

## అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చిన మల్లికార్జున ఖర్గే


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: **కర్ణాటకలో క్రమంగా ఎన్నికల వేడి పుంజుకుంటోంది. ఏప్రిల్‌లో ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.** మే నెల కల్లా అక్కడ కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు బిజెపి అప్పుడే కారా ్యచరణను మొదలు పెట్టింది. ప్రధాని మోడీ నిన్న కర్ణాటకలో పర్యటించారు. బెలగావిలో ఆయన రైతులకు రూ.16 వేల కోట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కర్ణాటకను కాంగ్రెస్ చాలా ద్వేషిస్తోందనే విషయాన్ని రాష్ట్ర ప్రజలకు గుర్తు చేయాలనుకుంటున్నానని కర్ణాటక కీలక నేతలను ఆ పార్టీ ముందు నుంచి కూడా అవమానిస్తోందని మోడీ చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్‌లో పెద్ద నాయకుడైన మల్లికార్జున ఖర్గేను కేవలం పేరుకే పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేశారని, పార్టీ రిమోట్ ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసని అన్నారు. ఒక కుటుంబం చేతాలో కాంగ్రెస్ నాయకత్వం ఉందని ఇటీవల రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో కూడా ఆ కుటుంబం ఖర్గేను అవమానించిందని చెప్పారు. ప్రజలకు ఖర్గే ఎన్నో విధాలుగా సేవ చేశారని సీనియర్ నేత అయిన ఖర్గేను అలా అవమానించడం తనకు కూడా బాధ కలిగించిందని అన్నారు. మరోవైపు మోడీ వ్యాఖ్యలపై ఖర్గే అదే స్థాయిలో సమాధానం ఇచ్చారు. ఏ గొడుగు కింద మీ బెస్ట్ ఫ్రెండ్ దేశంలో ఆకాశం నుంచి పాతాళం వరకు లూటీ చేశారని ప్రశ్నించారు. అదానీ మీద జాయింట్ పార ్లమెంటరీ కమిటీ ఎప్పుడు వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం నుంచి కంపెనీ రాజ్‌ను



తరిమికొట్టి, స్వాతంత్ర్యాన్ని సాధించిన ఘనత కాంగ్రెస్‌దని మళ్లీ కంపెనీ రాజ్‌ను దేశంలోకి అను మతించబోమని అన్నారు.

# మార్చి 3న పంజాబ్ బడ్జెట్ సమావేశానికి

## గవర్నర్ ఆమోదం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: పంజాబ్‌ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను మార్చి3న ప్రారంభించేందుకు ఆమోదం తెలిపినట్లు గవర్నర్ బన్వరిలాల్‌పురోహిత్ తరపున సుప్రీంకోర్టుకు తెలిపారు. ఆప్ ప్రభుత్వం, గవర్నర్ మధ్య నడుస్తున్న వివాదంలో బడ్జెట్ సమావేశాలకు తేదీలను ఆమోదించడంలేదన్న వాదనపై సుప్రీంకోర్టులో ఆప్ పిటిషన్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు గవర్నర్ స్పందించాలనికోరింది. దీనిపై తాము మార్చి 3న బడ్జెట్ సమావేశాలనిర్వహణకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. సమయానుకూలంగా ఎప్పటికప్పుడు గవర్నర్ కోరిన సమాచారాన్ని అందించామని, అయినా కూడా బడ్జెట్‌సమావేశాల తేదీలను తిరస్కరిస్తున్నారని పంజాబ్‌లోని భగవంత్‌సింగ్ మాన్‌ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా అసెంబ్లీ నిర్వహణకు కేబినెట్ ఆమోదించిన సిఫారసులప్రకారమే నడుస్తున్నటున లవివరించింది. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా గవర్నర్ తరపున హాజరయ్యారు. చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న బెంచ్‌కు ఈ పిటిషన్ విచారణఖు వచ్చింది. గవర్నర్ ఇప్పటికే బడ్జెట్ సమావేశాల తేదీకి ఆమోదం తెలిపి నందున పంజాబ్ ప్రభుత్వం పిటిషన్ చెల్లనేరదని వాదిం చారు. ఇపుడు సమ స్య అనేదే లేదని మెహతా చెప్పారు. బెంచ్‌పై జస్టిస్ పిఎస్ నరసింహ కూడా న్యాయమూర్తిగా వ్యవ హరించారు. పంజాబ్ గవర్నర్ బన్వారి లాల్‌పురోహిత్; ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌లమధ్య వివాదం రానురాను పెద్దదిగా మారుతోంది. గత వారంలోనే పురోహిత్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం నిర్వహించేందుకు తొందర అవసరం లేదని, హడావిడి అవసరంలేదని చెపుతూ రాజ్‌భవన్‌నుంచి వచ్చిన లేఖకు కించపరిచేవిధంగా స్పందన ఇవ్వడాన్ని తప్పుపట్టారు. ఈనెల 13వ తేదీ గవర్నర్ పురోహిత్ మాన్‌కు లేఖరాసి 36 ప్రభుత్వ స్కూళ్ల ప్రిన్సిపాళ్లను శిక్షణా కార్యక్రమానికి ఎంపికచేసిన విధానాన్ని తెలియజేయాలనివివరించారు. సింగపూర్ శిక్షణా తరగతులకు ఎలా పంపించారని ఆయన ప్రశ్నించారు. అప్పటినుంచి ఇరువురిమధ్య ఢిల్లీ తరహాలోనే వివాదంనడుస్తోంది. బడ్జెట్ సమావేశాలను మార్చి 3న నిర్వహించేందుకు పంజాబ్‌కేబినెట్‌నిర్ణయించింది. గవర్నర్‌కు కేబినెట్‌నిర్ణయాలను పంపించి ఆమోదించాలని అభ్యర్థించింది.

# స్కూల్ ఫీజు ఏడాదికి రూ.1.34 కోట్లు!

## స్విట్జర్లాండ్ స్కూలులో ఫీజులు ప్రపంచంలోనే ఎక్కువ

**స్విట్జర్లాండ్ , ఫిబ్రవరి 28:** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల గురించి వింటుంటే మధ్యతరగతి కుటుంబాలలో ఆందోళన కనిపిస్తుంటుంది. అంతలేసి ఫీజులు ఎలా కట్టాలనే టెన్షన్‌తో సదరు స్కూళ్లలో పిల్లలను చేర్పించేందుకు వెనకాడుతుంటారు. ఓ మోస్తరు ఉన్నత వర్గానికి చెందిన వారికి ఈ ఫీజుల టెన్షన్లు ఉండవు. అయితే అలాంటి వారు కూడా టెన్షన్ పడే రేంజ్‌లో ఫీజులు వసూలు చేసే స్కూళ్లు ఉన్నాయి. ఏటా ఫీజు కింద రూ.కోట్లలో వసూలు చేసే స్కూళ్లు ప్రపంచంలో చాలానే ఉన్నాయి. మరీ పాఠశాల విద్యకు రూ.కోటి ఫీజు ఏంటని అనుకుంటున్నారా, అయితే ఈ స్కూళ్ల వివరాలు తెలుసుకోవాల్సిందే. స్విట్జర్లాండ్‌లోని బ్యూ సోలీల్ ఆల్పైన్ కాలేజీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్కూలు. ఇందులో సుమారు 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ స్కూలులో తమ పిల్లలకు సీటు కోసం 50 దేశాలకు చెందిన సంపన్నులు ప్రయత్నిస్తుంటారు. ఫీజు విషయానికి వస్తే ఏడాదికి రూ.1.50 లక్షల స్విస్ ఫ్రాంక్స్. మన రూపాయల్లో చెప్పాలంటే రూ.1.34 కోట్లు. అక్షరాలా కోటి ముప్పై నాలుగు లక్షల రూపాయలు మాత్రమేనట. స్విట్జర్లాండ్‌లోనే ఉన్న అత్యంత ఖరీదైన మరో స్కూలు లే రోసీ ఇన్‌స్టిట్యూట్. 65 దేశాలలోని సంపన్న కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు ఈ స్కూలులో తమ పిల్లలను చదివించాలని చూస్తుంటారు. సీటు కోసం శాయశక్తులా ప్రయత్నిస్తారు. ఈ స్కూలులో సుమారు 430 మంది విద్యార్థులు ఏటా రూ.1.1 కోట్లు చెల్లించి చదువు కొంటున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని హర్ట్‌వుడ్ హౌస్‌స్కూల్ కూడా అత్యంత ఖరీదైన స్కూళ్ల జాబితాకు చెందినదే. ఇందులో చదవాలంటే భారీ మొత్తం ఫీజుగా చెల్లించాలి. అలాగని డబ్బుకు కొదవలేని కుటుంబాలకు చెందిన పిల్లలు అందరికీ ఇందులో సీటు దొరకదు. ముందుగా ఇంటర్వ్యూ పెట్టి, విద్యార్థి ప్రతిభను అంచనావేస్తారు. తమ స్కూలు ప్రమాణాలకు సరిపోతారని నమ్మకం కలిగితేనే అడ్మిషన్ ఇస్తారు. ఇక ఈ స్కూలు ఫీజు ఏడాదికి రూ.25 లక్షలు మాత్రమే. ఖరీదైన స్కూళ్ల జాబితాలోని మరో స్కూలు పేరు థింక్ గ్లోబల్ స్కూలు. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో ఉంది పాఠశాల. ఇందులో చేరిన విద్యార్థులు నాలుగు దేశాలు తిరిగి, ఆయా దేశాల్లో విద్యాభ్యాసం చేయాల్సి ఉంటుంది. ఈ స్కూల్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థి నుంచి ఫీజు రూపంలో ఏటా రూ.77 లక్షలను యాజమాన్యం వసూలు చేస్తుంది.



# మేఘాలయలో భూకంపం

**షిల్లాంగ్, ఫిబ్రవరి 28:** టర్కీ, సిరియాలో భారీ భూకంపాలు సంభవించిన తర్వాత మనదేశంలోనూ ఈ ప్రమాదాలు జరుగుతాయని భూగర్భ శాస్త్ర నిపుణులు హెచ్చరించిన విషయం విదితమే. వీటిని నిజం చేస్తూ ఉత్తర భారతంలో అక్కడక్కడ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. తాజాగా మేఘాలయలో భూకంపం వచ్చింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. భూకంపం రావడంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలతో ఇళ్లలో నుంచి బటయకు పరుగులు తీశారు. అయితే ఈ భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కాగా గతంలోనూ మేఘాలయలో భూకంపాలు వచ్చాయి. మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో 3.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో షిల్లాంగ్ వాసులు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. షిల్లాంగ్ ప్రాంతానికి ఆగ్నేయం దిశలో రెండు కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నిక్షిప్తమై ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంపం లోతు 10 కిలోమీటర్ల మేర ఉందని పేర్కొంది.

# తాలిబన్ల చేతిలో ఐసిస్ టాప్ కమాండర్ల హతం

**కాబూల్, ఫిబ్రవరి 28:** ఆఫ్ఘనిస్తాన్‌రాజధాని కాబూల్‌లో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో కరడుగట్టిన ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన ఇద్దరు టాప్ కమాండర్లను హతమార్చినట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. హతుల్లో ఒకరైన ఖారీ ఫతే ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్ ఇంటెలిజెన్స్ చీఫ్, మాజీ మంత్రి అని తాలిబన్ అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ఘనిస్తాన్ అనుబంధ సంస్థే ఐఎస్‌కెపి. ఇది తాలిబన్లకు బద్ధ విరోధి. ఖారీ ఫతే ఐఎస్‌కెపి ప్రధాన వ్యూహకర్త అని, కాబూల్‌లోని రష్యా, పాకిస్థాన్, చైనా దౌత్య కార్యాలయాలు అనేక దాడులకు అతడు ప్లాన్ చేసినట్లు ముజాహిద్ పేర్కొన్నారు. అలాగే, ఎన్‌కౌంటర్‌లో మరణించిన మరో ఉగ్రవాదిని ఎజాజ్ అహ్మద్ అహంగర్‌గా గుర్తించారు. అతడు ఇస్లామిక్ స్టేట్ హింద్ ప్రావిన్స్ దక్షిణ ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐఎస్‌కెపి సీనియర్ నాయకుడు. అబు ఉస్మాన్ అల్ కశ్మీరీగా చిరపరిచితుడైన అహంగర్‌ను భారత ప్రభుత్వం ఏ ఏడాది జనవరిలో ఉగ్రవాదిగా ప్రకటించింది. శ్రీనగర్‌లో పుట్టిన అహంగర్ ఉగ్రకార్యకలాపాలకు గాను రెండు దశాబ్దాలుగా జమ్ముకాశ్మీర్‌లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. మార్చి 2020లో కాబూల్‌లోని గురుద్వారా కార్ట్ ఇ పర్వాన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడికి అహంగర్ ప్రధాన సూత్రధారిగా ఆఫ ్ఘనిస్తాన్ ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఆ ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డు సహా 24 మంది మరణించారు. అతడికి అల్ ఖైదా, ఇతర ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది.



# పండిట్‌ను హత్యచేసిన మిలిటెంట్ హతం

## మరో ఉగ్రవాదినిసైతం మట్టుబెట్టిన పోలీసులు

**శ్రీనగర్, ఫిబ్రవరి 28:** పుల్వామాలోని అచన్ ప్రాంతంలో సంజయ్‌శర్మ అనే కాశ్మీరీ పండిట్‌ను హత్యచేసిన మిలిటెంట్‌ను జమ్ముకాశ్మీర్ పోలీసులు హతమార్చారు. ఆతనితోపాటు మరో మిలిటెంట్‌కూడా హతమయ్యాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీజవాను చనిపోగా మరో జవానుకు తీవ్రస్థాయి గాయాలయ్యాయి. అర్థరాత్రి జరిగిన ఆపరేషన్‌లో పండిట్‌ను కాల్చివేసిన ఉగ్రవాదితో పాటు మరొకడిని కూడామట్టుపెట్టారు. సంఘటన ప్రాంతం నుంచి కీలక ఆధారాలు ఆయుధాలు, ఆయుధ సామగ్రిని రికవరీచేసినట్లు తెలిపారు. మరింతగా ముమ్మర గాలింపుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అర్థరాత్రిచనిపోయిన మిలిటెంట్‌ను అక్విబ్ ముస్తాఖ్ భట్ అని తేల్చారు. పుల్వామా ప్రాంతానికి చెందిన ఏ కేటగిరీ మిలిటెంట్ అని పోలీసులు వెల్లడించారు. తొలినాళ్లలో హిజ్‌బుల్‌ముజాహిదీన్ ఉగ్రవాదసంస్థకుపనిచేసిన భట్ ఆ తర్వాత ప్రతిఘటన వేదిక రెసిస్టెంట్‌ఫ్రంట్‌కు పనిచేస్తున్నాడు. బ్యాంకు సెక్యూరిటీ గార్డు సంజయ్ శర్మను హత్యచేసిన మిలిటెంట్‌ను హతమార్చినట్లు అదనపు డైరెక్టర్‌జనరల్ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ మిలిటెంట్‌ను పుల్వామాలోని అవంతిపోరా ప్రాంతం లోని పడగాంవ్‌పోరా వద్ద ట్రాప్‌చేసారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగానే ఒక సైనికుడు చనిపోయాడన్నారు.

# ముంబైలోకి ప్రవేశించిన డేంజర్ మాన్

## పోలీసుల హై అలర్ట్



**ముంబై, ఫిబ్రవరి 28:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఎన్ఐఎ హై అలర్ట్ ప్రకటించింది. పోలీసులు సహా మహారాష్ట్రలోని అన్ని దర్యాప్తు సంస్థలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మెయిల్స్ పంపింది. ఇండోర్‌కు చెందిన ఓ ప్రమాదకర వ్యక్తి ముంబైలోకి ప్రవేశించాడని, అతడు చైనా, పాకిస్థాన్, హాంకాంగ్‌లో శిక్షణ తీసుకుని వచ్చాడని హెచ్చరించింది. ఈ డేంజర్ మ్యాన్ పేరు సర్ఫరాజ్ మిమాన్, ఇతనికి సంబంధించిన ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ కాపీలను ఎన్ఐఎ అన్ని దర్యాప్తు సంస్థలకు పంపింది. కొద్ది రోజుల క్రితం ఓ గుర్తు తెలియని వ్యక్తి సర్ఫరాజ్ మిమాన్ గురించి ఎన్ఐఎకు మెయిల్ చేసి అప్రమత్తం చేశాడు. దీంతో సర్ఫరాజ్‌ను అరెస్టు చేసేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు రంగంలోకి అతని కోసం గాలిస్తున్నాయి. రెండు రోజుల క్రితమే ఫిబ్రవరి 25న ఢిల్లీ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. వీరు ఆయుధాల శిక్షణ తీసుకునేందుకు పాకిస్థాన్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా గుర్తించి చాకచక్యంగా అరెస్టు చేశారు. ఇద్దరిలో ఒకరు థానే వెస్ట్‌కుచెందిన ముబారక్ ఖాక్ కాగా, మరొకరు తమిళనాడుకు చెందిన అబ్దుల్లా అని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

# అమెరికా 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో జోబైడెన్: జిల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** అమెరికా అధ్యక్షుడి జో బైడెన్ మరోసారి 2024 ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నారని అమెరికన్లు తెలుసుకోవాలని ఆయన సతీమణి, ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్ వెల్లడించారు. తాను కూడా దానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నమీబియా, కెన్యా పర్యటనలు ముగించుకొన్న తర్వాత ఆమె ఓ సంస్థతో మాట్లాడుతూ వయోభారం కారణాలతో 2024 ఎన్నికల బరి నుంచి బైడెన్ వైదొలగుతారనే ప్రచారాన్ని జిల్ కొట్టి పారేశారు. బైడెన్ త్వరలోనే తన ప్రచార కార్యక్రమాల వివరాలు వెల్లడిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. తాను కూడా దానికి మద్దతుగా నిలుస్తానని వెల్లడించారు. వాస్తవానికి ఆమె తన పర్యటన సమయంలో అసోసియేటెడ్ ప్రెస్ వద్ద ఈ అంశంపై మరింత గట్టిగా మాట్లాడారు. బైడెన్ పోలీ అంశంపై ప్రశ్నించగా, అధ్యక్షుడు ఇప్పటికే చాలా సార్లు ఈ అంశాన్ని వెల్లడించారు. ఇక నమ్మడం అనేది మీ ఇష్టం అని పేర్కొన్నారు. వాస్తవానికి డెమొక్రాటిక్ పార్టీ సభ్యుల మధ్యలోనే జో బైడెన్ 2024లో మళ్లీ బరిలో నిలవడంపై చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే అత్యంత వృద్ధ అధ్యక్షుడిగా నిలిచిన ఆయనకు ఓటర్లు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. జో బైడెన్ స్వయంగా చాలా సార్లు తిరిగి ఎన్నికల బరిలో నిలవాలన్న కోరికను వ్యక్తం చేశారు. తన వయసుపై వచ్చిన ప్రశ్నలను ఆయన తోసిపుచ్చారు. కాకపోతే జో బైడెన్ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. 2023 ఆరంభంలో తన అభ్యర్థిత్వంపై నిర్ణయం ప్రకటిస్తానని గత నవంబర్‌లో వెల్లడించారు. ఇప్పటి వరకు ఆయన్ను పెద్దగా సవాల్‌చేసే వ్యక్తి డెమొక్రాట్లలో ఎవరూ తెరపైకి రాలేదు. దీంతో తాపీగా అభ్యర్థిత్వం ప్రకటిద్దామన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. ఈ యేడాది మొదట్లో రహస్య పత్రాల వివాదంలో ఆయన చిక్కుకున్నారు. ఆ తర్వాత విదేశీ వ్యవహారాలతో బిజీగా గడిపారు. మార్చి లేదా ఏప్రిల్‌లో ఆయన ప్రకటన వెలువడవచ్చని భావిస్తున్నారు. జో బైడెన్ బరిలోకి నిలిచే విషయంలో నిర్ణయాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల్లో జిల్ కూడా ఒకరు. ఇప్పటి వరకు బైడెన్ తన ప్రచార మేనేజర్లను కానీ, ప్రచార ప్రధాన కార్యాలయాన్ని కానీ ఏర్పాటు చేయలేదు. ఎన్నికల్లో బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. రెండోసారి పదవీకాలం పూర్తి చేసేనాటికి 86యేళ్లకు చేరుకోనున్నారు.






# రెండున్నరేళ్ల తర్వాత మాస్క్ రూల్స్‌ను ఎత్తేసిన హాంకాంగ్

హాంకాంగ్, ఫిబ్రవరి 28: కరోనా కేసులు గుర్తించిన కొత్తలో తీసుకొచ్చిన రూల్‌ను హాంకాంగ్ ప్రభుత్వం మంగళవారం దాకా అమలు చేస్తూనే ఉంది. వైరస్ ప్రభావం తగ్గినా, కేసులు పెద్దగా నమోదు కాకున్నా ఆ రూల్‌ను మాత్రం ఎత్తేయలేదు. అలాంటిది టూరిస్టుల రాకపై ప్రభావం చూపుతోందనే ఉద్దేశంతో తాజాగా ఆ రూల్‌కు స్వస్తి చెప్పింది. కరోనా మాస్క్ కంపల్సరీ రూల్. దేశంలో వైరస్ కేసులు గుర్తించిన కొత్తలో 2020 జులై 29న హాంకాంగ్ ప్రభుత్వం మాస్క్ పెట్టుకోవడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇంటా బయటా మాస్క్ పెట్టుకోవాల్సిందేనని, మాస్క్ లేకుండా కనిపిస్తే ఫైన్ విధించడంతో పాటు జైలుకు కూడా వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. రూల్ ఉల్లంఘించిన వారిని పోలీసులు పట్టుకుని జరిమానా కింద 10వేలు హాంకాంగ్ డాలర్ల (రూ.1.05 లక్షలు)ను వసూలు చేశారు. దేశవ్యాప్తంగా రోజూ దాదాపు 5వేల మందికి ఫైన్ విధించినట్లు పోలీసులు తెలిపారు. 2020లో అమల్లోకి వచ్చిన ఈ రూల్ మంగళవారం ఫిబ్రవరి 28 వరకూ అంటే మొత్తం 945 రోజుల పాటు ప్రభుత్వం అమలు చేసింది. ప్రపంచంలోనే ఎక్కువ రోజుల పాటు మాస్క్ మాండేటరీ రూల్‌ను అమలు చేసిన దేశంగా నిలిచింది. కాగా బుధవారం నుంచి ఈ రూల్‌ను ఎత్తేస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. వైరస్ తీవ్రత దాదాపు పూర్తిగా తగ్గిపోవడంతో పాటు టూరిస్టులను ఆకర్షించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బుధవారం నుంచి మాస్క్ పెట్టుకోవడం తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. దీంతో హాంకాంగ్ పౌరులతో పాటు ఆ దేశానికి వెళ్లే టూరిస్టులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

# 67.98 కోట్లకుపెరిగిన ప్రపంచదేశాల వైరస్‌కేసులు

## 67.99 లక్షలకు చేరుకున్న కరోనా మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు వెలుగులోకి వస్తుండటంతో ప్రజల్లో మరింత భయాలు పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 67.98 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.99 లక్షలమంది చనిపోయారు. మరో 40,509 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 24.62 కోట్లకుపైగా ఉంటే వారిలో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.45 కోట్లమందికికరోనాసోకి 16.11 లక్షలమంది చనిపోయారు. మరో 7752 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.97కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,501 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణాసియా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,186 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,579 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,220 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లవరకూ కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,612 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

# టీచర్‌పై స్టూడెంట్ దాడి

**ఫ్లోరిడా, ఫిబ్రవరి 28:** విడియోగేమ్ ఆడుతుంటే డిస్టర్బ్ చేసిందని, తన విడియో గేమ్ లాక్కుందని ఓ స్టూడెంట్ తన టీచర్‌పైనే దాడి చేశారు. క్లాసులో నుంచి బయటికి వెళుతున్న టీచర్‌వైపు పరుగెత్తుకెళ్లి ఆమెను నెట్టిపడేశాడు. ఆపై పిడిగుద్దులు కురిపించాడు. మిగతా స్టాఫ్ ఆపేందుకు ప్రయత్నించినా వినకుండా కాలితో తన్నాడు. అమెరికా లోని ఫోరిడాలో జరిగిందీ దారుణం. ఫ్లోరిడాలోని మటాంజస్ హైస్కూల్‌లో జరిగిన ఈ ఘటన మొత్తం సిసిటివి కెమెరాలో రికార్డ యింది. విడియోలో బాధిత టీచర్ నడుచుకుంటూ వెళుతుండగా, వెనక వైపు నుంచి పరుగెత్తుకొచ్చిన ఓ స్టూడెంట్ బలంగా నెట్టాడు. దీంతో ఈ టీచర్ ఎగిరి కిందపడింది. తలకు గాయం కావడంతో స్పృహ కోల్పోయింది. అయినా ఆమెపై పిడిగుద్దులు కురిపించాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 168

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,86,371

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 168కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,371కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,343 మంది కోలుకోగా 2257మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,771కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,595కి చేరగా,79,88,994 మంది వరకు కోలుకున్నారు.

# రద్దీజంక్షన్‌లో కత్తులతో దాడిచేసి యువకుడి హత్య

**బెంగళూరు, ఫిబ్రవరి 28:** రాష్ట్రంలోని బీదర్‌జిల్లా త్రిపుర్‌నాథ్‌గ్రామంలో అత్యంత రద్దీగా ఉన్న రోడ్డుపై పట్టపగలు నలుగురు వ్యక్తులు 26 ఏళ్ల యువకుడిని కత్తులతో పొడిచి హత్యచేసారు. ఈ సంఘటనతో ఆప్రాంతం మొత్తం తీవ్ర భయాందోళనలకు లోనయింది. ఐదుగురు వ్యక్తులు కత్తులు, ఇతర పదునైన ఆయుధాలతో ఆనంద్‌ఫూలే అనే యువకుడిని బిజీగా ఉన్న జంక్షన్‌లోనే లాగి కిందపడేసి పొడిచి హత్యచేసారు. పాతకక్షల ప్రతీకారంగానే ఈ హత్యచేసినట్లు పోలీసులు చెపుతున్నారు. గతంలో ఇద్దరిమధ్య కుట్రలు, వివాదాలు ఉన్నాయని, వీటికి ప్రతీకారంతోనే ఈ హత్యజరిగినట్లుగా భావిస్తున్నారు. హంతకులు సంఘటన జరిగిన వెనువెంటనే అక్కడినుంచి పరారయ్యారని, ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి వారికోసం గాలిస్తున్నట్లు ఎస్‌ఫి వివరించారు. తీవ్ర గాయాలతో రక్తమోడుతున్న ఫూలేను ఉమర్గా ఆసుపత్రికి తరలించారని, మార్గమధ్యంలోనే చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. పూలే స్నేహితుడికి కూడా ఈ దాడిలో గాయాలయ్యాయని, బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నట్లు వివరించారు.పూలే స్నేహితుడు ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడిని గుర్తించామని, ఆతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు వేటాడుతున్నట్లు సీనియర్ ఎస్‌పి వెల్లడించారు.

# ఫిలిప్పీన్స్‌లో ఉల్లిసంక్షోభం - కిలో రూ.1200 పలుకుతున్న ధరలు

**మనీలా, ఫిబ్రవరి 28:** ఫిలిప్పీన్స్‌లో ఉల్లి సంక్షోభం నెలకొంది. భారత కరెన్సీలో కిలో ఉల్లి 1200 రూపాయలవరకూ పలుకుతోంది. చికెన్, మటన్, పోర్క్ వంటి మాంస ఉత్పత్తులకంటే ఉల్లిదరల ఘాటు ఎక్కువగా ఉంది. రెస్టారెంట్లు, రెసిపీలనుంచి ఉల్లి మాయమైంది. సాధారణప్రజలు ఉల్లిని సుమారుగా పక్కన ెపెట్టేసారు. పిలిప్పీన్స్‌లో ద్రవ్యోల్బణం 14 ఏళ్ల గరిష్టానికి చేరడంతో ఉల్లిధరలు కూడా సామాన్యులకు చుక్కలుచూపిస్తున్నాయి.



క్యాండీరోసా అనే మహిళ మాట్లాడుతూ మార్కెట్‌కు వెళితే అక్కడ చిన్న ఉల్లిపాయలు కనిపిం చాయి. ఒక్కొటి రూ.120కి అమ్ముతామనిచెప్పారు. అంతధరపెట్టికొనలేక మానుకున్నట్లు తెలిపింది. ఇపుడున్న డిమాండ్‌ను సొమ్ముచేసుకునేందుకు ఉల్లి రైతులు తమ వంతుప్రయత్నాలుచేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉల్లిపంట ఎదగక ముందే వాటిని తవ్వి అమ్మకానికి తీసుకొస్తున్నారు. మరోవైపు ఫిలిప్పీన్స్ ప్రభుత్వం కూడా చర్యలకు ఉపక్రమించింది. డిమాండ్‌కు సరిపడే సరఫరా ఉండేలా విదేశాలనుంచి 21 వేల టన్నుల ఉల్లి దిగుమతికి పచ్చజెండా ఊపింది. పెద్ద ఎత్తున ఉల్లిని నిల్వచేస్తున్న వ్యాపారుల గోదాములపై ఆకస్మిక దాడులుచేస్తున్నారు. ఇటీవల మద్య ఆసియా దేశాలనుంచి మనీలాకు వచ్చిన ఓ విమానంలో ఉల్లిపాయల బస్తాలను ఎయిర్‌పోర్టు అధికారులు స్వాధీనంచేసుకున్నారు. అక్రమంగా వీటిని దేశానికి తెచ్చినట్లు గుర్తించారు. ఒక్కో ఫిలిప్పీన్స్ పౌరుడు ఏడాదికి సగటున 2.34 కిలోల ఉల్లి వినియోగిస్తారు. ప్రస్తుతం దేశంలో ఉల్లిదిగుబడి తగ్గిపోవడంతో ఉల్లికి కటకట ఏర్పడింది. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు వ్యవసాయ మంత్రి ఫెర్డినాండ్ మార్కోస్ ఉపాధిలో నాలుగింట ఒక వంతు వాటాను కలిగి ఉన్నప్పటికీ స్థూల దేశీయోత్పత్తిలో కేవలం పదిశాతంమాత్రమే ఉందన్నారు.

# అత్యవసర 22ఎ జిఓతో తంటాలు!

## అటు టిటిడి, ఇటు రిజిస్ట్రేషన్‌శాఖకు తలనొప్పి

## - ప్రజాసంఘాల నిరసనలతో జిఓ ఉపసంహరణ దిశగా చర్యలు

**తిరుపతి,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం"అనే విధంగా తిరుపతి ప్రజలకు తిరుమల తిరుపతి దేవస్థానం,రాష్ట్రదేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో 22ఎ (1)(సి) జిఓ పరిణమించింది. ఈ జిఓ అమలుపై చకచకా టిటిడి అధికారులు చర్యలు తీసుకోవడం, దాన్ని ఆచరణలో తీసుకురావడంలో తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు పావులు కదిపి రిజిస్ట్రేషన్‌లు ఆపేయడంతో తిరుపతి వాసులు తంటాలు పడ్డారు. చివరకు ఈ వ్యవహారంపై విపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు నిరసనలు తెలపడంతో మంగళవారం మధ్యాహ్నానికి జిఓ 22ఎను వెనక్కుతీసుకుంటున్నట్లు టిటిడి ప్రకటించింది. అంతేగాక ఈ జిఓపై విపక్షాల వ్యాఖ్యలు ఖండిస్తూ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి స్వయంగా రాష్ట్రప్రభుత్వం, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, టిటిడి అధికారులతో సంప్రదించి ప్రజలకు ఊరట కలిగించేలా చూశారు. మొత్తంమీద వారంరోజులుగా తిరుపతి వాసులకు ఆందోళన కలిగించిన 22ఎ జిఓ తాజాగా ఉపసంహరించుకున్నట్లు ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి ప్రకటనతో స్థానికులు కొంత ఊరటచెందారు. అయితే ఇప్పటికే ఈ విషయంపై ప్రజాసంఘాలు కూడా మంగళవారం తిరుపతిలో సమావేశమై టిటిడి చర్యలపై విరుచుకుపడ్డారు. అంతేగాక జిఓ ఉపసంహరణ చేసుకోకుంటే ఆందోళనకు సిద్దమవుతామని కార్యాచరణ ప్రకటించారు. సాయంత్రానికి ఎమ్మెల్యే భూమన కలుగజేసుకుని జిఓ 22ఎ పై టిటిడి అధికారులకు, దేవాదాయశాఖ కమిషనర్‌తో చర్చించి, పొరబాటును సరిదిద్దుకునే ప్రక్రియ చేపట్టేలా చూశారు. తిరుపతి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా నేను ఎంతైనా పోరాటం చేసే వ్యక్తినని తెలిపారు. ఆధ్యాత్మికనగరం తిరుపతిలో , నగరం పరిసరాల్లో తాళ్ళపాకఅన్నమాచార్యులవారి, టిటిడికి సంబంధించిన భూములు ఉన్నాయి. ఈ భూములను ఏళ్ళతరబడి అనుభవించి, కొనుగోలుచేసి ఎందరో చేతులు మారి ఇళ్ళు, ఇతరత్రా వాణిజ్యసముదాయాలు, పెద్దపెద్ద భవంతులు నిర్మించుకుని నివాసముంటున్నారు. ఈ భూములకు సంబంధించి అనేక సంవత్సరాలుగా క్రయవిక్రయాలతో చేతులు మారాయి. అనేకమంది తమకున్న ఇండ్లను, స్థలాలను ,అపార్టుమెంట్‌లను వివిధ బ్యాంకులలో,ప్రైవేట్ ఫైనాన్స్‌లలో అడుమానం పెట్టి బిడ్డల ఉన్నత చదువులకు, ఆడబిడ్డల పెళ్ళిళ్ళకు బ్యాంకు రుణాలు పొందారు.అయితే తిరుమల తిరుపతి దేవస్థానం,రాష్ట్రదేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో 22ఎ (1)(సి) జిఓ అమలుతో ఆస్తులక్రయవిక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్‌లు ఆగిపోయాయి. ఈ జిఓతో తిరుపతి వాసుల్లో ఆందోళన కలగడం, ప్రజాసంఘాలు, విపక్షాలు ఏకమవడంతో అధికారులు వెనక్కుతగ్గారు.




# ఇక ముఖగుర్తింపు ఆధారంగా భక్తులకు సేవలు

## నేటి నుంచి ప్రయోగాత్మకంగా అమలు

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా....గోవిందా..గోవింద"అంటూ తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు వసతి పొందడంలో,దర్శనం,లడ్డూప్రసాదాల్లో ఎక్కడా దళారుల బారిన పడకుండా సులభంగా సేవలందుకునేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం పనితీరు, వసతి కల్పన విషయంలో డిపాజిట్ చెల్లింపులు, గది ఖాళీచేసిన తరువాత రీఫండ్ నగదు అందుకునే విషయాల్లో మరింత పారదర్శకంగా తిరుమల తిరుపతి దేవస్థానం సేవలందించేందుకు వీలుగా ముఖగుర్తింపు సాంకేతికత వినియోగం(ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ)అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఈ విధానం నేటి నుంచి (బుధవారం ఉదయం)అందుబాటులోకి రానుంది.భక్తులు గదిని పొందినపుడు గుర్తింపు ఫోటో తీసుకున్నవారే ఖాళీచేసే సమయంలో కూడా ఫోటో తీయడం వల్ల గదులు ఎక్స్‌టెన్షన్(పొడిగింపు) ఇతరులకు కేటాయించే అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఈ నూతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రధానంగా సాధారణ సర్వదర్శనానికి వస్తున్న భక్తులు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ నుంచి లోపలకు ప్రవేశించిన వారికి లడ్డూటోకెన్ల జారీకి మరింత సులభం కానుంది. దళారీవ్యవస్థ నిర్మూలించేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగం అమలుచేస్తున్నట్లు ఇప్పటికే పదిహేనురోజుల క్రిందట 'వార్త'ప్రచురించింది. ఈ సాంకేతికతను మార్చి 1వతేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలుకు శ్రీకారం చుట్టారు.



ఇందుకోసం అవసరమైన సాంకేతిక వ్యవస్థను ఏర్పాటుచేశారు. సర్వదర్శనం కాంప్లెక్స్‌లో ఒకే భక్తుడు అధిక లడ్డూ టోకెన్లు పొందకుండా నివారించడానికి ,గదులకేటాయింపు కేంద్రాల వద్ద, కాషన్ డిపాజిట్ కౌంటర్ల వద్ద ఈ టెక్నాలజీని వినియోగిస్తారు. దీనివల్ల భక్తులకు మరింత పారదర్శకంగా సేవలందుకునే వీలుంటుంది. ప్రస్తుతం తిరుమలలో గదులు పొందే సమయంలో కౌంటర్ల వద్ద భక్తుడి ఫోటోను తీసుకుంటున్నారు. ఖాళీ చేసే సమయంలో అదే ఫోటోతో భక్తుడు ఖాళీచేస్తేనే రీఫండ్ నగదు జమకానుంది.

# కొండపై పాదరక్షలకు కౌంటర్లు!

## భక్తుల కోసం నెలరోజుల్లో 11చోట్ల స్టాండులు

## ఏర్పాటుకు టిటిడి చర్యలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను మరింతగా పరిరక్షించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కృతనిశ్చయమవుతోంది. ఇందుకోసం నిత్యం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తరలివస్తున్న లక్షమందిభక్తులకుపైగా ధరిస్తున్న పాదరక్షలు ఇబ్బడిముబ్బడిగా ఆలయం ఎదురుగా వాహనమండపం సమీపంలో, ఆస్థానమండపం వద్ద, బేడి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో పాదరక్షలు వదలిపెట్టేయడం నిజంగా ఆలయ పవిత్రతకు భంగం కలిగించే విషయంగా మారింది. అంతేగాక తిరుమలపుణ్యక్షేత్ర మహిమను, పవిత్రతను మరింత పెంపొందించే దిశగా కూడా తీసుకున్న నిబంధనల్లో ఆలయ మాఢవీధుల్లో పూర్తిగా పాదరక్షలు ధరించడం నిషేధించారు. ఈ నిబంధనలు పక్కగా అమలవుతున్నాయి. భక్తులు కూడా ఆలయం ముందు గొల్లమండపం ప్రాంతం, మాఢవీధుల్లో,చివరకు లడ్డూప్రసాదాల వితరణశాల, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, కల్యాణకట్ట తదితర ప్రాంతాల్లో పాదరక్షలు ధరించడం నిషేధించారు. ఇది కొంతవరకు దశాబ్ధాల తరబడి అమలవుతోంది. అయితే తిరుమలకు వస్తున్న భక్తులు తమతమ దర్శనం సమయం, క్యూకాంప్లెక్స్ లలోకి త్వరగా ప్రవేశించే సమయాల్లో ,భక్తుల రద్దీ పెరిగినపుడు అదనపు క్యూలైన్లు అమలైతే ప్రవేశమార్గాల ప్రాంతాల్లో భక్తులు తమ పాదరక్షలు వదలిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఇలా ఎక్కడబడితే అక్కడ పాదరక్షలు వదలివెళ్ళడం ఇతర భక్తులకేగాక పవిత్రంగా వెంకన్న సేవలో తరిస్తున్న టిటిడి ఉద్యోగులు,చివరకు శ్రీవారిసేవకులు కొంత ఇబ్బందిపడుతున్నారు. మనోభావాలు దెబ్బతినేలా పాదరక్షలు ఎక్కడబడితే అక్కడ వదలిపెట్టేయడంతో ఇదో సమస్య ఎదురవుతోంది. పవిత్ర స్థలంలో పాదరక్షలకు స్టాండ్‌లు రావా!అంటూ పలుదఫాలుగా 'వార్త'దినపత్రిక, పత్రికల్లో ప్రత్యేక కథనాలు ప్రచురితమయ్యాయి. ఆరునెలల క్రిందట ఈ విషయంగా స్వయంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆలోచన చేసినా తాజాగా కార్యరూపందాల్చేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ప్రస్తుతం తిరుమలలో భక్తులు ఎక్కడబడితే అక్కడ పాదరక్షలు వదలివెళ్ళిన వాటిని అక్కడే సమీప ప్రాంతాల్లోనే ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలు ఆలయాలవద్ద పాటించే సూచనలతో ఉచితంగా పాదరక్షలు భద్రపరిచే కౌంటర్లు ఏర్పాటుకావడం భక్తులకు శుభవార్త.

**-ఏప్రిల్‌రెండోవారంలో ప్రత్యేక పాదరక్షల కౌంటర్లు!:**

సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారనే ప్రగాఢ విశ్వాసం భక్తుల్లో నెలకొంది. దీంతో ఇప్పటికీ తిరుపతి,పరిసరాల ప్రాంతాలకు చెందిన కొందరు గోవిందుని భక్తులు పాదరక్షలు లేకుండానే కొండకు వస్తుంటారు. ఇంకా స్వామివారి చెంత విధులు నిర్వహించే కొందరు ఉద్యోగులు పాదరక్షలు ధరించడంలేదు. తిరుమలకొండకు భక్తులు ఎంతో పవిత్రంగా వస్తుంటారు. అలాంటి వారికి ఎక్కడబడితేఅక్కడ పాదరక్షలు గుట్టలుగా పేరుకుపోవడం మరీ అపవిత్రంగా మారింది. ఈ నేపథ్యంలో పలువురు భక్తులు, స్థానికుల సూచనల మేరకు తిరుమలలో పాదరక్షలకు విముక్తి కల్పించేలా ఇఓ ధర్మారెడ్డి నిర్ణయం తీసుకున్నారు. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. కొండపై ప్రధానంగా భక్తుల రద్దీగా ఉండే ప్రధాన కల్యాణకట్ట ప్రవేశమార్గం, అన్నదానం కాంప్లెక్స్ ప్రవేశమార్గం, టిబిసి బ్రిడ్జి నారాయణగిరి షెడ్ల మధ్యప్రాంతం, ఏటిసి కూడలి, వైభవోత్సవమండపం, సుపథం, పిఎసిలు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి, అవరమైన సంచులు కూడా భక్తులకు అందిస్తే వాటిల్లో పాదరక్షలు పెట్టి స్టాండుల్లో పెట్టేలా చూస్తారు. ఈ కౌంటర్లు తాత్కాలికంగా విజిఓ పర్యవేక్షణలో పనిచేస్తాయి. ఈ సేవలకు శ్రీవారిసేవకులను వినియోగించుకునేలా తగినంతమందిని అందుబాటులో ఉండేలా కూడా పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవికి సూచించారు. మొత్తంమీద ఎంతోకాలంగా కొండపై పాదరక్షలు ఇబ్బందికరంగా మారిన వాటికి విముక్తి కల్పించడం ఆనందదాయకం.

# తిరుపతి ప్రజలపై కక్షతోనే 22ఎ జిఓ ప్రతులు దగ్ధం చేసిన టిడిపి నేతలు

**తిరుపతి,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిప్రజలపై కక్షపూరితంగానే 22ఎ జిఓ అమలుకు అధికార వైసిపి పూనుకుందని, టిటిడి,రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులను ఉసిగొల్పిందని టిడిపి నాయకులు ఆరోపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 22ఎ జిఓ రద్దుచేసిందన్నారు. తిరుపతిలో ఏళ్ళక్రిందట భూములు కొనుక్కొని ఇండ్లు నిర్మించుకున్న పేదలు,అపార్టుమెంట్లు నిర్మించుకున్న ప్రజలు ఇప్పుడు జిఓతో ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ జిఓను కక్షపూరితంగానే తీసుకువచ్చారని ,వెంటనే ఉపసంహరించుకోవాలని టిడిపి నాయకులు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతియాదవ్, ఆర్‌సి మునికృష్ణ, వట్టికుంట శంకరనారాయణ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, బుల్లెట్‌రమణ, దంపూరి భాస్కర్, వేణుగోపాల్‌నాయుడు, ఊట్ల సురేంద్రనాయుడు తదితరులు నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, 22ఎ జిఓ ప్రతులను దగ్ధం చేశారు.



# వెంకన్నను దర్శించుకుంటే పాజిటివ్ ఎనర్జీ ! తెలుగు చిత్రరంగం విలన్లు,నటులు

**తిరుమల,ఫిబ్రవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం వల్ల పాజిటివ్ ఎనర్జీ వస్తుందని పలువురు తెలుగుచిత్రరంగం విలన్లు,నటులు మధునందన, రాఘవేంద్రశ్రవణ్, అక్షయభూపాల్ తెలిపారు. ఈ ఎనర్జీ ఏడాదంతా తమ మనస్సుల్లో అలాగే ఉండిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగునూతన సంవత్సరం ఉగాది పర్వదినం మరో నెలరోజులుపైగానే ఉన్నా ఈరోజు దేవదేవుడిని దర్శించుకుని తమ అభిమానులు, తెలుగుప్రజలకు ముందుగా అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించామన్నారు. తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుతో చక్కటి దర్శనం చేసుకుంటున్నారని, భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలు బావున్నాయని సిఎం జగన్‌ను, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డిని అభినందించారు. అంతకుముందు ఆలయం లోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



ఎపి సీడ్స్‌కు గవర్నెన్స్ నౌ అవార్డు లభించిన సందర్భంగా మంత్రి కాకాణి,ఉద్యోగులను అభినందిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ సీడ్స్‌కు జాతీయ స్థాయిలో అత్యున్నత గవర్నెన్స్ నౌ అవార్డు లభించింది.వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ, ఈ సంస్థమేలైన నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేయడం ద్వారా మంచి గుర్తింపును పొందింది. అత్యుత్తమ ప్రతిభను కన్పరిచిన ప్రభుత్వ రంగ సంస్థలకు గవర్నెన్స్ నౌ అవార్డులను ప్రసిద్ధ అంతర్జాతీ సంస్థ గత తొమ్మిదేళ్ళగా అవార్డులను అందజేస్తోంది.పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్(పీఎస్‌యు- ప్రభుత్వరంగసంస్థలు) యూనిట్స్ కేటగిరిలో ఈ ఏడాది కుడా ఏపీ సీడ్స్‌కు వరుసగా రెండో ఏడాది గవర్నెన్స్ నౌ అవార్డు లభించింది, ఈ సందర్భంగా వ్యవసాయశాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ది సంస్థ వీసీ అండ్ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబులు సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలిసి గవర్నెన్స్ నౌ అవార్డును చూపించారు.వారిని సీఎం జగన్ అభినందించారు. వ్యవసాయరంగంలోను,రైతు భరోసా వ్యవస్థలో మరిన్ని ఆదర్శనీయ విజయాలను సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

# సంక్షేమమే సగం బలం.. పాదయాత్రతో పూర్తి ఫలం!

## పెద్దపప్పూరు మెప్పుకు పెద్దారెడ్డి ముందడుగు

తాడిపత్రి, ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే సగం బలంగా భావిస్తూ ప్రజలతో మమేకం చేసే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు పాదయాత్రను ఓ మార్గంగా ఎంచుకొని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముందుకు సాగుతున్నారు. ప్రజలతో మమేకమే మార్గంగా విజయమే లక్ష్యంగా ఆయన పావులు కదుపుతున్నారు. నియోజకవర్గ వ్యాప్త ప్రజా సంక్షేమయాత్రలో భాగంగా మొదటి విడత పెద్దవడుగూరు మండలంలో పూర్తి చేసుకున్నారు. రెండో విడతతో పెద్దపప్పూరు ప్రజల మెప్పు పొందేందుకు మంగళవారం ప్రజా సంక్షేమ యాత్రకు ముచ్చుకోటలో శ్రీకారం చుట్టారు. పది శాతం ఓటర్లను మాత్రమే ప్రభావితం చేయగల మాధ్యమాలను, కరపత్రాలను నమ్ముకొని రాజకీయం చేయక..ప్రజలతో ఉంటేనే ప్రజాభిమానం చూరగొనవచ్చని నమ్మి ప్రజా సంక్షేమ యాత్రలకు ఆయన పూనుకుంటున్నారు. ఆ దిశగా అడుగులు వేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ఆయన రాజకీయ ప్రయాణం చేస్తున్నారు. 41,901 జనాభా కలిగి, 27,182 మంది ఓటర్లున్న పెద్దపప్పూరు మండలంలో 2019 ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు 295 ఓట్లు మెజారిటీని ఇచ్చారు. అత్యధిక మెజారిటీనిచ్చిన ముచ్చుకోట నుంచే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజాసంక్షేమ యాత్రను ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా ఇసుక తప్ప నీరు కనిపించని ముచ్చుకోట జలాశయాన్ని నీటితో నింపి ప్రజల ముందుకు వచ్చానని పాదయాత్ర సందర్భంగా పెద్దారెడ్డి పేర్కొనడం గమనార్హం. మండలంలోని మొత్తం 37 గ్రామాలను చుట్టేసేలా 11 రోజుల పాదయాత్రకు కార్యాచరణ చేపట్టారు. ఈ నెల 10న మండల కేంద్రమైన పెద్దపప్పూరులో భారీ బహిరంగ సభకు ప్రణాళిక రూపొందించారు. ఈ బహిరంగ సభ వేదికగానే నిరుపూణకు సిద్దమా అంటూ ఇసుక దోపిడీ పేరుతో కరపత్రాల పంపిణీ, ఆందోళన చేపట్టిన జేసీకి మొదటి రోజు పాదయాత్రలో పెద్దారెడ్డి సవాలు విసిరారు. గతంలో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించి, ప్రజలను పాలేరులా చూసే జేసీ సోదరులకు మద్ధతిస్తారో.. మండలంలోని వేలాది మంది రైతులు లబ్ధిపొందేలా సాగును ప్రోత్సహిస్తూ సాగునీరందించే రైతు బిడ్డనైన నాకు మద్ధతిస్తారో ప్రజలు ఆలోచించుకోవాలని ఆయన పాదయాత్రలో పేర్కొనడం విశేషం.

**:రూ.123.6 కోట్ల సంక్షేమం..రూ.22 కోట్ల అభివృద్ధి!**

మండల పరిధిలోని 25,906 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల కింద ఈ నాలుగేళ్లలో రూ. 119 కోట్ల లబ్ధి చేకూర్చి ప్రజల ముందుకు రావడం గమనార్హం. వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, వాహన మిత్ర, వైఎస్సార్ ఆసరా, అమ్మఒడి,ఈబీసీ నేస్తం, పంటబీమా, రైతు భరోసా, సున్నావడ్డీ పంట రుణాలు, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన, వైఎస్సార్ చేయూత, పింఛను కానుక తదితర పథకాల ద్వారా రూ. 100 కోట్లకు పైగా లబ్ధిచేకూర్చడం విశేషం. ఇక సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, నాడు-నేడు, ప్రహరీల నిర్మాణం, గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ కేంద్రాలు వంటి అభివృద్ధి పనులకు రూ.22.16 కోట్లు వెచ్చించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మండలంలోని 20 గ్రామాల్లో ఇంటింటికి కొళాయి(జలజీవన్ మిషన్) పథకం ద్వారా 932 కుటుంబాలకు తాగునీరు చేరువ చేయడానికి మరో రూ.41.61 లక్షలతో పనులు చేపట్టారు. ఇప్పటికే సుంకేశులపల్లి,షేక్‌పల్లి, సింగనగుట్టపల్లిలో పనులు పూర్తయ్యాయి.



ముచ్చుకోటలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

# విభజనపై అఫిడవిట్ దాఖలు చేయడం శుభపరిణామం

## మాజీ ఎంపి అరుణ్‌కుమార్

**రాజమహేంద్రవరం బ్యూరో,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** ఏకపక్షంగా జరిగిన రాష్ట్ర విభజనపై రాష్ట్ర ప్రభుత్వం అఫడవిట్ దాఖలు చేయడం శుభపరిణామమని రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు.ప్రత్యక్షంగా నాతో ఏకీభవిస్తున్నట్లు చెప్పకపోయినా తొమ్మిదేళ్ళ కాలంలో ఎంత అన్యాయానికి గురయ్యామో తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం అఫడవిట్ దాఖలు చేసిందని తెలిపారు.రాజమహేంద్రవరంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాల్లోనూ ఎలా మోకాలడ్డుతుందో వివరిస్తూ ఏపీకి రావాల్సిన ఒక లక్షా నలభైరెండు వేల ఆరు వందల కోట్లు ఉంటే,దాంట్లో 91 శాతం తెలంగాణా రాష్ట్రంలోనే ఉండిపోయాయన్నారు.వాటిపై ఎన్ని కమిటీలు వేసినా తెలంగాణా ప్రభుత్వం ఏమాత్రం సహకరించడంలేదన్నారు.అలాగే విద్యుత్ బిల్లులపై రావాల్సిన డబ్బు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం చెప్పినా,కోర్టు చెప్పినా వారు ఇవ్వడంలేదన్నారు. తొమ్మిదేళ్ళు ఆలస్యం అయినా,అసలు రాష్ట్ర విభజన ఎందుకు చేసారో తేల్చాలంటూ రాష్ట్ర ప్రభుత్వం అఫడవిట్ దాఖలు చేయడం మంచి శుభపరిణామమన్నారు. ఏప్రియల్ 11న దీనిపై కోర్టులో ధర్మాసనం ముందు వాదనలు జరగనున్నాయని తెలిపారు.ఒక మంచి ఫలితం వస్తుందని,ఏపీకి జరిగిన అన్యాయంను సుప్రీంకోర్టు ఎత్తిచూపుతుందని ఆశిస్తున్నట్లు అరుణ్‌కుమార్ తెలిపారు.అఫడవిట్‌లో ఉభయ రాష్ట్రాల మధ్య ఉన్నటువంటి వివాదాల గురించి ప్రస్తావించడమే కాకుండా, వీటిని పరిష్కరించాల్సిన బాధ్యత నుంచి కేంద్రప్రభుత్వం తప్పించుకుంటుందని కూడా చాలా స్పష్టంగా అఫడవిట్‌లో పొందుపర్చారని, ఏపీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు.

# పి.వి.సునీల్‌కుమార్ అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## - సిఐడి చీఫ్‌గా అతను దర్యాప్తు జరిపిన కేసులన్నింటినీ హైకోర్టు సిట్టింగ్ జడ్జి సమీక్షించాలి

## - సిఐడి చీఫ్‌గా అవినీతి మార్గాన సంపాదించిన డబ్బు, భూములు ఇతర ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్‌కుమార్ వ్యవహారం అవినీతి భాగోతం పై జగన్ తక్షణమే హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవాంర ఆయన విలేకరులతో మాట్లాడారు.నిన్నటివరకు సిఐడి చీఫ్‌గా వ్యవహరించిన డిఐజి సునీల్‌కుమార్,ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా,సొంత తాబేదారుగా,ఆయనేంచెబితే అదిచేసే మనిషిగా,ఆయన కళ్ళల్లో ఆనందం చూడాలని అభిలషించే వ్యక్తిగా పనిచేశారన్నారు.అలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి కూరలో కరివేపాకులా తీసిపారేయడానికి గల కారణాలపై పోలీస్‌శాఖ కోడై కూస్తుందని ఆరోపించారు.సునీల్‌కుమార్ అవినీతి తారాస్థాయికి చేరిందన సదరు శాఖలోని వారే చెప్పుకుంటున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు వచ్చే ముఖ్యమంత్రి సునీల్‌కుమార్ సిఐడి చీఫ్ బాధ్యతల నుంచి తప్పించారని పోలీస్ శాఖ కోడైకూస్తుందని ఆరోపించారు.తానే కాబోయే డిజిపినని బీరాలు పలికిన సునీల్‌కుమార్ విదేశాల్లో ఉన్నాడు.ఐపిఎస్ అధికారిగా ఉన్న వ్యక్తి వందకోట్ల అవినీతికి పాల్పడి,వందల ఎకరాల కొనుగోళ్ళు చేయడమేంటి? సునీల్‌కుమార్ ఎంతనొక్కాడో ముఖ్యమంత్రికి బాగా తెలుసు,ఐపిఎస్ సునీల్‌కుమార అవినీతి భాగోతంపై జగన్మోహనరెడ్డి తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.సునీల్‌కుమార్ సిఐడి చీఫ్‌గా ఉన్నప్పుడు ఎందరు ముద్దాయిలతో మాటా ్లడారు.వారి బినామీలు ఎందరితో మాట్లాడారు.ఎన్ని ఆస్తులు సమీకరించాడు.ఎక్కడెక్కడ భూములు,భవనాలు కొన్నాడో తెలియాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జి విచారణతోనే సాధ్యమవుతుందన్నారు. అమరావతి భూముల కుంభకోణంలో నీ పేరు వినిపిస్తుంది..మరో స్కామ్‌లో మీపేరు బయటకు వచ్చిందని విదేశాల్లోని వారిని భయపెట్టి,వారి నుండి వసూళ్ళకు పాల్పడ్డారని చెప్పుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.సునీల్‌కుమార్ సీఐడిలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరు,అతని ప్రవర్తనపై కూడా విచారణ జరపాల్సిందేనన్నారు.అతను అక్రమంగా సంపాదించిన ఆస్తుల్ని ప్రజల ఆస్తులుగా పరిగణించి ప్రభుత్వం తక్షణమే అతని ఆస్తుల్ని స్వాధీనపరచుకోవాలని ప్రభుత్వాని ్న కోరుతున్నామని చెప్పారు.ఆలిండియా సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్‌కి వ్యతిరేకంగా మాటిమాటికి సునీల్‌కుమార్ అమెరికా ఎందుకువెళ్తున్నాడో తేల్చాలని డిమాండ్ చేశారు.అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలనే ఆలోచన ముఖ్యమంత్రికి ఉంటే,తక్షణమే సునీల్‌కుమార్ భాగతంపై ఆయన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని స్పష్టంచేశారు.



## పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

### మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి

### ఎస్ఆర్ఎంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** శాస్త్ర, సాంకేతిక రంగాలు,పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడం విద్యాసంస్థల ప్రధమ కర్తవ్యమని,ఆ దిశగా ఉన్నత విద్యాసంస్థలు కృషిచేయాలని మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి సూచించారు.ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో మంగళవారం సాయంత్రం జ్యోతిప్రజ్వలన చేసి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ముఖేష్‌త్రిపాఠి విద్యార్థులు,ప్రొఫెసర్లను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్‌లో పరిశోధనల పురోగతితో వైజ్ఞానిక ప్రగతి పరుగులు తీస్తోందన్నారు.సునిశిత పరిశీలన పరిశోధనలకు ఎంతో దోహదపడుతుందన్నారు.సైంటిఫిక్ రీసెర్చ్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ఎస్ఆర్ఎం యాజమాన్యాన్ని డైరెక్టర్ త్రిపాఠి ప్రశంసించారు. యూనివర్సిటీ ప్రొ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ దేశీయంగా యువతరం శాస్త్ర పరిశోధనల వైపు ఆకర్షితులయ్యేలా మార్గదర్శించాల్సిన అవసరం ఉందన్నారు.సంపద సృష్టికి శాస్త్ర సాంకేతిక రంగాల పరిశోధనలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఏఐ ఇన్ డ్రగ్ డెవలప్‌మెంట్ ఏర్పాటుకు మంగళగిరి ఎయిమ్స్ సహకారం అందించాలని ఆచార్య నారాయణరావు ఎయిమ్స్ డైరెక్టర్‌ను కోరారు.వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో 'నలంద' ఫస్ట్ ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో కృష్ణా,గుంటూరు జిల్లాలనుండి 43స్కూళ్లకు చెందిన 350మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్లు అడిగే అర్హత జగన్‌కు లేదు

### అటకెక్కిన సంపూర్ణ మద్య నిషేధం

### ఎన్టీఆర్ ఆస్తి హక్కు..

### చంద్రబాబు డ్వాక్రా సంఘాలు

### విచ్చలవిడిగా గంజాయి

### అశువులు బాస్తున్న ఆడబిడ్డలు

### సంపద పదవుల కోసం తల్లి చెల్లిని

### గౌరవించలేని వ్యక్తి

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**చంద్రగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే అర్హత జగన్‌కు లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, మామండూరు నుండి మంగళవారం ఆయన యువగళం పాదయాత్ర 30వ రోజున ప్రారంభించారు. మామండూరు నుండి పనపాకం టోల్‌ప్లాజా వరకు ఆద్యంతం పండుగ వాతావరణంలో తెలుగుతమ్ముళ్ళు, తెలుగు మహిళల మంగళ హారతుల నడుమ విజయవంతంగా సాగింది. మామండూరు వద్ద ఉదయం రజకుల సమస్యలపై వారితో చర్చించి టిడిపి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో కాశిపెంట్ల వద్ద మహిళలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమకు ఎదురవుతున్న సమస్యలు, రెవెన్యూ, పోలీసు విభాగాలతో తలెత్తుతున్న ఇబ్బందులను ఏకరువుపెడుతూ కన్నీంటి పర్యంతమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపూర్ణ మద్యనిషేధం చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ తన హామీని అటకెక్కించిచాడంటూ దుయ్యబట్టారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు కల్పిస్తే, చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఏదగడానికి తోడ్పడినట్లు తెలిపారు. జగన్ సిఎం అయ్యాక రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి వ్యాపారం సాగుతుండటంతో మత్తుకు బానిసలై విచక్షణ కోల్పోయిన యువత ఆడబిడ్డల హత్యలకు కారణమవుతున్నట్లు ఆవేదన చెందారు. సంపద కోసం, రాజకీయ పదవీ కాంక్షతో జన్మనిచ్చిన తల్లిని, తోడబుట్టిన ఆడబిడ్డను గౌరవించలేని వ్యక్తి రాష్ట్రంలోని మహిళలను ఏవిధంగా గౌరవించగలడని ఎద్దేవా చేశారు. మహిళలు, ఆడబిడ్డల రక్షణ కోసం తీసుకొచ్చిన దిశ చట్టం దశ దిశ లేకుండా పోయిందన్నారు. మహిళలు, యువతులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే తనపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన సైకో జగన్ అన్నారు. ఏడాది కాలం ఓపిక పట్టండి మన ప్రభుత్వం వస్తుంది చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, టిడిపి మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి, టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్, టిడిపి మహిళా విభాగం కార్యదర్శి సింగు సుధ దొరస్వామి నాయుడు, మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవులకు సిసోడియా, సత్యేంద్రజైన్ రాజీనామా

≫ కొట్టివేయాలని కోరుతూ సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది.

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో వరుసగా చోటుచేసుకుంటున్న అనూహ్య పరిణామాలు అరవింద్ కేజ్రీవాల్ సర్కారును మరింత ఇర కాటంలో నెట్టింది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను గత ఆగస్టు నుంచి సిబిఐ, ఈడీ అరెస్టు చేయక పోవడం తె లిసిందే. సిసోడియాను సిబిఐ పలుమార్లు విచారించడంతో పాటు ఆయన ఇంటిని, కార్యాలయాన్ని సోదాలు చేయడం విదితమే. ఈ సందర్భంగా తన వద్ద ఏమీ లభిం చలేదని, సిబిఐ కావాలనే తనను టార్గెట్ చేసిందని సిసోడియా ఆరోపించగా దీనిపై సిబిఐ మౌనం వహించింది. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి సిబిఐ రెం డు ఛార్జిషీట్లు దాఖలు చేసినా సిసోడియా పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. దీంతో లిక్కర్ స్కాంలో సిసోడియా అరెస్టు వుండక పోవచ్చని ఆప్ సర్కారు భావనకు వచ్చి ంది. అయితే ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి అరెస్టు తరువాత వెలుగు చూసిన వివరాల ఆధారంగా గత ఆదివార ం నాడు సిసోడియాను సిబిఐ మరోసారి విచారణకు పిలిచింది. ఈ సందర్భంగా తనను సిబిఐ అరెస్టు చేసే వీలుందని సిసోడియా ముందుగానే అంచనాకు వచ్చారు. ఆ యన అనుకున్నట్లుగానే ఆదివారం నాడు ఎనిమిదిన్నర గంటల పాటు సిబిఐ విచారించి చివరకు అరెస్టు చేసింది. దీని తరువాత వెంటవెంటనే చోటుచేసుకున్న నాటకీ య పరిణామల మధ్య సోమవారం నాడు సిసోడియాను సిబిఐ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సిసో డియాను మంగళవారం నుంచి మార్చి నాలుగవ తేదీ వరకు సిబిఐ విచారించనుంది. మరోవైపు సిసిడియా అరెస్టు అక్రమమని ఆయన తరపున మంగళవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. సిసోడియా తరపు న్యాయవాది కృష్ణన్ ఈ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈ కేసులో వెంటనే బెయిల్ ఇవ్వాలని తన పిటిషన్‌లో కోరారు. దీనిపై మధ్యాహ్నం తరువాత సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణకు స్వీకరించింది. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని పేర్కొంది. సిబిఐ అరెస్టులో సుప్రీం ధర్మాసనం జోక్యం చేసుకోలేదని తేల్చి చెప్పిన కోర్టు, బెయిలుపై సైతం విచారించేందుకు నిరాకరించింది. సిసోడియా తమ వద్దకు వచ్చే ముందు ఢిల్లీ హైకోర్టును ఎందుకు సంప్రదించలేదని కోరింది. ఢిల్లీ హైకోర్టులో మొదట పిటిషన్ దాఖలు చేయాలని, అక్కడ విచారణ జరిగిన తరువాత తమ వద్దకు రావాలని, అప్పటి వరకు రావద్దని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ కేసులో సిబిఐ అరెస్టును తాము నివారించలేమని, దీనికి సంబంధించి సిసోడియా కు న్యాయపరంగా అనేక ప్రత్యామ్నాయాలు వున్నాయని వాటిద్వారా ముందుకు పోవాలని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఈ సమయంలో తాము జోక్యం చేసు కుంటే సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇక బెయిలు విషయంలో ధర్మాసనం వ్యాఖ్యలు చేస్తూ దీనిపై హైకోర్టులో కూడా ప్ర యత్నాలు చేయవచ్చని పేర్కొంది. దీంతో తన అరెస్టు విషయంలో సుప్రీం కోర్టును ఆశ్ర యించి ఊరట పొందాలనుకున్న సిసోడియాకు నిరాశ తప్పలేదు.

**మంత్రి పదవులకు సిసోడియా, జైన్‌ల రాజీనామా...ఆమోదించిన కేజ్రీవాల్**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయి సిబిఐ కస్టడీలో వున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు అంతకు తొమ్మితి నెలల ముందు మనీలాండ´రింగ్ కేసులో అరెస్టయిన ఆరోగ్య మంత్రి సత్యేంద్ర జైన్‌లు తమ మంత్రి పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. వీరిద్దరి రాజీనామాలను ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ వెంటనే ఆమోదించారు. సత్యేంద్ర జైన్ అరెస్టు తరువాత ఆయన నిర్వహించిన శాఖలతో పాటు మొత్తం 18 శాఖలను సిసోడియా నిర్వహించేవారు. అరెస్టయి న మంత్రులు ఇంకా కేబినెట్‌లో వుండడం ఏమిటని బిజెపి నేతలు విమర్శిస్తుండడంతో సిసోడియా, సత్యేంద్ర జైన్‌లు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయగా వీ టిని కేజ్రీవాల్ ఆమోదం తెలిపారు. వీరిద్దరి రాజీనామాతో ఢిల్లీ కేబినెట్‌లో సిఎంగా అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు కేవలం ఐదుగురు మంత్రులు మాత్రమే వున్నారు. తా జా పరిణామాల నేపథ్యంలో నాలుగైదు రోజుల్లో ఢిల్లీ మంత్రివర్గ విస్తరణ జరిగే వీలుందని వార్తలు వినవస్తున్నాయి.

## జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఘర్షణ వాతావరణం

### 13 మంది టిడిపి కౌన్సిలర్లను 30 రోజులపాటు సస్పెండ్ చేసిన చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** అధికారం-చట్టం విషయంలో అధికార ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల మధ్య జరిగిన చర్చ వాగ్వాదంగా, దూషణగా, తుదకు ఘర్షణగా మారిన ఉద్రిక్తకర పరిస్థితులకు దారితీసి తుదకు ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్ల సస్పెన్షన్, పోలీస్‌స్టేషన్‌కు తరలింపుకు కారణమైంది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. అసలు ఏమి జరిగిందంటే... పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్‌లో ప్రవేశ గేటుపక్కనగల ఖాళీస్థలాన్ని సుందరీకరణ చేసేందుకు మున్సిపాల్టీ పరంగా లీజుకు తీసుకోవటం, అక్కడ దివంగత మాజీ సర్పంచ్ సామినేని విశ్వనాథం విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు అధికార వైఎస్ఆర్‌సిపి కార్యాచరణ చేపట్టింది. గత సమావేశంలో స్థలాన్ని లీజుకు మాత్రమే తీసుకున్నామని, సుందరీకరణ చేస్తున్నామని చెప్పిన పాలకులు ఇప్పుడు చట్టబద్ధత లేకుండా విగ్రహాన్ని ఎలా ఏర్పాటుచెయ్యాలని చూస్తున్నారంటూ టిడిపి కౌన్సిలర్లు సభలో ప్రశ్నించారు. కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మితోపాటు మొత్తం 13 మంది టిడిపి కౌన్సిలర్లు చైర్మన్ పోడియం ఎదుట బైఠాయించి నిరసన నినాదాలుచేశారు. ఈక్రమంలో వాగ్వాదాలు పతాకస్థాయికి చేరుకోగా వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పి రోశయ్య తదితరులు టిడిపి కౌన్సిలర్లపై కన్నెర్రజేస్తూ సీట్ల నుండి దూసుకువచ్చారు. ఇరువర్గాలను సర్దుబాటు ఏఎస్ఐ శంకర్‌బాబు పోలీసు సిబ్బంది కష్టపడాల్సి వచ్చింది. చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈవిధంగా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యగా సస్పెండ్ చెయ్య వలసి వస్తుందని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవిం చాలని, దొంగ చాటుగా విగ్రహాన్ని అనుమతుల్లేకుండా ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్ని స్తుంటే తమపై దాడి వస్తారా అంటూ టిడిపి కౌన్సిలర్లు ఎదురు ప్రశ్నించారు. విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తాము డీసెంట్ ఇస్తామన్నారు. మాపై దూసుకువస్తున్న వైసిపి కౌన్సిలర్లపై చర్య తీసుకోవాలని డిమాండ్‌చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించిన చైర్మన్ 13 మంది టిడిపి కౌన్సిలర్లను 30 రోజులపాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశ మందిరం నుండి వారిని వెళ్ళిపోవాలని ఆదేశించారు. అయితే కౌన్సిలర్లు నిరసన కొనసాగిస్తుండటంతో పోలీసులకు చైర్మన్ సూచనలిచ్చారు. ఎస్ఐ బివి రామారావు టిడిపి కౌన్సిలర్లను బలవంతంగా బయటకు తీసుకువెళ్ళి ఆటోలో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈక్రమంలో కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావును కౌన్సిల్ హాలులో మెడపై చేయివేసి బయటకు తోసుకువెళ్ళటం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. అధికారపార్టీ వారికి పోలీసులు ఏవిధంగా సహకరిస్తున్నారో ఇక్కడ తేటతెల్లం అవుతుందంటూ నెటిజనులు విమర్శలు ట్రోల్‌చేశారు. కాగా సంఘటన సమాచారం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని కౌన్సిలర్లను విడిపించారు. అనంతరం టిడిపి కౌన్సిలర్లు తమ నిరసన తెలుపుతూ మున్సిపల్ కమిషనర్ విఎస్ కోటేశ్వరరావుకు డీసెంట్ సమర్పించారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్రను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు.

## తెనాలిలో జనసేన నేతల అరెస్టులు అమానుషం: నాదెండ్ల మనోహర్

**తెనాలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంలో జనసేన పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ముఖ్యమంత్రి పర్యటన ఉంటే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయాలని ఏ చట్టం చెబుతుందని, ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ప్రతిపక్షాలంటే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అభద్రత వెంటాడుతుందని జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఎద్దేవా చేశారు. ప్రజలన్నా, ప్రశ్నించే ప్రతిపక్షాలన్నా ముఖ్యమంత్రికి భయం పట్టుకుందని, అందుకే అందుకే ప్యాలెస్ నుండి బయటకు రాకుండా తప్పని పరిస్థితుల్లో రావాల్సి వస్తే పరదాలమాటున తిరిగే ముఖ్యమంత్రి తీరును భయంగా కాక మరే విధంగా భావించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ముస్తాబుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిపి రోగులను ఇబ్బందుల పాలు చేశారని, జగన్ పర్యటనలో తెనాలి పట్టణంలో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం సృష్టించారని ఆరోపించారు. నాయకులను అరెస్టు చేయడం, ప్రజలను బయటకు రానివ్వకపోవడం, షాపులు మూయించడం, అడుగడునా ప్రజలను అడ్డుకోవడం చూస్తుంటే రాష్ట్రంలో నియంతృత్వ పాలన ఎలా కొనసాగుతుందో అర్థమవుతుందన్నారు. ప్రశాంతమైన తెనాలి పట్టణంలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో భయానక వాతావరణం సృష్టించడమే వైసిపి మార్కు పాలన అన్నారు.





మంగళవారం న్యూఢిల్లీలో సీనియర్ ఎడిటర్ ఎబికె ప్రసాద్‌కు రాజారామ్‌మోహన్‌రాయ్ అవార్డును ప్రదానం చేసిన దృశ్యం

## ఎబికె ప్రసాద్‌కు రాజారామ్‌మోహన్‌రాయ్ నేషనల్ అవార్డు ప్రదానం

### జర్నలిజంలో ప్రమాణాల్ని పెంచేందుకు స్థిరమైన యంత్రాంగం ఉండాలన్న ప్రెస్‌కౌన్సిల్ చైర్ పర్సన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** జర్నలిజంలో ప్రమాణాల్ని పెంచేందుకు స్థిరమైన యంత్రాంగం ఉండాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనాప్రకాశ్ దేశాయ్ అన్నారు. మీడియా స్వేచ్ఛగా, బాధ్యతతో సమర్థవంతంగా పని చేసేలా ప్రోత్సహించే చట్టబద్ధమైన సంస్థ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక్కటేనని ఆమె అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ ఎబికె ప్రసాద్‌కు 'రాజారామ్ మోహన్‌రాయ్ నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ జర్నలిజం 2020'ని ప్రదానం చేస్తున్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎబికె మాట్లాడ్తూ..జర్నలిజంలో ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డును తీసుకుంటున్న రోజు తన జీవితంలో ఓ గొప్ప సందర్భమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి నంగ్‌శాంగ్‌లేంబా, జ్యూరీ కన్వీనర్ సికె నాయక్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతియేటా రాజారామ్మోహన్‌రాయ్ పేరిట ఈ అవార్డును అందజేస్తుంది. తాజాగా ఎబికె ప్రసాద్‌ను ఇటీవలే ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఎబికె ప్రసాద్ పూర్తి పేరు అన్నే భవానీ కోటేశ్వరప్రసాద్. తెలుగు జర్నలిజంలో ఎబికెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన పలు దినపత్రికలకు ప్రారంభ సంపాదకుడిగా వ్యవహరించారు. వాటిలో ఉదయం, వార్త పేర్కొనదగినవి. 2004 నుంచి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులుగా కూడా ఆయన వ్యవహరించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ వృద్ధాశ్రమంలో ఆయన ఉంటున్నారు. వృద్ధాప్యంలో తన కుటుంబసభ్యులకు భారం కాకూడదని భావించి ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు

≫ పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తు న్నాయని చెప్పారు. ఈ రంగంలో పెట్టుబడులు పేట్టేందుకు పలు దిగ్గజ కంపెనీలు ఆసక్తి చూపు తున్నాయని అన్నారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్ రంగంలో విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం, ప్రాంతాలను మేజర్ కాన్సెప్ట్ సీటీలుగా రూపుదిద్దు తున్నమని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్ట్‌కు ఆనుకుని 100 ఎకరాలో ఐటీ పార్క్‌లో ఏర్పాటు చేస్తున్నాను అని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి సెకనుకు ఒక సెల్ ఫోన్ తయారవుతోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలలో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇదిలా వుండగా 2023-28 సంవత్స రానికి గాను కొత్త పారిశ్రామిక విధానానిన అందు బాటులోకి తీసుకువస్తున్నామని అని చెప్పారు. పెద్దఎత్తున పరిశ్రమలను రాబట్టేందుకు అనువుగా ఈ పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ సమ్మిట్‌లో ఎంఓయూలు చేసుకున్న కంపెనీలు ఆరు నెలల్లో పరిశ్రమ స్థాపించేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి అడిషనల్ సపోర్ట్ ఉంటుందని అమర్నాథ్ చెప్పారు. కాగా మూడో తేదీ ఉదయం సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. సదస్సు జరిగే ప్రదేశంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని రాష్ట్రంలోని ఉన్న పరిశ్రమల ప్రగతిని ఎగ్జిబిషన్ ద్వారా అతిధులకు తెలియజేస్తామని చెప్పారు. తర్వాత సెషన్స్ ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. సదస్సుకు 25 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని 14 మంది అంబాసిడర్లు రానున్నారని వివిధ దేశాలకు చెందిన కార్యదర్శులు యూరోపియన్ యూనియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొనబోతున్నారని ఆయన చెప్పారు. నాలుగవ తేదీన పలు ఎంవోయూలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్ సృజన పాల్గొన్నారు.

### భారత్ దర్శన్ ఐటిపి ట్రైనీ ఐఎఎస్ అధికారులకు

# మున్సిపల్ అంశాలపై అవగాహన

### జిహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్

**హైదరాబాద్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఇటీవల ఐఏఎస్ అఫీసర్లుగా ఎంపికై ముస్సోరి ఐఎఎస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న అధికారులు జిహెచ్ఎంసిలో అమలవుతున్న పథకాల గురించి తెలుసుకునేందుకు హైదరాబాద్‌కు వచ్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్‌ను ప్రధాన కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసిలో అమలవుతున్న వివిధ పథకాలు సానిటేషన్, బడ్జెట్, ఈ-ఆఫీస్, యుసిడి, అర్బన్ బయోడైవర్సిటీ, ఎలక్ట్రిసిటీ, అర్బన్ హౌజింగ్, ఇంజనీరింగ్, మెంటనెన్స్, ఎస్ఆర్‌డిపి, ఎస్ఎన్‌డిపి, సిఆర్ఎంపి పథకాల గురించి కమిషనర్ లోకేష్‌కుమార్‌తో పాటు అన్ని విభాగాల హెచ్ఓడిలు నూతనంగా ఎంపికైన ఐఎఎస్‌లకు వివరించారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్‌గా ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు అమలు చేస్తున్న చేస్తున్న మున్సిపల్ అంశాలపై భారత్ దర్శన్ ఐటిపి ట్రైనీ ఐఎఎస్ అధికారులకు లోకేష్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి వ్యాప్తంగా సానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా 100శాతం చెత్త సేకరణ నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తున్నామన్నారు. కరోనా సమయంలో ప్రతి ఇంటికి ఫివర్ సర్వే నిర్వహించామని, ఇప్పుడు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. డ్రోన్‌ల ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్, డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. మూసి రివర్ ప్రాంతాలలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ విభాగం అదనపు కమిషనర్ జయరాజ్ కెనడీ మాట్లాడుతూ ఆస్తిపన్ను కొత్త సెల్ఫ్ అసెస్‌మెంట్ ద్వారా మానవ ప్రమేయం లేకుండా నేరుగా పన్ను చెల్లించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బయోమెట్రిక్ విధానం ద్వారా సానిటేషన్ వర్కర్ల అటెండెన్స్, ఉద్యోగుల అటెండెన్స్‌లను ఆన్‌లైన్ చేసినట్లు, జనన,మరణ ధృవీకరణ పత్రాలు ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నామన్నారు. యుసిడి విభాగంలో బ్యాంకు లింకేజీ, సిఎం స్వానిధి, స్ట్రీట్ వెండర్ పాలసీతో పాటు పలు అంశాలను వారికి వివరించారు. ట్రైనీ ఐఎఎస్ అధికారులు వినయ్‌సింగ్, ఉప్కర్ సింగ్, రాజేందర్ కుమార్, పరంజిత్ సింగ్, శుభ్ కరణ్‌సింగ్, అనిల్ గణపతిరావు, రామోద్, అరుణ్‌కుమార్‌పురోహిత్, డిడి కపాడియా, హర్జిలాల్ అటల్, నీలేష్ రమేష్ గట్నే, పటేల్ అశోక్‌కుమార్, కల్పన అగర్వాల్, స్వామి దిలీప్ వీరపక్షప్ప, బానుదాస్ హరిభుపల్వే, పుష్ప సత్యని, అంతర్‌సింగ్‌నెహ్రూ, పర్మిందర్‌పాల్ సింగ్, జయిందర్ సింగ్,చిల్లర్, వివేక్ భారత్, డా.బ్రహ్మజిత్ సింగ్ ఉలక్, కరణ్‌సింగ్, అనిల్ అన్నా సాహెబ్ పాటిల్, డా.రశ్మీశర్మ, సుభకర్ బాపురావు, లీనా మోరేశ్వర్ బన్సద్, శైలేష్‌కుమార్, కనుబాయ్ ప్రజాప్రతి, ధాని సంజయ్, దేవర్జ్ భాయ్, ఖాజన్‌సింగ్, మనీషా అరరోరా, ఇక్బాల్ ఖాన్‌తో పాటు నగరానికి చెందిన అధికారులు ఈఎస్‌సి జియాఉద్దిన్, సిసిపి దేవందర్‌రెడ్డి, అదనపు కమిషనర్లు విజయలక్ష్మి, జయరాజ్‌కెనడీతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యంగా విశాఖలో గోబల్ సమ్మిట్

≫ తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం,మచిలీపట్టణం, భావన పాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్ర యాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ఉత్పత్తులకు సంబంధించి తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఇండస్ట్రియల్,ఎలక్ట్రా ్టనిక్ మాన్యుఫ్యాక్స రింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు.వీటిలో ప్రధానంగా టాయ్ క్లస్టరు, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్స్‌టైల్స్, సిమెంట్ క్లస్టరు, మెడికల్ డివెసెస్ మాన్యు ప్యాక్చరింగ్ క్లస్టర్, ఫార్మా,ఆటో మొబైల్ క్లస్టర్స్ ఉన్నాయన్నారు.ఏపీకి 974 కిలో మీటర్ల సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందని తెలిపారు.పోర్టులను అనుసంధానం చేస్తూ పటిష్టమైన రహదారి వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు.రాష్ట్రానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉండటమే కాకుండా దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు.భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఓడ రేవులు ఉన్నాయన్నారు.వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణా జరుగుతోందన్నారు. కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా,ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు,ఓడ రేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు.2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిరా ్వహణను అప్పగిస్తామన్నారు.సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు.వీటి ద్వారా ఏటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కుతుందన్నారు.రాష్ట్రంలో ఆక్వా వర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు,.అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హర ్బర్లు నిర్మిస్తోందన్నారు.టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేసో ్తందన్నారు. రాష్ట్రంలో మార్చి3,4 తేదిల్లో విశాఖలో నిర్వహించనున్న గో ్లబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఏర్పాట్లు,ఇతరంశాలకు సంబంధించిన సమీక్షలో అధికారులకు సీఎం జగన్ సోలార్ గ్లాస ప్లాంట్ గురించి వివరించారు. కేంద్ర మంత్రులు,వ్యాపారవేత్తలు గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతారని సీఎం జగన్ తెలిపారు.తరువాత వివిధ పారిశ్రామిక రంగాలపై సదస్సులుంటాయని వివరించారు.సమ్మిట్ ప్రాంగణంలో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.సమ్మిట్‌కు హాజరైన వారికి అతిథ్యానికి ఏర్పాట్లు చేసామన్నారు.తొలిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ దిశలో ఏర్పాట్లు ఎంత వరకు జరిగింది? ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.రెండో రోజు ముగింపు సందర్భంగా వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకునే విధంగా కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు.విశాఖలో మార్చి 3,4 తేదీల్లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నట్లు అధికారుల నివేదికలను అనుసరించి సీఎం జగన్ తెలిపారు.ఈ సదస్సుకు సంబంధించి సీఎం జగన్ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలవన్, ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌రావత్,సమాచార శాఖ కమీషనర్ విజయకుమార్‌రెడ్డి నుంచి పలు వివరాలను తెలుసుకున్నారు.గ్లోబెల్ ఇన్వెస్టర్ సమ్మిట్ విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.

## రైళ్లలో చోరీలకు పాల్పడే అంతరాష్ట్ర దొంగ అరెస్టు

### రూ.7.56 లక్షల విలువగల ఆభరణాలు స్వాధీనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.** రైళ్లలో, రైల్వే పరిసరాల్లో నిత్యం చోరీలకు పాల్పడుతూ.. రైల్వే ప్రయాణికులను భయబ్రాంతులకు గురిచేస్తూ, అధికార యంత్రాంగానికి సమస్యగా మారిన మహారాష్ట్రకు చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఓ దొంగను రైల్వే పోలీసులు సమయస్ఫూర్తితో, చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకుని విచారించగా, నింధితుడు తెలిపిన వివరాల మేరకు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వే డిఎస్‌పి షేక్ అబ్దుల్ అజీజ్ తన కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి ఆదేశాల మేరకు రైళ్లలో నేరాలను నివారించేందుకు పటిష్టమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులోభాగంగా రైల్వేకు సంబంధించిన అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘాను, ప్రణాళిక బద్ధంగా బందోబస్తు చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కచ్చితమైన సమాచారం మేరకు విస్తృత తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, ఖందార్ తాలూకా, భీమి నగర్ నివాసి ఆకాష్ ప్రతాప్ సరోదే ప్రవర్తన, కదలికలపై అనుమానంతో అదుపులోతీసుకుని విచారించగా, తాను రైళ్లలో, రైల్వే పరిసరాల్లో తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన వివరాలను నిందితుడు వెల్లడించాడని తెలిపారు. 2019లో తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి దేవాలయంలో స్వాములవారికి చెందిన మూడు కిరిటాలను దొంగిలించి, శిక్షను అనుభవించి, విడుదలైనట్లు నింధితుడు తమ విచారణలో తెలిపాడని, ప్రస్తుతం రైళ్లలో, రైల్వే పరిసరాల్లో చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. నిందితుడుపై గుంతకల్లు రైల్వే పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, గుత్తి, కడప రైల్వే పోలీస్ స్టేషన్‌లలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయని పేర్కొంటూ, నింధితుడు నుంచి మొత్తం రూ.7 లక్షల, 56వేల, 9 వందల రూపాయల విలువగల 130 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సమావేశంలో ఐఆర్‌పి బివి.నాగేష్‌బాబు, ఐపిఎఫ్‌లు రమేష్‌గౌడ్, బేనయ్య, జిఆర్‌పి ఎస్ఐలు, కె.గోపాల్, మహేంద్ర, జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సిరీస్‌పై ఫోకస్ పెంచిన టీమిండియా

## నేడు ఇండోర్‌లో ఆసీస్‌తో మూడో టెస్ట్

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కీలకమైన మూడో టెస్టు బుధవారం ఇండోర్‌లో ప్రారంభం అవుతోంది. రెండుజట్లు ఇప్పటికే ఇండోర్‌లో తీవ్రస్థాయి కసరత్తుల్లో నిమగ్నం అయ్యాయి. ఇపుడు క్రికెట్‌ఫాన్స్ దృష్టిమొత్తం ఇండోర్‌స్టేడియంకు మారింది. మూడో టెస్టుపైనే రెండుజట్లు హోరాహోరీ పోరుకు దిగుతున్నాయి. ఇప్పటికే తొలిరెండు టెస్టుల్లో నెగ్గిన భారత్ సిరీస్‌పై కన్నేసింది. మూడో టెస్టులో నెగ్గినా లేదా డ్రాచేసుకన్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ భారత్‌ఖాతాలోచేరుతుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన ఆస్ట్రేలియా సిరీస్‌సొంతంచేసుకునే అవకాశాన్ని కోల్పోయింది. అయితే డ్రాచేసే అవకాశం మాత్రం ఉంది. అయితే వారి ఫామ్‌ను బట్టిచూస్తే ఇది కష్టమనే చెప్పాలి. మూడో టెస్టుకు ప్యాట్‌కమిన్స్ దూరం కావడంతో స్టీవ్‌స్మిత్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. భారత టీమ్‌లో కెఎల్‌రాహుల్‌పై ఇపుడు పెద్ద డిబేట్‌నడుస్తోంది. వరుసగా విఫలం అవుతున్న రాహుల్‌ను పక్కనపెట్టిన సూపర్‌ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడిన మూడు ఇన్నింగ్స్‌లో రాహుల్‌కేవలం 38 పరుగులుమాత్రమేచేసాడు. మరోవైపు ఈ ఏడాదిసెంచరీలమీద సెంచరీలుచేసిన శుబ్‌మన్‌గిల్‌మాత్రం బెంచ్‌కేపరిమితం అయ్యాడు. తొలిరెండు టెస్టులకు టీమిండియా వైస్‌కెప్టెన్‌గా ఉన్న రాహుల్‌ను ఆపదవినుంచి తప్పించారు. దాంతోమూడో టెస్టులో రాహుల్ ఆడేది అనుమానమే. అయితే మరో ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే గిల్‌మరోసారి బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా టీమ్‌పరిస్థితికూడా సక్రమంగా లేదు. గాయాలతో జోష్ హేజిల్‌వుడ్, డేవిడ్ వార్నర్‌లు స్వదేశం వెళ్లిపోయారు. రెండో స్పిన్నర్‌గా వచ్చిన ఆగర్‌ను కూడా వెనక్కి పంపించారు. ఇక స్టీవ్‌స్మిత్, మార్నస్ లబుషేన్‌లు ఆశించినస్థాయిలో లేదు. సింపుల్‌గా చెప్పాలంటే ఆసీస్‌జట్టులో అయోమయపరిస్థితులున్నాయి. ఇక మూడో టెస్టులో జట్టుకు మార్పులుండే ఛాన్స్ ఉంది. కమిన్స్ స్థానంలో మిచెల్‌స్టార్క్, రెన్‌షా స్థానంలోగ్రీన్ తుదిజట్టులో ఆడే అవకాశం ఉంది. రెండో టెస్టులో ఆసీస్ కేవలం ఒక పేసర్‌తోమాత్రమే బరిలోకి దిగింది. ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగాల్సివస్తేమాత్రం మాథ్యూకునెమన్ స్థానంలో బొలాండ్ తుదిజట్టులో ఆడే అవకాశం ఉంది. ఇండోర్ వికెట్ తొలిరెండురోజులు పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది. తుదిజట్లపరంగా టీమిండియాలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్/కెఎల్‌రాహుల్, పుజారా, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శ్రీకర్‌భరత్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, షమీ, సిరాజ్‌లుంటారు. ఇక ఆస్ట్రేలియా జట్టులో స్టీవ్‌స్మిత్ , ఉస్మాన్‌ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, హ్యాండ్స్‌కాంబ్, గ్రీన్, క్యారీ, స్టార్క్, మర్ఫీ లయన్, బొలాండ్‌లు ఉంటారు.



# వాంఖడే స్టేడియంలో సచిన్ నిలువెత్తు విగ్రహం


**ముంబయి:** క్రికెట్ దేవుడుగా భావించే సచిన్‌టెండూల్కర్‌కు అరుదైన గౌరవం ఇవ్వాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌నిర్ణయించింది. అందుకే ఇక్కడి వాంఖడే స్టేడియంలో సచిన్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటుచేస్తోంది.ఏప్రిల్ 24న సచిన్ 50వ జన్మదినం జరుపుకోనున్నాడు. ఇందుకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఎంసిఎ అధికారులు నిర్ణయించారు. భారత క్రికెట్‌కు ఎనలేని సేవచేసిన సచిన్‌కు కృతజ్ఞతగా ఈ విగ్రహం ఇలాంటి విగ్రహాలు అత్యంత అరుదుగా మాత్రమే ఏర్పాటుచేస్తారు. నాగ్‌పూర్‌లోని విసిఎ స్టేడియం, ఆంధ్రలోని విడిసిఎ స్టేడియం, ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలలో మాజీ లెజెండ్ సికెనాయుడు విగ్రహం ఉంది. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలోనే ఆసీస్ భారత్‌జట్లమధ్య మూడో టెసున టజరుగుతోంది. టెండూల్కర్ తన కెరీర్‌లో 200 టెస్టుమ్యాచ్‌లు 463వన్డేలు ఆడాడు. తన కెరీర్‌లో వందశతకాలు సాధించినఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సచిన్‌సైతం అంగీకరించాడు. విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటుచేయాలన్న అంశంపై ఇంకా నిర్ణయానికి రాలేదని ఎంసిఎ అధ్యక్షుడు అమోల్‌కాలే తెలిపారు. సచిన్ భారతరత్న అందుకున్న క్రీడాకారుడని, క్రికెట్‌కు ఏస్థాయిలో కృషిచేసాడో అందరికీ తెలుసునని అందుకే ఉడతాభక్తిగా ఆయన్ను ఇలా గౌరవించాలనిభావిస్తున్నట్లు తెలిపారు. వాంఖడే స్టేడియంలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్ స్టాండ్ ఉంది. ఇక్కడే సచిన్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. అంతేకాదు 2011లో వన్డే వరల్డ్‌కప్‌నెగ్గి తన చిరకాల వాంఛను సచిన్‌పూర్తిచేసింది కూడా ఇక్కడే. ఇలాసచిన్‌కెరీర్‌లో ఎన్నో మరిచిపోలేని ఘటనలకు సాక్షీభూతం అయిన వాంఖడే స్టేడియంలో ఇపుడు ఆతని నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడం విశేషం. దేశంలో

---

బోర్డర్‌గవాస్కర్ మూడోటెస్టుకోసం

# ఎర్రమట్టితో ఇండోర్‌పిచ్

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో మూడో టెస్టు ఇండోర్ వేదికగా బుధవారం ప్రారంభం అవుతుంది. ధర్మశాల వేదికగా ఈ టెస్టు జరగాల్సి ఉన్నా బిసిసిఐ వేదికను ఇండోర్‌కు మార్చింది. తొలి రెండు టెస్టుల్లో భారత స్పిన్నర్ల దెబ్బకు గజగజలాడినఆసీస్‌కు ఇండోర్‌పిచ్ ఊరటనిచ్చేదిగా ఉంది. ఎర్రమట్టితోరూపొందించిన ఈపిచ్ పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. పర్యాటక జట్టుకు ఇది ఒక గుడ్‌న్యూస్. స్టీవ్‌స్మిత్ నేతృత్వంలో బరిలోకి దిగుతున్న ఆసీస్ మిచెల్‌స్టార్క్, కామెరాన్‌గ్రీన్ చేరికతో బలంగా మారింది. ఇక పిచ్‌పరంగాచూస్తే నాగ్‌పూర్, ఢిల్లీ పిచ్‌లతోపోలిస్తే



ఇండోర్‌పిచ్‌మీద బ్యాటింగ్‌చేయడాన్ని బ్యాటర్లు ఆస్వాదిస్తారు. ఇండోర్‌పిచ్‌ను ఎర్రమట్టితో రూపొందించడంతో తొలుత పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. బ్యాటర్లకు కూడా పిచ్‌నుంచి సహకారం అందుతుంది. బౌన్సీ పిచ్‌ల మీద ఆడటం ఆసీస్ ఆటగాళ్లకు కొట్టిన పిండి. ఇండోర్‌లో మొదటి ఇన్నింగ్స్ సగటు 353 పరుగులుగా ఉంది. భారత్ ఆసీస్ మూడో టెస్టుకోసమే మధ్యప్రదేశ్‌క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేకించి ముంబైనుంచి ఎర్రమట్టిని రప్పించి హోల్కర్‌స్టేడియంలో పిచ్‌ను రూపొందించింది. ఇటుకముక్కలతో ఈ ఎర్రమట్టిని తయారుచేసారు. ఉపరితలం గట్టిగా ఉండటంవల్ల బంతి ఎక్కువగా బౌన్స్ అవుతున్నది. ముంబయిలోని వాంఖడే, బ్రబౌర్న్ స్టేడియంలలోనూ బంతి ఇలాగే బౌన్స్ అవుతుంది.



## ఐపిఎల్‌సీజన్‌మొత్తం అందుబాటులో ఉంటా!: ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్

**చెన్నై:** ఐపిఎల్ 2023సీజన్‌చివరి అంకం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండబోడని జరుగుతున్న ప్రచారంపై చెన్నై సూపర్‌కింగ్స్ సూపర్‌రిచ్ క్రికెటర్ ఇంగ్లండ్ టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ స్పందించాడు. న్యూజిలాండ్‌తోరెండో టెస్టులో పరుగు తేడాతో ఓటమి అనంతరం స్టోక్స్ మాట్లాడుతూ తాను ఐపిఎల్ సీజన్ మొత్తానికి అందుబాటులో ఉంటానని వెల్లడించాడు. తన ప్రస్తుత శారీరక స్థితిపై సిఎస్‌కె కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌తో తరచూ మాట్లాడుతున్నానని, ఐపిఎల్‌కోసం ఫిట్‌గా ఉండేందుకు తీవ్రంగా శ్రమిస్తానని తెలిపాడు. తన మోకాలి సమస్యలపై కూడ ఆస్టోక్స్ వివరణ ఇచ్చాడు. దీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి సమస్యలపై పోరాటంచేస్తున్నానని ఫిజియోలు డాక్టర్లసాయంతో పైచేయి సాధించి పదేళ్లకెరీర్‌లో వందశాతం తన పాత్రకు న్యాయంచేసానన్నాడు. ఐపిఎల్ తర్వాత తన దృష్టి మొత్తం యాషెస్ సిరీస్‌పైనే ఉంటుందని, ప్రతిష్టాత్మక సిరీస్‌లో బెస్ట్ స్టోక్స్ ఇచ్చేందుకు కృషిచేస్తానన్నాడు. ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్‌జరిగే తేదీకి అంటే మే 28 సరిగ్గా నాలుగురోజుల తర్వాత జూన్ ఒకటవ తేదీనుంచి ఇంగ్లండ్ ఐర్లాండ్‌తో టెస్ట్‌మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆతర్వాత వెంటనేజూన్ 16వ తేదీనుంచి స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదుమ్యాచ్‌ల యాషెస్‌సిరీస్ ఉంటుంది.

## భారత్ అధికారులను జీవితాంతం గుర్తుంచుకుంటా..!

### పాక్ దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ వసీమ్ అక్రమ్



**కరాచి:** పాకిస్థాన్ ఫాస్ట్‌బౌలర్ దిగ్గజం వసీం అక్రమ్ తన భార్య చనిపోయినపుడు భారత్ అధికారులు స్పందించిన తీరు ఎన్నటికీ మరువలేనని వివరించాడు. అక్రమ్‌భార్య హుమా అక్రమ్ 2009లో చెన్నైలోని ఒక ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. నాటి అనుభవాలను గుర్తుచేసుకున్న అక్రమ్ భారత్ అధికారులు విశేషంగా స్పందించినట్లు తెలిపారు. తన భార్య గుండె, కిడ్నీ సమస్యలతో బాధపడుతుండటంతో అక్రమ్ ఆమెను తీసుకుని 2009 అక్టోబరులో సింగపూర బయలుదేరారు. ఇంధనం నింపుకోడంకోసం విమానం చెన్నై ఎయిర్‌పోర్టులో దిగింది. ఆసమయంలోనే హుమా అపస్మారకస్థితిలోకి వెళ్లింది. ఆసమయంలో అక్రమ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. భారత వీసా లేకపోవడంతో దిక్కుతోచనిస్థితిలోకి వెళ్లిపోయాడు. చెన్నై ఎయిర్‌పోర్టులోని కొందరు సెక్యూరిటీ అధికారులు, కస్టమ్స్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అక్రమ్‌ను గుర్తుపట్టారు. వీసాగురించి బాధపడకండి ముందు మీభార్యను ఆసుపత్రికి తీసుకెళ్లండి వీసా సంగతి మేంచూస్తాం అని చెప్పారు. తన జీవిత చరిత్ర సుల్తాన్ ఎ మెమోయిర్ గురించి ఒక క్రీడా మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. ఒక క్రికెటర్‌గా, ఒక మనిషిగా వారి సాయాన్ని నేనెప్పటికీ మరిచిపోలేనని అక్రమ్ తన జీవితచరిత్రలో రాసుకున్నాడు.



## టి20 ప్రపంచకప్‌కు భారత్ మహిళాజట్టు క్వాలిఫై!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో ముగిసిన మహిళల టి20 ప్రపంచకప్‌లో రెండు గ్రూపలలో మొదటి మూడుస్థానాల్లో నిలిచిన జట్టు 2024 టి20 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాయి. ఇందులోభారత జట్టుకూడా ఉంది. గ్రూప్వన్‌నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా గ్రూప్2నుంచి ఇంగ్లండ్, భారత్,వెస్టిండీస్ క్వాలిఫై అయ్యాయి. బంగ్లాదేశ్ వేదికగా జరిగే ఈమెగా టోర్నీలో మొత్తం పదిజట్లు పాల్గొంటాయి. ఇందులో ఆరుజట్లు నేరుగా క్వాలిఫైకాగా పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉన్న పాకిస్థాన్‌కూడా ఈటోర్నీకి అర్హత సాధించింది. ఆతిథ్య జట్టుగా బంగ్లాదేశ్ క్వాలిఫై అయింది. 2024 ఆరంభంలో జరిగే గ్లోబల్ క్వాలిఫయర్‌లో మిగిలిన రెండు బెర్తులు ఖరారవుతాయి. 2023 టి20 ప్రపంచకప్‌లో భారత్‌కు నిరాశే ఎదురయింది. కీలకమైన సెమీస్‌లో బలమైన ఆసీస్‌పై చివరివరకూ పోరాడి ఐదుపరుగులతేడాతో ఓటమి పాలయింది. దక్షిణాఫ్రికాతో టైటిల్‌పోరులో ఆస్ట్రేలియా 19 పరుగుల తేడాతో విజయంసాధించి ఆరోసారి ఛాంపియన్‌గా నిలతిచినసంగతి తెలిసిందే.

---

# బిలియనీర్ నంబర్‌వన్‌గా మళ్లీ ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ప్రపంచ కుబేరుల జాబితాలో ఎలాన్ మస్క్ మరోసారి అగ్రస్థానానికి చేరారు. బ్లూమ్‌బెర్గ్ సూచి ప్రకారం సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి మస్క్ ఆస్తుల విలువ సుమారు 187.1 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతోఆయన ఇప్పటి వరకు ప్రథమ స్థానంలో ఉన్న ఎల్‌విఎంహెచ్ చైర్మన్ బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను వెనక్కి నెట్టేసినట్లైంది. ప్రస్తుతం ఆర్నాల్ట్ ఆస్తుల విలువ 185.3 బిలియణ్ డాలర్లుగా ఉంది. తాజాగా టెస్లా షేర్ల విలువ పెరగడంతో మస్క్ మరోసారి ఈ సూచీలో అత్యున్నత స్థానానికి చేరారు. వాస్తవానికి గతేడాది నవంబరు-డిసెంబర్ మధ్యలో టెస్లా అధిపతి మస్క్ ఆస్తుల విలువ ఏకంగా 200 బిలియన్ డాలర్లు పతనమైంది. ఈ క్రమంలో చరిత్రలో అత్యంత భారీగా సంపదను కోల్పోయిన వ్యక్తిగా రికార్డు సృష్టించినట్లు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కూడా ప్రకటించింది. 2021లో నవంబర్‌లో 340 బిలియన్ డాలర్లున్న ఆస్తులు గతేడాది చివర్లో దాదాపు 137 బిలియన్ డారల్లకు పడిపోయాయి. దీంతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ ప్రపంచ కుబేరుడి స్థానం దక్కించుకున్నారు. మస్క్ కంపెనీ టెస్లా షేర్లు కొవిడ్, చైనా లాక్‌డౌన్‌ల కారణంగా 65శాతం విలువ కోల్పోయాయి. 2022 సంవత్సరం టెస్లాకు అత్యంత దారుణంగా గడిచిందని నిపుణులు చెబుతున్నారు. ఆ కంపెనీ దాదాపు 700 బిలియన్ డాలర్లు కోల్పోయింది. మస్క్ గతేడాది మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలుచేశారు. అనంతరం దాని పునర్ వ్యవస్థీకరణపై దృష్టిపెట్టారు. ఆ సంస్థ



రోజుకు 4 మిలియన్ డాలర్లు కోల్పోతోందని నవంబర్‌లో ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టి దాదాపు 50శాతం మందికిపైగా ఉద్యోగులను తొలగించారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో మొదలైన దేశీయ సూచీలు, కొద్ది సేపటికే నష్టాల్లోకి మళ్లాయి. రోజంతా ఒడుదుడుకులకు లోనయ్యాయి. జిడిపి గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మెటల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 326.23 పాయింట్లు క్షీణించి 58,962.12 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 88.75 పాయింట్లు క్షీణించి 17,303.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఎంఅండ్ఎం, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడగా, టాటా స్టీల్, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు మరోసారి పరుగులు పెట్టాయి. కంపెనీ దివాలా ప్రక్రియపై ఎన్‌సిఎల్‌ఎటి స్టే విధించడంతో ఎఫ్‌అండ్ఒ విభాగంలో నుంచి



తొలగించాలన్న నిర్ణయాన్ని ఎన్ఎస్ఇ ఉపసంహరించుకుంది. దీంతో సోమవారం 6.44 శాతం పెరగ్గా, మంగళవారం 6.26 శాతం మేర పుంజుకొని రూ.194.40 వద్ద నిలిచింది. అదానీ గ్యాస్, అదానీ ట్రాన్స్ మిషన్ మినహా ఆ గ్రూపునకు చెందిన షేర్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 14.90శాతం లాభంతో రూ.177.85 పెరిగి రూ.1371 వద్ద స్థిరపడింది.

# వేదాంత షేరు పతనం

**ముంబై, ఫిబ్రవరి 28:** ప్రస్తుతం దేశంలోని చాలా కంపెనీలు తమ అప్పుల భారాన్ని తగ్గించుకోవడం కోసం సతమతమవుతున్నాయి. ఇటీవల అదానీ గ్రూప్ కంపెనీల విషయంలోనూ ఇన్వెస్టర్లు ఆందోళన చెందడానికి వెనుక అసలు కారణం కూడా అధిక రుణాలే. వరుసగా 8 ట్రేడింగ్ సెషన్ల నుంచి వేదాంత లిమిటెడ్ షేర్లు క్షీణించాయి. రానున్న కాలంలో గ్రూప్ 2 బిలియన్ డాలర్ల నిధులను సేకరించడం ప్రారంభం కానుందనే అంచనాల తరుణంలో స్టాక్ మంగళవారం ఏకంగా 9శాతం క్షీణించింది. ఇంట్రాడేలో ఈస్టాక్ 5.24 శాతం నష్టంలో రూ.272.30 వద్ద ట్రేడయింది. గత 8 రోజులుగా స్టాక్ ధర ఏకంగా 15శాతం పడిపోయింది. గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ఎస్‌అండ్‌పి మైనింగ్ బిలియనీర్ అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంత రిసోర్సెస్ గురించి ఒక నివేదికలో పేర్కొంది. సమీప భవిష్యత్తులో కంపెనీ రెండు బిలియన్ డాలర్ల నిధులను సేకరించాలని చూస్తోందని అందులో తెలిపింది. దీని కోసం కంపెనీ ఇటీవల తన అంతర్జాతీయ జింక్ ఆస్తులను హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ విక్రయించాలని యోచిస్తోంది. అయితే దీనికి భారత ప్రభుత్వం అంగీకరించలేదు. కేంద్రం మోకాలు అడ్డుపెడితే కంపెనీ క్రెడిట్ రేటింగ్ వెంటనే ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని రేటింగ్‌సంస్థ స్పష్టం చేసింది. దాదాపు 20 యేళ్ల కిందట ప్రైవేటీకరించబడిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ కంపెనీలో కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 29.54శాతం వాటా ఉంది. అందువల్ల వేదాంత రిసోర్సెస్ తన ఆస్తులను విక్రయించాలనే ప్లాన్‌కు ప్రభుత్వం అనుకూలంగా లేదు. ఆస్తుల మదింపుతో సహా ప్రభుత్వం అనేక ఆందోళనలను లేవనెత్తింది. ఈ ఆస్తులను వేదాంత రిసోర్సెస్ దాదాపు 3 బిలియన్ డాలర్లకు విక్రయించాలని చూస్తోంది.

# ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 9శాతానికి వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఆర్‌బిఐ వరుసగా కీలక రెపో రేటును పెంచుతూ వస్తుండడం బ్యాంకు డిపాజిట్లను ఆకర్షణీయంగా మార్చేసింది. గతేడాది మే నుంచి ఇప్పటి వరకు ఆర్‌బిఐ రెపోరేటును 2.50 శాతం పెంచింది. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఈ రేటు కీలకంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్ల రేట్లు కూడా రెపో రేటు ఆధారంగా చలిస్తుంటాయి. ప్రముఖ వాణిజ్య బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు 7శాతంగా ఉంటే, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు గరిష్టంగా 9శాతం వరకు ఆఫర్ చేస్తున్నాయి. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు వివిధ కాల వ్యవధి కలిగిన ఎఫ్‌డిలపై 4.50-9శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు అయితే అర శాతం అధికరేటు లభిస్తుంది. అంటే గరిష్టంగా 9.50శాతం రేటుకు ఎఫ్‌డి చేసుకోవచ్చు. 1001 రోజుల డిపాజిట్‌పై ఈ రేటు అమల్లో ఉంది. ఇసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50శాతం నుంచి గరిష్టంగా 8.10 శాతం వరకు ఎఫ్‌డిలపై రేట్లను అమలు చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు అరశాతం అదనపు రేటు లభిస్తుంది. 999 రోజుల డిపాజిట్లపై 8.10 శాతం అమల్లో ఉంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8.10 శాతం వరకు వివిధ కాలవ్యవధి డిపాజిట్లపై రేట్లను ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు అరశాతం అధిక రేటు లభిస్తుంది. ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కనిష్టంగా 3శాతం, గరిష్టంగా 8.11శాతం రేటును ఎఫ్‌డిలపై ఆఫర్ చేస్తోంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8శాతం వరకు అమల్లో ఉన్నాయి. 560 రోజుల డిపాజిట్‌పై 8శాతం రేటు పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఇదే డిపాజిట్‌పై 8.75శాతం రేటును ఆఫర్ చేస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 8శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు 0.75శాతం అధిక రేటును ఆఫర్ చేస్తోంది. 700 రోజుల డిపాజిట్‌పై సాధారణ కస్టమర్లు 8శాతం, 60 యేళ్లు నిండిన వారు 8.75శాతం రేటును పొందవచ్చు. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 4.5శాతం నుంచి 8.51శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు పావు శాతం అధిక రేటును ఇస్తోంది.




# వాణిజ్యం

## ఆర్‌బిఐ గవర్నర్‌తో బిల్ గేట్స్ చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ప్రపంచ కుబేరుల్లో ఒకరు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు 'బిల్ గేట్స్ మంగళవారం ముంబైలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ని కలిసి విస్తృత చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఆర్‌బిఐ ఒక ట్వీట్ ద్వారా తెలిపింది. మోస్ట్ పాపులర్ బిజినెస్ మ్యాన్ అయిన బిల్ గేట్స్ ఆరోగ్యం, విద్య, ఇతర రంగాలలో వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి భారతదేశంలో ప్రత్యేక పర్యటనలో ఉన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే భారతదేశంలో వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రతి రంగంలోనూ భారతదేశంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఎంతటి పెద్ద సమస్యలనైనా ఒకేసారి ఎదుర్కొనే సత్తా భారతదేశానికి ఉందని, అనేక విషయాల్లో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించగలదని కూడా బిల్ గేట్స్ ఇండియాను కొనియాడారు. భారత్‌ను చూస్తే భవిష్యత్తుపై



ఆశ కలుగుతోందని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైనప్పటికీ, ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచే పనులు ఎన్నో చేయగలుగుతోందని ఇటీవల గొప్పగా ప్రశంసించారు.

## 4.5 లక్షల కోట్లకు సెమీకండక్టర్ల మార్కెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశీయంగా స్మార్ట్‌ఫోన్ల దగ్గరి నుంచి వేరబుల్ పరికరాల వరకు, కంప్యూటర్ల నుంచి డేటా స్టోరేజ్‌ల వరకు అన్ని రకాల ఉత్పత్తులకు భారీ గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో భారత సెమీకండక్టర్ మార్కెట్ 2026 నాటికి రూ.4.55 లక్షలకోట్లతో గణనీయమైన వృద్ధిని సాధించనుందని ఒక నివేదిక తెలిపింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న డిమాండ్‌కు తోడు దేశీయంగా ప్రభుత్వం పిఎల్‌ఐ, డిఎల్‌ఐ వంటి పథకాల ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్న తరుణంలో ఈ వృద్ధిసాధ్యమని నివేదిక అభిప్రాయపడింది. ఇదేస్థాయి వృద్ధిని కొనసాగించడంవల్ల సెమీకండక్టర్ల గ్లోబల్ మార్కెట్లో భారత్ కీలకపాత్ర పోషించడంతో పాటు 2030 నాటికి రూ.7లక్షల కోట్లను అధిగమిస్తుందని తెలిపింది.

# కృత్రిమ మేధ రేసులో మెటా..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** బిగ్ టెక్ కంపెనీల మధ్య ఏఐ వార్ మొదలైంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ చాట్‌జిపిటితో ముందుకు వస్తుండగా, గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ బార్డ్ పేరిట చాట్‌జిపిటి తరహా ఏఐ టూల్‌ను అభివృద్ధిచేస్తోంది. ఈ విషయంలో తామేమీ తక్కువ కాదంటోంది ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా. ఇందుకోసం కంపెనీలో ఓ ఉన్నతస్థాయి ప్రొడక్ట్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్క్ జుకర్‌బర్గ్ తాజాగా ప్రకటించారు. ఇందులో భాగంగా తొలుత వాట్సాప్, ఇన్‌స్టాలో చాట్‌జిపిటి తరహా సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. కృత్రిమ మేధకు సంబంధించి ఓ టీమ్‌ను ఏర్పాటు చేశామని, దానికి మెటా చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ క్రిస్ కాక్స్ నేతృత్వం వహిస్తారని జుకర్‌బర్గ్ తెలిపారు. ఈ టీమ్ భవిష్యత్‌లో వివిధ రూపాల్లో ప్రజలకు సంబంధించి అన్ని అవసరాలు తీర్చేవిధంగా ఏఐ పర్సనాస్‌ను రూపొందించనుందని తెలిపారు. ఇందుకోసం కొంత ఫౌండేషన్ వర్క్ అవసరమన్నారు. ప్రస్తుతానికి టెక్ట్స్, ఇమేజెస్, విడియో, బహుళ మోడల్ రూపంలో అందించగలిగే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఓ వైపు మాంద్యం భయాలు వెంటాడుతుండడం, వృద్ధి నెమ్మదించడం వంటి కారణాలతో వేలాది ఉద్యోగాలను బిగ్ టెక్ కంపెనీలు తొలగిస్తున్నాయి. మరోవైపు ఏఐపైనా దృష్టిపెడుతున్నాయి. ఈ విషయంలో ఒకదాన్ని మించి మరొకటి పోటీపడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ బింగ్ చాట్‌బాట్‌ను తీసుకురాగా, గూగుల్ కూడా బార్డ్‌ను ప్రకటించింది. స్నాప్‌చాట్ కూడా తమ యాప్‌లో చాట్‌జిపిటి తరహా బాట్‌ను జోడిస్తున్నట్లు ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14